# ది క్రైమ్ న్యూస్

Crime News

తెలుగు దినపత్రిక

ఆదివారం, మార్చి 09, 2025 | సంపుటి - 20 | సంచిక 158 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


## కుటుంబవ్యవస్థను నడిపించడంలో
# మహిళ పాత్ర కీలకం



### మహిళా లోకానికి కేసీఆర్ శుభాకాంక్షలు

హైదరాబాద్ : కుటుంబ వ్యవస్థను ముందుకు నడిపించడంలో మహిళల పాత్ర ఎంతోకీలకమని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర మహిళలకు తెలిపారు. ఈ సందర్భంగా స్త్రీశక్తి ని కొనియాడారు. దేశ సంపదను సృష్టించడంలో పౌరులుగా వారి పాత్ర గొప్పదన్నారు. ఎన్నో కష్టాలను అధిగమిస్తూ పురుషుడితో సమానంగా నేటి సమాజంలో స్త్రీ పోశిస్తున్న పాత్ర అమోఘమని తెలిపారు.

మిగతా 2లో

## మహిళాశక్తితో రాష్ట్రానికి
# చంద్రగ్రహణం వీడింది

### ఆడబిడ్డల ఆశీర్వాదంతో ఇందిరమ్మ పాలన వచ్చింది

**అన్నగా మాటిస్తున్నా..కోటీశ్వరులను చేస్తా**

**అన్ని రంగాల్లో మహిళలు సాధికారత సాధించేలా పనులు అప్పగింత**

**మహిళాశక్తి సభలో సిఎం రేంవత్ రెడ్డి**




ఆడబిడ్డల ఆశీర్వాదంతో తెలంగాణలో చంద్ర గ్రహణం తొలగిపోయిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన మహిళా శక్తి సభలో సీఎం ప్రసంగించారు. 'ఏ మార్పు కావాలని ఆడబిడ్డలు ఆశీర్వదించారో ఆ మార్పు ఇప్పుడు పరేడ్ గ్రౌండ్‌లో కనిపిస్తోందని అన్నారు.. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తేనే రాష్ట్రం 1 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ అవుతుందని కేబినెట్ మీటింగ్‌లో నిర్ణయించాం. ఆడ బిడ్డలు తలచుకుంటే వన్ ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ సాధన పెద్ద కష్టం కాదని అన్నారు.. 65 లక్షల మంది స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్నారు.

హైదరాబాద్ : పాఠశాలల నిర్వహణ, బడి పిల్లలకు కోటి 30లక్షల జతల యూనిఫామ్ కుట్టించే పని మహిళలకే అప్పగించాం అని వివరించారు. జిల్లా కేంద్రాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాలు కేటాయించాం. సోలార్ విద్యుత్ ఉత్పత్తి మహిళా సంఘాలకు ఇచ్చాం. ఆర్టీసీలో వెయ్యి ఎలక్ట్రిక్ బస్సులకు యజమానులు అవుతున్నారు. మహిళల సంక్షేమం, అభివృద్ధి కోసం సీతక్క, కొండా సురేఖ పనిచేస్తున్నారు.

## స్వయంసహాయకసంఘాల
# సభ్యుల వయోపరిమితి పెంపు

**15 నుంచి 65 ఏళ్ల వరకు మహిళలకు అవకాశం**

**ఇందిరాశక్తి సభలో సిఎం రేవంత్ ప్రకటన** 2

## ది క్రైమ్‌న్యూస్ దినపత్రిక
# కథనానికి స్పందన

### ప్రభుత్వ భూముల అన్యాక్రాంతం పై వరుస కథనాలు

**భూ అక్రమ దారులను తొలగించేందుకు రెవెన్యూ అడుగులు**

**గ్రామంలో భూమి లేని నిరుపేదలకు న్యాయం జరిగేనా..!!**




ధర్మారం మార్చి 8 (ది క్రైమ్ న్యూస్) : ది క్రైమ్ న్యూస్ దినపత్రిక ద్వారా.. ప్రభుత్వ భూముల సర్వేను సాగదీసుడు ఎందుకు వార్త కథనానికి ఎట్టకేలకు స్పందించిన రెవెన్యూ అధికారులు పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని నర్సింగాపూర్ గ్రామ శివారులో గల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం జరుగుతున్నప్పటికీ గ్రామస్తులు పలుమార్లు రెవెన్యూ అధికారులకు పిర్యాదు చేసిన సందర్బాలు ఉన్నాయి. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సర్వే నెంబర్లు 215, 273, 284, గల భూమి సర్వే నిర్వహించారు. అందులో భాగంగా అక్రమంగా భూ కబ్జా దారులను గుర్తించి చట్టం 7. 1905 ద్వారా నోటీసులు జారీ చేశారు అందులో ఏడు రోజుల లోపు వ్యకి గతంగా లేదా రాతపూర్వకంగా ఇవ్వాలని ధర్మారం తహసీల్దార్ కార్యాలయం నుండి భూ కబ్జా దారులకు నోటీసులు అందించారు. ది క్రైమ్ న్యూస్ దినపత్రిక సుదీర్ఘ వార్త కథనాల ద్వారా నర్సింగాపూర్ గ్రామంలో భూమిలేని నిరుపేదలకు న్యాయం జరుగుతుందని ఆశ భావం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు.

# రాష్ట్ర ప్రయోజనాల కోసం అంతా ఏకం కావాలి



**అఖిలపక్ష భేటీలో డిప్యూటీ సిఎం భట్టి పిలుపు**

హైదరాబాద్ : రాష్ట్ర ప్రయోజనాల కోసం అందరం ఏకం కావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కపిలుపునిచ్చారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు రాబట్టడం కోసం ఎంపీలతో ప్రజాభవన్‌లో సమావేశం నిర్వహించారు. పార్లమెంట్‌లో ఏయే అంశాలు లేవనెత్తాలనే విషయాలపై చర్చించి విపులంగా బుక్‌లెట్ తయారు చేసినట్లు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల విషయంలో పదేళ్లు భారాస నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, ఏడాదిగా తాము తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. అయినప్పటికీ మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన సహా అనేక ప్రాజెక్టులకు కేంద్రం సహకారం అందట్లేదన్నారు.

మిగతా 2లో

## బిజెపి,బిఆర్ఎస్‌పార్టీలు
# రెండూ ఒక్కటే

**బిజెపికి బీ టీమ్‌గా మారిన బిఆర్ఎస్**

**అఖిలపక్షం పెట్టండని అంటూ..డుమ్మా కొట్టారు**

**రెండుపార్టీల తీరుపై మండిపడ్డ మంత్రి సీతక్క**




హైదరాబాద్ : బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ఒక్కటే అని మరోమారు స్పష్టమయ్యిందని మంత్రి సీతక్క అన్నారు. బిజెపికి తోకపార్టీగా బిఆర్ఎస్ తయారయ్యిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశానికి బీఆర్ఎస్, బీజేపీ పార్టీ ఎంపీలు హాజరుకాకపోవడంపై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. బీజేపీకి బీఆర్ఎస్ పార్టీ బీ టీం అని మరోసారి రుజువైందన్నారు. కేసులు ఉన్నాయి కాబట్టే వారు కేంద్రంపై పోరాటం అంటే సమయానికి ఎగ్గొడతారని విమర్శించారు. బీఆర్ఎస్‌కు సొంత ప్రయోజనాలు తప్ప రాష్ట్ర ప్రయోజనాలు పట్టవన్నారు.

మిగతా 2లో

## గుజరాత్‌కాంగ్రెస్‌పై
# బిజెపి ప్రభావం

**సగం మంది కాంగ్రెస్ వారు బిజెపితో ములాఖత్**

**రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు**



గాంధీనగర్ : గుజరాత్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. సగం మంది కాంగ్రెస్ నేతలు బీజేపీతో చేతులు కలిపారంటూ సొంత పార్టీ నేతలపై విరుచుకుపడ్డారు

2




# రీజినల్ రింగ్‌రోడ్డుకు త్వరలోనే ముందడుగు

**నితిన గడ్కరీతో ఇప్పటికే దీనిపై చర్చించాం**

**రాష్ట్రంలో 10 జాతీయ రహదారులను పూర్తి చేశాం**

**ఆరాంఘర నుంచి శంషాబాద్ వరకు సిగ్నల్ ఫ్రీ రోడ్డు**

**త్వరలోనే కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రారంభిస్తారు**

**మీడియా సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి**

రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) గురించి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో చర్చించామని.. ఫైనాన్స్‌కు సంబంధించిన ట్రైపార్టీ అగ్రిమెంట్ జరగాల్సి ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలని గడ్కరీకి విజ్ఞప్తి చేశామన్నారు. ఈ మేరకు భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు.

హైదరాబాద్ : 'కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రంలో 10 జాతీయ రహదారులను పూర్తి చేశామన్నారు. పార్లమెంట్ సమావేశాల అనంతరం ఈ 10 జాతీయ రహదారులను ప్రారంభిస్తాం. ప్రారంభోత్సవానికి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ వస్తారని తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగంపై గడ్కరీతో చర్చించాం. ఉత్తర భాగం భూ సేకరణకు సంబంధించి 50 శాతం వ్యయాన్ని కేంద్రం భరిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ఫ్లైఓవర్ల కింద భూసేకరణ పూర్తి చేయాలి. అలా చేస్తేనే వాటి కింద రోడ్డు వేయడానికి ఆస్కారం ఉంటుంది. ఆరు ప్రాంతాల్లో భూసేకరణ పూర్తికాకపోవడంతో అంబర్‌పేట ఫ్లైవర్ కింది భాగం పూర్తి కాలేదన్నారు. హైదారాబాద్-పుణే మార్గంలో బీహెచ్ఈఎల్ వద్ద జాతీయ రహదారి 65 లో ఫ్లైఓవర్ పూర్తి అయ్యింది. ఇక్కడినుంచి సిగ్నల్ ఫ్రీగా వెళ్లొచ్చు. పారిశ్రామిక అవసరాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. జాతీయ రహదారి 61 (17 కి.మీ), ఎన్‌హెచ్ 65 (22 కి.మీ.) పూర్తి అయ్యింది. జనగాం - దుద్దెడ మార్గంలో భూసేకరణ పూర్తి చేయాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం త్వరగా భూసేకరణ చేసి ఇస్తే.. అంతే త్వరగా రోడ్డు పూర్తి చేస్తాం. ఖమ్మం - విజయవాడ మధ్య వెంకటాయపల్లి నుంచి బ్రాహ్మణపల్లి వరకు


2లో

# మహిళలు ఆర్థికశక్తిగా ఎదగాలి

## అరకు కాఫీ..మరో స్టార్ బక్స్ కావాలి

**మహిళా ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పిస్తాం**

**మార్కాపురంలో మహిళా దినోత్సవంలో సిఎం చంద్రబాబు**




ఒంగోలు : మహిళలు ఆర్థికశక్తిగా ఎదగాలన్నదే తమ లక్ష్యమని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. వారుఆదాయం ఆర్జించాలనే ఉద్దేశంతో డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేశామని సీఎం చంద్రబాబు అన్నారు. ఎన్నో సవాళ్లను ఎదుర్కొని డ్వాక్రా సంఘాలు నిలబడ్డాయని తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా ప్రకాశం జిల్లా మార్కాపురంలో మహిళలతో ఆయన ముఖాముఖి నిర్వహించి మాట్లాడారు. మహిళలు పారిశ్రామికంగా ఎదిగేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. వారు వ్యాపారంలో రాణించేలా 24 సంస్థలతో ఒప్పందం చేసుకున్నట్లు చెప్పారు. మేజర్ పంచాయతీల్లోనూ అరకు కాఫీ సెంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రపంచాన్ని మెప్పించే శక్తి మహిళలకు ఉంది. అరకు కాఫీకి పాతికేళ్ల క్రితమే బ్రాండ్ ఇమేజ్ తీసుకొచ్చాను. ప్రతి గ్రామంలో వీటి ఔట్‌లెట్స్ ఏర్పాటు కావాలి.

మిగతా 2లో

# కుటుంబ వ్యవస్థను నడిపించడలో మహిళ పాత్ర కీలకం

అవకాశాలిస్తే అబల సబలగా నిరూపించుకుంటుందన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్ర మహిళాభ్యున్నతికోసం అమలు చేసిన పలు కార్యక్రమాలు వారి సాధికారతకు దోహదం చేయాశయని కేసీఆర్ గుర్తుచేశారు. మహిళల ఆరోగ్యం, సంరక్షణ, సంక్షేమం తో పాటు పలు కీలక అభివృద్ధి పథకాలల్లో మహిళకే ప్రాధాన్యతనిచ్చామన్నారు. వారి కేంద్రంగానే పథకాలను అమలు చేశామని కేసీఆర్ తెలిపారు. తెలంగాణ ప్రగతిలో మహిళలను నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం భాగస్వామ్యం చేసిందన్నారు. అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ మహిళాసాధికారతకు ప్రాధాన్యతనివ్వాలన్నారు. వారిని మరింత శక్తివంతంగా తీర్చిదిద్దడం ద్వారానే తెలంగాణ అభివృద్ధి మరింత ముందుకు సాగుతుందని చెప్పారు.

# రీజినల్ రింగ్‌రోడ్డుకు త్వరలోనే ముందడుగు

గ్రీన్ ఫీల్డ్ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని కేంద్రమంత్రి అన్నారు. ఆర్ఆర్ఆర్ అంచనా వ్యయం రూ.18,772 కోట్లు అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.. రూ.300 కోట్లతో ఆరాంఘర్ నుంచి శంషాబాద్ వరకు ఆరు లేన్ల నేషనల్ హైవే పూర్తి చేసామని వెల్లడించారు.. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వెళ్లేవారికి సిగ్నల్ ఫ్రీ రోడ్ అవుతుందన్నారు.. పార్లమెంట్ సమావేశాల తర్వాత నితిన్ గడ్కరీ పనులు ప్రారంభిస్తారని తెలిపారు. కాంగ్రెస్ గురుంచి తాను మాట్లాడ దాల్చుకోలేదన్నారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో వాళ్ళ కన్నా మాకు ఎక్కువ బాధ్యత ఉందని స్పష్టం చేశారు. అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని.. వాళ్ళు చెప్పినవి మమ్మల్ని చేయమంటే ఎలా? అని ప్రశ్నించారు. తాము చెప్పినవి చేస్తామని.. 7.50 లక్షల కోట్ల రూపాయల అప్పు ఉన్నది అని అప్పుడు మాట్లాడి ఇప్పుడు మూడున్నర లక్ష కొట్లే ఉన్నాయని అనుకున్నా అని రేవంత్ రెడ్డి అబద్దాలు చెబుతున్నారని విమర్శించారు. 'నిన్న డిల్లీలో రేవంత్ రెడ్డి మాటలను చూస్తే.. ఇచ్చిన హామీల విషయంలో చేతులు ఎత్తేశారు? వాళు ్ళ రాజకీయాలు మాట్లాడుతున్నారు? వాళ్ళకి ప్రజలు జవాబు చెబుతారు? తెలంగాణలో, దక్షిణాది లో ఒక్క పార్లమెంట్ సీట్ తగ్గదు.. జనాభా తగ్గిన సీట్లు తగ్గవు? స్టాలిన్, రేవంత్ లవి బోగస్ మాటలు.. తమిళం గురుంచి స్టాలిన్ చేసింది ఏమీ లేదు. ఎవరినైనా హిందీ నేర్చుకోవాలని ఒత్తిడి చేశామా? మాతృ భాషలోనే అప్పర్ ప్రైమరీ వరకు బోధన ఉండాలని మేము కోరుకుంటున్నామని బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ ప్రయోజనాల గురించి కాంగ్రెస్ పార్టీ మాకు చెప్పాల్సిన అవసరం లేదు. కాంగ్రెస్ పార్టీ రాజకీయ స్వలాభం కోసం అనవసర ఆరోపణలు చేస్తోంది. తెలంగాణలో ఓట్లు, జనాభా తగ్గినా.. ఒక్క పార్లమెంట్ సీటు తగ్గదు. తమిళనాడు సీఎం స్టాలిన్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసంబద్ధంగా మాట్లాడుతున్నారు. హిందీ భాషను ఎవరిపై బలవంతంగా రుద్దడం లేదు. తప్పుడు ప్రచారాలతో దేశానికి, ప్రజలకు ద్రోహం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి రాక ముందు లిఖితపూర్వకంగా అనేక హామీలు ఇచ్చారు. ఇచ్చిన హామీలకు అతీగతీ లేదు. అధికారంలోకి వచ్చాక కొత్త ప్రాజెక్టులు ముందు వేసుకున్నారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేస్తున్నారు. కోచ్ ఫ్యాక్టరీ బడ్జెట్ అనుకున్న దానికంటే ఎక్కువ అయ్యింది. కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం వేగంగా జరుగుతోంది. వచ్చే సంవత్సరం నుంచి ఉత్పత్తి ప్రారంభమవుతుంది. కాంగ్రెస్ మంత్రులు వరంగల్ వెళ్లి చూసి రావాలని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# రైల్వే పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు ఇవ్వండి

**కాజీపేట కేంద్రంగా డివిజన్ ఏర్పాటు చేయాలి**

**రైల్వేశాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్‌కు రాష్ట్ర మంత్రులు వినతి**

హైదరాబాద్ : రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు ఇవ్వాలని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్‌కు రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, కొండా సురేఖ, వరంగల్ ఎంపీ కడియం కావ్య విజ్ఞప్తి చేశారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని కోరారు. కాజీపేట కేంద్రంగా డివిజన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. మహబూబ్ నగర్ జిల్లా దివిటిపల్లిలో జరిగే కార్యక్రమానికి హాజరవుతున్న ఆయనను శనివారం శంషాబాద్ విమానాశ్రయంలో రాష్ట్ర మంత్రులు కలిశారు. దాదాపు అరగంట సేపు రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులపై చర్చించారు. మంత్రుల విజ్ఞప్తిపై అశ్విన్ వైష్ణవ్ సానుకూలంగా స్పందించారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. ఎంపీ కడియం కావ్య విజ్ఞప్తి మేరకు వరంగల్ కు రింగ్ రోడ్డు ఇస్తామని మంత్రి ఒప్పుకున్నారని చెప్పారు. కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని కోరినట్టు చెప్పారు. వికారాబాద్ రైల్వేలైన్ పెండింగ్‌లో ఉందని, డోర్నకల్-భద్రాచలం రైల్వే లైన్ పెండింగ్ లో ఉందని చెప్పారు. నస్కల్-హసన్ పర్తి- చింతలపల్లి లైన్ గురించి అడిగామన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వరంగల్ ను అభివృద్ధి చేస్తామని మాటలతో కోటలు కట్టింది తప్ప పని చేయలేదన్నారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. దశాబ్దాల కాలంగా పెండింగ్లో ఉన్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీ రైల్వే డివిజన్ సహా తదితర అంశాలపై విజ్ఞప్తి చేశామని చెప్పారు. బీజేపీ తరఫున కేంద్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి పెట్టాలని కోరారు. వరంగల్ లో ఎయిర్ పోర్టు అందుబాటులోకి వస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ.. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని చెప్పారు. రైల్వే డివిజన్ గా మార్చాలన్న అంశాన్నీ ప్రస్తావించామని ఆమె చెప్పారు. కాకతీయ టెక్స్టైల్ పార్కుకు కావలసిన విధంగా రైలు మార్గాలను ఏర్పాటు చేయాలని రైల్వే అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారని చెప్పారు. వరంగల్ ఎయిర్పోర్ట్ ,టెక్స్టైల్ ఇండస్టీ మధ్య కావలసిన రైల్వే లైన్ పై పార్లమెంటు సమావేశాల్లో చర్చించనున్నట్టు కావ్య చెప్పారు.

# వాతావరణంలో భిన్నమార్పులు

యాదాద్రి భువనగిరి : యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండల కేంద్రంతో పాటు గ్రామాల్లోని ప్రజలు చలితో వణికిపోతున్నారు. ఉదయం, రాత్రి చలి వనికిస్తుండడంతో మంటలు కాగుతూ కనిపిస్తున్నారు. గత వారం రోజులుగా వాతావరణ మార్పులతో ఉష్ణోగ్రత తగ్గిపోవడంతో చలి తీవ్రత పెరిగింది. దీంతో రాత్రి వేళలో ఇంటా బయట తిరగడానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం సాయంత్రం వేళల్లో ఉష్ణోగ్రతలు పడిపోయి. గ్రామాల్లో ఉదయం 8,9 గంటల వరకు చలి తీవ్రతకు ఇబ్బంది పడుతున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో చిరు వ్యాపారుల చలికి ద్విచక్ర వాహనాలపై వెళ్లాలంటేనే జంకుతున్నారు. ఎండాకాలంలో సైతం చలి మంటలకు కాచుకుంటూ ఉపశమనం పొందుతున్నారు. సాధారణంగా సెప్టెంబర్ నుంచి జనవరి నెలల మధ్య మంచు కురుస్తూ ఉంటుంది. సంక్రాంతి తర్వాత వాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటాయి. కానీ దీనికి భిన్నంగా మార్చి నెలలోనూ కొన్ని ప్రాంతాల్లో మంచు దుప్పటి కప్పేస్తున్నది. శనివారం ఉదయం సూర్యాపేట జిల్లా చివ్వేంల మండల కేంద్ర శివారుతోపాటు, బీబీగూడెం, అక్కలదేవి గూడెం, సూర్యాపేట-ఖమ్మం రహదారి, హైదరాబాద్-ఖమ్మం రహదారిపై దట్టంగా మంచు కమ్మేసింది. రోడ్డుపై ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో వాహనదారులకు ఇక్కట్లు తప్పలేదు. ఉదయం 8 గంటలు అయినా మంచు దుప్పటి వదలకపోవడంతో ఇదెక్కడి కాలమని, ఒక్కరోజులో వాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటుండటంతో ప్రజలు ఆశ్చర్యం వ్యక్తంచేస్తున్నారు. కాగా, రాష్ట్రంలో విచిత్ర వాతావరణం నెలకొన్నది. ఉదయం 11 గంటల వరకు, సాయంత్రం 4 గంటల తర్వాత చలిగాలులు వీస్తున్నాయి. 11 నుంచి సాయంత్రం 4 గంటల మధ్య అధిక ఉష్ణోగ్రతలు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.

# మహిళాశక్తితో రాష్ట్రానికి చంద్రగ్రహణం వీడింది

మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు ఉండాలని సోనియాగాంధీ కృషి చేశారు. ఇందిరను అమ్మా అన్నారు.. ఎన్టీఆర్‌ను అన్నా అన్నారు.. నన్ను రేవంతన్న అంటున్నారు. మీతో పేగుబంధం కలిగిన మీ అన్నగా మాట ఇస్తున్నా.. మిమ్మల్ని కోటీశ్వరుల్ని చేస్తా' అని సీఎం అన్నారు. గత పదేళ్లు రాష్ట్రానికి చంద్రగ్రహణం పట్టిందని.. ఇప్పుడు చంద్రగ్రహణం అంతరించడంతో తెలంగాణలో మహిళలు స్వేచ్ఛగా ఉన్నారని సీఎం రేవంత్ రెడ్డి పరోక్షంగా బీఆర్ఎస్‌పై విమర్శలు గుప్పించారు. తెలంగాణలో ఇందిరమ్మ పాలన రావాలని మహిళలు కోరుకున్నారని.. వారి కోరిక తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలన, కాంగ్రెస్ పాలన మధ్య ఉన్న తేడాను మహిళలు గమనిస్తున్నారని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు మహిళలను అన్ని రంగాల్లో విస్మరించిందని.. కేసీఆర్ మొదటి టర్మ్‌లో ఆయన కేబినెట్‌లో ఒక్క మహిళా కూడా లేకపోవడమే ఇందుకు నిదర్శమని విమర్శించారు. రాబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించి గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. తెలంగాణలో 65 లక్షల మంది మహిళలు స్వయం సహాయ సంఘాల్లో ఉన్నారని.. రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూల్స్ నిర్వహణ వారికే అప్పగించామని తెలిపారు. గవర్నమెంట్ స్కూల్ పిల్లలకు యూనిఫామ్ కుట్టే బాధ్యతను కూడా మహిళా స్వయం సహాయ సంఘాలకే ఇచ్చామని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో ప్రతి మండలంలో మహిళా సంఘాలకు రైస్ మిల్లులు, గోడౌన్లు కట్టించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మహిళా సంఘాలు కార్పొరేట్ కంపెనీలతో పోటీ పడేలా చేస్తామని.. ఇందుకోసం ప్రతి జిల్లాలో ఇందిరా శక్తి భవనాలు నిర్మిస్తున్నామని చెప్పారు. సోలార్ ఉత్పత్తిలో అదానీ, అంబానీలతో మా ఆడబిడ్డలు పోటీపడేలా చేస్తామని పేర్కొన్నారు. ఎండకు పంటలు ఎండిన బీఆర్ఎస్ నేతలు నన్ను తిడుతున్నారు.. ఎక్కడ చిన్నా ప్రమాదం జరిగినా నన్నే దూషిస్తున్నారు.. తనను తిడుతూ బీఆర్ఎస్ నేతలు పైశాచికానందం పొందుతున్నారని ఫైర్ అయ్యారు. ఈ వేదికపై మంత్రులు సీతక్క, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ తదితరులు పల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాల సభ్యుల వయోపరిమితి పెంపు

హైదరాబాద్ : ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు సీఎం రేవంత్‌రెడ్డి గుడ్‌న్యూస్ చెప్పారు. స్వయం సహాయక సంఘాల సభ్యుల వయోపరిమితిని పెంచుతున్నట్లు ప్రకటించారు. 15యేళ్ల నుంచి 65 యేళ్లలోపు మహిళలందరూ స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా చేరాలన్నారు. తెలంగాణ మహిళల ఆర్థికాభివృద్దే..రాష్ట్ర ఆర్థికాభివృద్ధి..ఇప్పటికే మహిళా సంఘాల్లో 65లక్షల మంది సభులున్నారు..కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తే వన్ ట్రిలియన్ డాలర్ ఎకానమీ చాలా ఈజీ అన్నారు. మహిళల ఉన్నతికి రాష్ట్రప్రభుత్వం అనేక విధాలుగా కృషి చేస్తుందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ప్రతి జిల్లా కేంద్రానికి ఇందిరా మహిళశక్తి భవనాన్ని మంజూరు చేశామన్నారు. 1000మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసేలా సోలార్ ప్లాంట్లను మహిళలకు అప్పగించామన్నారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో మహిళా సంఘాలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం రేవంత్ రెడ్డి సందర్శించారు. మహిళా సంఘాల ఉత్పత్తుల స్టాళ్లను సందర్శించి సభ్యులతో ముచ్చటించారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ నిర్వాహకులను వ్యాపారం ఎలా సాగుతుందంటూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోజుకు రూ. 15000 వరకు వ్యాపారం జరుగుతుందని ఆర్థికంగా నిల తొక్కుకోగలుగు తున్నామని సీఎంకు చెప్పారు. ఈ సందర్భంగా లడ్డూ టేస్ట్ చూశారు రేవంత్. అనంతరం బహిరంగ సభలో మాట్లాడిన రేవంత్ మహిళల ఉన్నతికి రాష్ట్రప్రభుత్వం అనేక విధాలుగా కృషి చేస్తుందన్నారు రేవంత్ రెడ్డి. సభలో పాల్గొన్న సీతక్క మాట్లాడుతూ.. ఇందిరా మహిళా శక్తి దేశానికి ఘనకీర్తి అన్నారు. రాష్ట్రంలోని కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేస్తామన్నారు. 600 ఆర్టీసీ బస్సులకు మహిళలను ఓనర్లు చేశామన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా 115 కోట్ల మంది మహిళలు ప్రయాణించారన్నారు. 31 జిల్లాల్లో మహిళా పెట్రోల్ బంక్ లకోసం ఒప్పందం జరిగిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మహిళా సంఘాల సభ్యులకు ప్రమాదబీమా, రుణబీమా కల్పించామన్నారు. పది లక్షల ప్రమాద బీమా , రెండు లక్షల వరకు లోన్ బీమా ఇస్తున్నట్లు మంత్రి సీతక్క చెప్పారు. మహిళలకోసం పాటుపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మహిళలు దీవించాలని కోరారు. మహిళల అభివృద్ది కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపడుతుంటే.. కొంతమంది ఓర్వలేకపోతున్నారని మంత్రి సీతక్క విమర్శించారు.

# బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు రెండూ ఒక్కటే

అందుకే అఖిలపక్ష ఎంపీల సమావేశానికి రాలేదన్నారు. అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని పదే పదే కోరే బీఆర్ఎస్ ఈరోజు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. కేంద్రంపై ఏ విధంగా పోరాటం చేయాలో ఎందుకు చెప్పలేదని మంత్రి విరుచుకుపడ్డారు. అలాగే మాజీ మంత్రి హరీష్‌రావుపై కూడా సీతక్క ఫైర్ అయ్యారు. కేసీఆర్ ఫామ్ హౌజ్‌లో ఎకరానికి కోటి పంట ఎలా పండించారో సక్సెస్ ఫార్ములా చెప్పాలన్నారు. 'ఓడిపోయిన మీ ఇంటి మహిళను మండలికి పంపి అదే మహిళా సాధికారత అన్నారు. పదేండ్లు అధికారంలో ఉండి పావలా వడ్డీ రుణాలు కూడా ఇవ్వలేదు. మహిళలకు ఫ్రీ బస్సు పెడితే కూడా ఓర్చుకోవడం లేదు. మహిళలను మేము బస్సులకు ఓనర్లను చేస్తున్నాం. హరీష్ రావు నీ కూతురులాగే ఆడబిడ్డలు ఎదగాలని ఆశీర్వదించండి. బీసీ ఉద్యమానికి కూడా తానే చాంపియన్ కావాలని కవిత వచ్చారు.. మేము మహిళలకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేరుస్తాం. ఏడాదిలో 54 వేల ఉద్యోగాలు ఇచ్చాం.. కానీ గ్రాడ్యుయేట్స్ బీజేపీకి ఎలా ఓటు వేశారో తెలియడం లేదన్నారు. ప్రచారంలో మేము వెనుకబడ్డం వల్లనే మేము ఓడిపోయాం' అని మంత్రి సీతక్క చెప్పుకొచ్చారు. అలాగే ఆల్ పార్టీ ఎంపీల మీటింగ్‌కు హాజరుకాకపోవడంపై బీజేపీ, బీఆర్ఎస్‌లపై కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలపై అఖిలపక్షం పెట్టాలని బీజేపీ, బీఆర్ఎస్‌లు అన్నాయని.. ఈరోజు ఎంపీల మీటింగ్ కూడా అఖిలపక్షం లాంటిదే అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సహకారం కోసం ఎట్లా వ్యవహరించాలని సొల్యూషన్ కోసం ఎంపీల మీటింగ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని.. దానికి బీజేపీ, బీఆర్ఎస్ హాజరుకాలేదన్నారు. ప్రజా సమస్యల పట్ల ప్రభుత్వం పట్ల బీజేపీకి, బీఆర్ఎస్‌కు చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. ప్రధాని మోడీ డైరెక్షన్‌లో నడిచే స్థాయికి బీఆర్ఎస్ దిగజారిపోయిందన్నారు. కేసీఆర్ ప్రతిపక్ష పాత్ర వదిలేసి ఔట్ సోర్సింగ్‌లో అల్లునికి, కొడుకుకి ఇచ్చారన్నారు. రెండు పార్టీల డ్రామాలు రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. సమావేశాన్ని ఎందుకు బైకాట్ చేశారో తెలంగాణ ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ÷ఖజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు ఓట్లు తప్ప ప్రజా సమస్యలు పట్టవని విరుచుకుపడ్డారు. బీజేపీ వేసే డ్రామాను బీఆర్ఎస్ కూడా వేస్తోందన్నారు. తెలంగాణ పథకాలు దేశవ్యాప్తంగా చర్చకు రావడంతో బీఆర్ఎస్, బీజేపీకి మింగుడు పడటం లేదన్నారు. 'ఒకడు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉండదని అంటడు. ఇంకొకడు ఎమ్మెల్యేలు ఉండరని అంటడు. రెండు పార్టీల నాయకులు జలసితో రాజకీయ కుట్రలు చేస్తున్నారని అంటూ మండిపడ్డారు. గత ప్రభుత్వంలో రావాల్సిన బిల్లుల కోసం కాంట్రాక్టర్లతో ధర్నాలు చేయిస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం దగ్గరకు పాజిటివ్‌గాపోవాలని సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రయత్నాన్ని నీరు గార్చే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో అధికార పక్షం, ప్రతిపక్షాలు కలిసి పని చేయాల్సిన అవసరం ఉందని అద్దం దయాకర్ పేర్కొన్నారు.

# అఖిలపక్షానికి రెండు పార్టీల డుమ్మా

**రెండు పార్టీలది ఒకటే వైఖరి అని తేలిపోయింది**

**కావాలనే హాజరు కాలేందంటున్న కాంగ్రెస్**

**రెండు పార్టీల తీరును ఎండగట్టేందుకు మరో అవకాశం**

హైదరాబాద్ : కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రాబట్టేందుకు, పార్లమెంటులో వివిధ అంశాలపై ఉమ్మడిగా పోరాడేందుకు ఉద్దేశించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశానికి బీజేపీ, బీఆర్ఎస్ ఎంపీలు దూరంగా ఉండడం రాజకీయ దుమారం రేపుతోంది. ఈ రెండుపార్టీలను ఇరుకున పెట్టేలా సిఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రయత్నం ఫలించింది. అలాగే ఈ రెండు పార్టీలు ఒక్కటే అని ప్రచారం చేసుకునే అవకాశం వచ్చింది. ఈ రెండు పార్టీల మధ్య లోపాయకారి అవగాహన ఉందని మొన్నటి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బయటపడిందని ఇప్పటికే కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఇప్పుడు అఖిలపక్షానికి ఎఐఎం హాజరుకాగా, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు దూరంగా ఉన్నాయి. ముఖ్యంగా మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన, ఆర్ఆర్ఆర్‌కు నిధులు, ఫ్యూచర్ సిటీకి కేంద్రం నుంచి నిధులు రాబట్టేందుకు పార్లమెంటులో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన శనివారం ప్రజాభవన్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి రావాలని కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కి భట్టి విక్రమార్క స్వయంగా ఫోన్ చేసి ఆహ్వానించారు. బీఆర్ఎస్ రాజ్యసభ్య సభ్యులకు కూడా ఆహ్వానం పంపారు. వీరితోపాటు ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్‌ను సైతం ఆహ్వానించారు. ఉదయం ఈ మేరకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఒక నోట్ విడుదల చేశారు. తాము సమావేశానికి రాలేమని, మహిళా దినోత్సవం కార్యక్రమాల్లో బిజీగా ఉన్నామని పేర్కొన్నారు. ముందుగా చెబితే ప్లాన్ చేసుకునేవారమని అన్నారు. బీజేపీ తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. పదేండ్లలో పది లక్షల కోట్ల రూపాయలను తెలంగాణ అభివృద్ధి కోసం ఖర్చు చేసిందని తెలిపారు. తెలంగాణ అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తామని ప్రకటించారు. మరో వైపు బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు కూడా ఈ సమావేశానికి దూరంగా ఉన్నారు. ప్రస్తుతం కేఆర్ సురేశ్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, పార్థసారథి రెడ్డి, దామోదర్ రావు బీఆర్ఎస్ తరఫున రాజ్యసభ సభ్యులుగా కొనసాగుతున్నారు. వీళ్లు నలుగురు కూడా సమావేశానికి హాజరు కాలేదు. పార్టీ అధినేత కేసీఆర్ నిర్ణయం మేరకే సమావేశానికి దూరంగా ఉన్నట్టు చెబుతున్నారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ నుంచి గెలుపొందిన లోక్ సభ సభ్యులు, రాజ్యసభ ఎంపీలు సమావేశానికి హాజరయ్యారు. వీరితో పాటు ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ వచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని, కేంద్ర మంత్రులను పలుమార్లు కలిసి విజ్ఞాపన పత్రాలు సమర్పించారు. ముఖ్యంగా మూసీ నది ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్డు, ఫ్యూచర్ సిటీతో పాలు ఐటీఐఆర్, ఐఐఎం, బయ్యారం ఉక్కు పరిశ్రమ తదితర అంశాలను ప్రస్తావించారు. వినతి పత్రాలు తీసుకుంటున్న కేంద్ర ప్రభుత్వం నిధుల మంజూరు విషయాన్ని అటకెక్కించింది. దీంతో కేంద్ర మంత్రులు ఇద్దరున్నా నిధులు తేవడం లేదంటూ సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు చేశారు. మెట్రో విస్తరణకు, మూసీ ప్రక్షాళను కిషన్ రెడ్డే అడ్డుపడుతున్నారంటూ ఫైర్ అయ్యారు. మూసీ ప్రక్షాళన చేస్తే మొదటి తట్ట తానే మోస్తానని, తాను అడ్డుపడటం లేదని కిషన్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. ఆర్ఆర్ఆర్ అలైన్ మెంట్ మార్చుకుంటే బాగుండేదనే అభిప్రాయం వ్యక్తం కూడా చేశారు. మెట్రోకు తాను అడ్డుకాదని క్లారిటీ ఇచ్చారు. సమావేశానికి హాజరైతే ఇటు బీజేపీ, అటు బీఆర్ఎస్ తమ పార్టీ స్టాండ్‌ను కచ్చితంగా చెప్పాల్సి ఉంటుంది. అందుకే ఈ రెండు పార్టీల నేతలు హాజరు కాలేదని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. అయితే ది కాంగ్రెస్ విమర్శలకు పదను పెట్టేలా ఉంటుందని కూడా అంటున్నారు.

# భట్టి అధ్యక్షతన అఖిలపక్షం సమావేశం

హైదరాబాద్ : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన ఆల్ పార్టీ ఎంపీల సమావేశం శనివారం ప్రజాభవన్‌లో జరిగింది. ఈ సమావేశానికి రావాల్సిందిగా అన్ని పార్టీల ఎంపీలతో పాటు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు స్వయంగా భట్టి విక్రమార్క ఫోన్ చేసి ఆహ్వానించారు. అయితే భట్టి ఆహ్వానంపై తెలంగాణ బీజేపీ కీలక నిర్ణయం తీసుకుంది. ఎంపీల సమావేశానికి హాజరుకాకూడదని బీజేపీ నిర్ణయించింది. ఈ మేరకు డిప్యూటీ సీఎం భట్టికి కిషన్ రెడ్డి లేఖ రాశారు. భట్టి పంపిన లేఖ ఆలస్యంగా అందిందని.. ఇప్పటికే నిర్ణయించుకున్న కార్యక్రమాల కారణంగా ఆల్ పార్టీ ఎంపీల సమావేశానికి హాజరుకాలేకపోతున్నట్లు లేఖలో కిషన్ రెడ్డి తెలిపారు. భట్టి పంపించిన ఆహ్వానం ఆలస్యంగా అందిందని... సమావేశంపై పార్టీలో చర్చించుకునే సమయం లేదని కిషన్ రెడ్డి లేఖలో తెలిపారు. ఇప్పటికే నిర్ణయించుకున్న అధికార, అనధికార కార్యక్రమాలతో ఎంపీల సమావేశానికి హాజరుకాలేకపోతున్నామని చెప్పారు.

# రాష్ట్ర ప్రయోజనాల కోసం అంతా ఏకం కావాలి

రాష్ట్రానికి లబ్ది చేకూరేలా అవసరమైతే పార్లమెంట్ సమావేశాల్లో అజడెయిన్ మెంట్ మోషన్ ఇచ్చే అవకాశాలను ఎంపీలకు వివరించామని చెప్పారు. సమావేశానికి రాని ఎంపీలకు బుక్‌లెట్ అందిస్తామన్న భట్టి విక్రమార్క.. అవసరమైతే మరోసారి భేటీ నిర్వహించేందుకైనా సిద్ధమేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎంపిలతో పటు, ఎఐఎం ఎంపి అసదుద్దీన్ కూడా పాల్గొన్నారు.

# గుజరాత్ కాంగ్రెస్‌పై బిజెపి ప్రభావం

రాహుల్ గాంధీ. కాంగ్రెస్ నేతలు బీజేపీకి బీ టీంగా పని చేస్తున్నారని అయ్యారు రాహుల్ గాంధీ. బీజేపీకి బీ టీంగా పనిచేస్తున్న వాళ్ళను బయటకు పంపుతామని.. కాంగ్రెస్ లో నేతలకు కొదవలేదని అన్నారు రాహుల్. కాంగ్రెస్ నేతలు పెద్దపులి లాంటివారని.. కానీ ఎవరో వాళ్ళను గొలుసులతోబంధించారని అన్నారు. తెలంగాణాలో కాంగ్రెస్ కు 22శాతం ఓట్లు పెరిగాయని.. గుజరాత్ లో విపక్షానికి 40శాతం ఓటు బ్యాంక్ ఉందని అన్నారు. గుజరాత్ లో 30ఏళ్లుగా అధికారానికి దూరం అవ్వటానికి కార్యకర్తల దగ్గర నుంచి నాయకుల వరకు అందరి వైఫల్యమే కారణమని అన్నారు రాహుల్ గాంధీ. గుజరాత్ లో కాంగ్రెస్ అంచనాలు అందుకోలేకపోతోందని.. కాంగ్రెస్ పార్టీ సభ్యుడిగా భయంతో కానీ, సిగ్గుతో కానీ ఈ మాటలు అనడంలేదని రాహుల్ గాంధీ అన్నారు.

# కరీంనగర్-తిరుపతి మధ్య రోజూ రైలు నడపండి

**రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు మంత్రి పొన్నం లేఖ**

హైదరాబాద్ : తిరుమల శ్రీవారి దర్శనానికి ఉత్తర తెలంగాణ నుంచి భారీగా భక్తులు వెళ్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తిరుపతి వెళ్ళ వారి ప్రయాణికుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని కరీంనగర్ నుంచి తిరుపతికి నిత్యం రైలు నడపాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు . ఈ మేరకు ఆయనకు లేఖ రాశారు. కరీంనగర్ నుంచి తిరుపతి రైలు (12762) (ఆది ,గురు) ,తిరుపతి నుంచి కరీంనగర్ (12761)(బుధ,శని) రైలు ప్రస్తుతం వారానికి రెండు సార్లు మాత్రమే నడుస్తుంది. ఈ రైలును తాను ఎంపీగా ఉన్నప్పుడు ఉత్తర తెలంగాణ ప్రజలు తిరుపతి వెళ్ళడానికి సులభతరంగా ఉంటుందని యూపీఏ ప్రభుత్వంలో ప్రారంభించడం జరిగింది. తరువాత ఈ రైలుని ప్రతిరోజూ నడిచేలా చర్యలు తీసుకోవాలని కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి గత 10 సంవత్సరాలుగా రైల్వే శాఖ మంత్రిగా మీకు , స్థానిక ఎంపీ బండి సంజయ్ కి విజ్ఞప్తి చేస్తున్నా. కరీంనగర్ నుంచి తిరుపతికి ప్రతి రోజు రైలు నడిపేలా చర్యలు తీసుకోండని మంత్రి పొన్నం కోరారు.

# ఎమ్మెల్యే పై అజ్ఞాత ఫిర్యాదులు అవివేకం

**- ఎమ్మెల్యేను అభాసుపాలు చేస్తే ఊరుకోం**



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** పాలకుర్తి నియోజకవర్గాన్ని అంకితభావంతో అభివృద్ధి పరుస్తున్న ఎమ్మెల్యే పై అజ్ఞాత ఫిర్యాదులు అవివేకమని కాంగ్రెస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి, మాజీ టీపీసీసీ సభ్యుడు ముత్తినేని సోమేశ్వరరావు విమర్శించారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పై కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ కు అజ్ఞాత వ్యక్తి ఫిర్యాదు చేసినట్లు వైరల్ చేయడాన్ని నిరసిస్తూ శనివారం డివిజన్ కేంద్రంలో ముత్తినేని సోమేశ్వరరావు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పిన్న వయసులో శాసన సభ్యురాలిగా గెలుపొంది ఊహించని రీతిలో నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో తీసుకు వెళు తున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పై అజ్ఞాత వ్యక్తుల ఫిర్యాదులను ఖండిస్తున్నామన్నారు. ఫిర్యాదు చేసిన వ్యక్తికి ధైర్యం ఉంటే బహిరంగంగా ఫిర్యాదు చేయాలి తప్ప దొంగ చాటు ఫిర్యాదులు దేనికి సంకేతమన్నారు.అజ్ఞాత ఫిర్యాదులతో ఎమ్మెల్యే ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేరని తెలిపారు. దీని వెనక పలు శక్తుల కుట్రలు దాగి ఉన్నాయని గ్రహించనంత అవివేకులు ఎవరూ లేరన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ క్యాడర్ లో అయోమయం సృష్టించేందుకు పలు శక్తులు చేస్తున్న పన్నాగాలు గమనిస్తున్నామన్నారు. నియోజకవర్గంలో ఐదు శాతమైనా వ్యతిరేకత ఉన్నట్లు నిరూపించగలరా అని ప్రశ్నించారు. నిరూపించకపోతే ఆ అజ్ఞాత వ్యక్తులకు ప్రజలే తగు సమయంలో బుద్ధి చెప్తారన్నారు.అధికారం కోల్పోయిన గులాబీ నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారని, తాము స్థానిక సంస్థల్లో గెలవబోతున్నామని భ్రమల్లో ఉన్నారన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పప్పులు ఉడకవన్నారు. ప్రతిపక్ష పార్టీ హుందాగా వ్యవహరించాలని, దిగజారుడు రాజకీయాలు మానుకోవాలని సూచించారు. ఎన్నికల్లో కర్రు కాల్చి వాతపెట్టినా గులాబీ నాయకులకు బుద్ధి రావడం లేదన్నారు. అజ్ఞాత ఫిర్యాదులతో ప్రజల్లో అయోమయం సృష్టిస్తే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నాయకత్వంలో అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు.

# ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా 10 కోట్ల నిధుల మంజూరు





## ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో పాలభిషేకం

రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 08:- మంథని అంబేద్కర్ చౌక్ లో ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా 10 కోట్ల నిధుల మంజూరు పట్ల కాంగ్రెస్ పార్టీ మంథని ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మంథని రాకేష్ ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మన ప్రాంతా అభివృద్ధి ప్రదాత రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు కి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి నాయకులు మంథని రాకేష్,మంథని సత్యం,మాజీ సర్పంచ్ చెంద్రు రాజమల్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి తోకల మల్లేష్ మాట్లాడుతూ 2014 లో ఆగిపోయిన ఎస్సీ సెల్ సబ్ ప్లాన్ నిధులను కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన వెంటనే నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాం. ఈ ప్రాంత అభివృద్ధి ప్రదాత మంత్రి శ్రీధర్ బాబు గ్రామాలలో ఉన్న ఎస్సీ కాలనీలలో రోడ్లు గాని, డ్రైనేజీ మురికి కాలువల వ్యవస్థ దృష్టిలో పెట్టుకొని ఇంత పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయడం చాలా సంతోషకరమని అన్నారు. ఎస్సీ కాలనీలలో ఉంటున్న ప్రజలకు ఏ రకంగా అభివృద్ధి జరుగుతుందో తెలియజేయవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉన్నదని మంథని రాకేష్ అన్నారు. రానున్న రోజులలో గ్రామ గ్రామంలో ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో పాలాభిషేక కార్యక్రమాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వం దళితులకు పెద్దపీట వేశారని దళిత కాలనీలను, దళిత నాయకులను ఉన్నత స్థాయిలో ఉంచాలని వారి యొక్క ఆకాంక్ష అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దళిత సోదరులు,నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**జేఏసి పెన్షనర్స్ కార్యవర్గ సభ్యులు అవధానుల మోహన శర్మ**



రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 08:- కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కాళేశ్వరం దేవస్థానం మాజీ చైర్మన్, జేఏసి పెన్షనర్స్ కార్యవర్గ సభ్యులు అవధానుల మోహన శర్మ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమికి ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగులే కారణమని ఆయన తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఆయన పేర్కొన్నారు. పెండింగ్ లో ఉన్న బకాయిలను, 317 జీఓ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మహిళలు ఆర్థికంగా ఎదిగే విధంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది

**- తాజా మాజీ సర్పంచ్ గంట పద్మ-వెంకటరమణారెడ్డి**



రామగిరి(ది క్రైమ్ న్యూస్) మార్చి 08:- రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక తాజా మాజీ సర్పంచ్ గంట పద్మ-వెంకటరమణారెడ్డి హాజరైనారు. మాజీ సర్పంచ్ గంట పద్మా వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ మంథని శాసనసభ్యులు మంత్రివర్యులు శ్రీధర్ బాబు మేనిఫెస్టో కమిటీ చైర్మన్ గా మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత కరెంటు మహిళలకు గ్యాస్ 500 రూపాయలకు ఇప్పించిన ఘనత శ్రీధర్ బాబు కి దక్కిందని అన్నారు. అలాగే మహిళలను కోటీశ్వరుని చేయాలని ఉద్దేశంతోటి ఆర్టీసీలో మహిళా సంఘాలకు 80% సబ్సిడీతో బ్యాంకు రుణం ఇప్పించి కాంట్రాక్ట్ బస్సు సర్వీసులను ఇప్పించిన ఘనత శ్రీధర్ బాబు మహిళలు అన్ని రంగాలలో ముందుకు తీసుకెళుతుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళ సోదరీమణులకు కుంకుమ బరిడిలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్, ఏఎన్ఎమ్, ఆశ వర్కర్స్, వివో అధ్యక్షురాలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆరుగురు పేకాట రాయుళ్లు ఆరెస్ట్ ...

**- 12000 నగదు ఆరు సెల్ ఫోన్లు స్వాధీనం.**

**- రూరల్ ఎస్ఐ దీపిక**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 8(ది క్రైమ్ న్యూస్):- మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆరుగురు పేకాట రాయుళ్ల ను ఆరెస్ట్ చేసి వారి వద్ద నుండి 12,600 నగదు ఆరు సెల్ ఫోన్లు స్వాధీనపరుచుకున్నట్లు రూరల్ ఎస్ఐ దీపిక తెలిపారు. శనివారం జమాండ్లపల్లి గ్రామ శివారు లో గల మున్నేరు వాగు సమీపంలో పేకాట ఆడుతుండగా ఆరుగురు వ్యక్తులు వారి యొక్క వివరాలు 1.గుగులోతు రవి తండ్రి పేరు బిక్షం %=/ూ% సాలార్ తండా. 2. పాల్తి వెంకన్న తండ్రి పేరు వీరభద్రం %=/శీ% గుండ్రాతి మడుగు 3. నంద్యాల ప్రభాకర్ తండ్రి పేరు బుచ్చయ్య %=/ూ% మొగిలి చెరువు , 4.గణపురం శ్రీనివాస్ తండ్రి పేరు యాదగిరి %=/ూ% మహబూబాబాద్ , 5. వడ్లగుడి వెంకన్న తండ్రి పేరు రత్నం %=/శీ% మహబూబాబాద్, 6. అల్లూరి రామరాజు తండ్రి పేరు రాజగోపాల్ రాజు %=/ూ% నారాయణపురం అను వారిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.


# అభివృద్ధిని చూసి ఓర్వలేక అసత్య ఆరోపణలు చేయడం బాధాకరం

**- టీపీసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజ్ కి ఎలాంటి ఫిర్యాదులు చేరలేదు**

**- ప్రతిపక్షాల ఆరోపణలలో వాస్తవాలు లేవు**

**- తప్పుడు కథనాన్ని ప్రచురించడం సరైంది కాదు**

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు రామ సహాయం కృష్ణ కిషోర్ రెడ్డి**



తొర్రూరు, ది క్రైమ్ న్యూస్ : మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామ సహాయం కృష్ణ కిషోర్ రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రెడ్డిల పై గత రెండు రోజుల క్రితం వాట్సాప్ గ్రూప్ లలో తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్ కు ఫిర్యాదు చేసినట్లు తప్పుడు న్యూస్ ను సృష్టించి ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలే తప్ప మీనాక్షి నటరాజన్ కు ఫిర్యాదు చేయడంలో ఎలాంటి పారదర్శకత లేదని నటరాజన్ కి ఎలాంటి ఫిర్యాదులు అందలేదని ఫిర్యాదు చేసిన వ్యక్తి పేరు గాని మండలం పేరు గాని చేర్చకపోవడంలో అంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. నియోజవర్గంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డిలు చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీ నాయకులు ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేయడం వారి నైతికతకే వదిలి వేస్తున్నామని, ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేయడం మానుకోవాలని హెచ్చరిస్తూ లేనియెడల నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలు ప్రతిపక్ష నాయకులను ఊర్లల్లో తిరగకుండా చేస్తారని హెచ్చరించారు. నియోజకవర్గ ప్రజలు ఇలాంటి తప్పుడు వార్తలను నమ్మే స్థితిలో లేరని ఇది తెలుసుకోవడం మంచిదన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్తా కోడళ్ళ సత్తా ఏమిటో చూపిస్తారని తెలిపారు. నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి పనులు గాని, ఎస్సారెస్పీ కాలువ ద్వారా వచ్చే నీళ్లు గానీ అంతా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డిల కృషియేనని ప్రతిపక్ష పార్టీలు తమ పేరు కోసం సోషల్ మీడియా ద్వారా,మేమే చేసినట్లు చెప్పుకోవడం సిగ్గుచేటు అని అన్నారు. పనిచేసేవారు బయటికి చెప్పుకోరని కేవలం అభివృద్ధి అంటే ఏంటో ప్రజలకు చేసి చూపిస్తారని,ప్రభుత్వము వచ్చి 14 నెలల కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేసిన ఘనత ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి, ఝాన్సీ రెడ్డిలకు దక్కుతుందన్నారు. అమెరికాలో వారి సొంత వ్యాపారాలను,ఆర్థిక వ్యవస్థను వదిలేసి వారు స్వచ్ఛంద సేవ కార్యక్రమాలను నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలనే ఆకాంక్షతో వచ్చారే తప్ప భూములను కబ్జా చేయడానికి రాలేదని, ఇలాంటి తప్పుడు రాతలతో వరిగేది ఏమీ లేదని తెలుసుకోవడం మంచిదని హితువు పలికారు. కొన్ని చానళ్లు తమ రేటింగ్ కోసం లేనిపోని అబద్ధపు ప్రచారలు చేస్తూ పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ లో ఏదో జరుగుతుందని వార్తలు ప్రచురించుకోవడం సర్దుబాటు అయిందని మళ్లీ వాళ్లే వార్తలు రాయించుకోవడం ఎంతవరకు సమంజసమని,ఇది ప్రజలందరికీ తెలుసని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం తన సొంత ఖర్చులతో కృషి చేస్తుంటే అలాంటి వారిపై అసత్యపు కథనాలను ప్రచురిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించడం సరైంది కాదని, తప్పుడు ఆరోపణల వెనుక ఉన్న నిజాన్ని ప్రజలకు తెలియజేయాలని రాజకీయంగా ఎదగలేని కొంతమంది అసత్య ఆరోపణలు చేస్తూ నాయకత్వాన్ని కించపరచాలని చూస్తే ఊరుకునే పరిస్థితే లేదని మహిళల నాయకత్వాన్ని అణిచివేయాలని చేసే ఈ కుట్రలను ప్రతి ఒక్కరూ పూర్తిగా ఖండించాలని, నియోజకవర్గంలో నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న వారిపై విమర్శిస్తే సహించమని హెచ్చరించారు.

# ఏఐ సాయంతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ లో శిక్షణ

**- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు**





రామగిరి(ది క్రైమ్ న్యూస్) మార్చి 08:- కృత్రిమ మేధస్సు (ఏఐ) సాయంతో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు "స్కిల్ డెవలప్మెంట్" లో శిక్షణ ఇవ్వనున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా తమ బోధనా సామర్థ్యాలను మరింత పెంపొందించుకునేందుకు ప్రభుత్వ ఉపాధ్యాయులను ప్రోత్సహిస్తామన్నారు. శనివారం డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్ చైర్మన్ దిల్ రాజు ఆధ్వర్యంలో కోణం ఫౌండేషన్ నిర్వాహకులు సందీప్ కుమార్ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... అన్ని రంగాల్లో ఎమర్జింగ్ టెక్నాలజీస్ ను సమర్థవంతంగా వినియోగించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వివరించారు. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్య(పీపీపీ) విధానంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా "ఏఐ సిటీ"ను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఇక్కడే అంతర్జాతీయ ప్రమాణాలతో ఏఐ యూనివర్సిటీని కూడా ప్రారంభించబోతుమన్నారు. నల్గొండ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఏఐ సాయంతో ఉచితంగా స్కిల్ డెవలప్మెంట్ లో శిక్షణ ఇస్తున్న ఫౌండేషన్ సేవలను అభినందించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఈ ఫౌండేషన్ సేవలను విస్తరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. విదేశాల్లో ఉన్నత స్థాయిలో స్థిరపడిన సందీప్ కుమార్.. పుట్టిన ఊరిని మర్చిపోకుండా ఫౌండేషన్ తరపున అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఐటీ సలహాదారు సాయికృష్ణ పాల్గొన్నారు.


# ప్రెస్ క్లబ్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ గా కొమురోజు చంద్రమోహన్

రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 08:- మంథని ప్రెస్ క్లబ్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ గా సీనియర్ పాత్రికేయులు కొమురోజు చంద్రమోహన్, డైరెక్టర్లు గా మహావాది సతీష్, ఆర్ల బాపు, లక్కాకుల నాగరాజు లను నియమించడం జరిగింది. శనివారం మంథని పట్టణంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో క్రమశిక్షణ కమిటీని ఎంపిక చేశారు. ఈ సమావేశంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంకరి కుమార్ అధ్యక్షత వహించగా ఉపాధ్యక్షులు బర్ల సంపత్, ప్రధాన కార్యదర్శి పోతరాజు సమ్మయ్య, సహాయ కార్యదర్శి గంధం ఆంజనేయులు, కోశాధికారి తగరం రాజు లు పాల్గొన్నారు.










## అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తితో మహిళా సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తాం



రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 08:- అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవంను పురస్కరించుకొని మంథని మండలం ఎగ్లాస్పూర్ గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ మహిళా సాధికారత ఆర్థిక స్వాలంబన కోసం పెద్ద పీట వేస్తున్నామని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వాలు మహిళా హక్కులను మహిళా చట్టాలను రక్షించడంలో పూర్తిగా వైఫల్యం చెందాయని విమర్శించారు. మహిళా సాధికారత అంటే మహిళా దినోత్సవం రోజున మహిళలను సన్మానించడం కాదని, మహిళా హక్కులను కాపాడి మహిళలకు పని కల్పించి వారి ఆర్థిక స్థితిగతులు మార్చి ఆర్థికంగా ఎదిగేలా కృషి చేయడమే మహిళా సాధికారత అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ చరిత్రను స్ఫూర్తిగా తీసుకొని మహిళా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈకార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గొర్రెంకల సురేష్ ,కెవిపిఎస్ నాయకులు మంథని లింగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులుబావు,రవి అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## క్యాస్ట్, ఇన్కమ్ సర్టిఫికేట్లు

**- ఒక్కసారి అప్లై చేస్తే ఎన్నిసార్లైనా తీసుకోవచ్చని మీకు తెలుసా?**



డి క్రైమ్.మంథని ఆర్సి ఇంచార్జ్. మంథని రఘు : మీ-సేవ కేంద్రాల ద్వారా పొందిన ఆదాయ, కుల ధ్రువపత్రాలు ఒక్కోసారి రెండో దఫా కూడా అవసరం అవుతాయి. ఆ టైంలో తిరిగి దరఖాస్తు చేయాల్సిన అవసరం లేకుండానే 5 నిమిషాల్లోనే పొందవచ్చు. ఈ విషయం తెలియని చాలా మంది మళ్లీ మళ్లీ మీ-సేవ కేంద్రాల్లో దరఖాస్తులు చేసుకుంటూ, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ విలువైన టైం వృథా చేసుకుంటున్నారు. అలాంటి సమస్యలను అధిగమించేందుకు పరిష్కార మార్గాలు చూపించారు మీ-సేవ ఉన్నత అధికారులు. ఒకసారి పొందిన పత్రాలను సంవత్సరం లోపు ఎన్ని సార్లైనా రుసుం చెల్లించి తీసుకొనే వెసులుబాటును కల్పించారు.

### ఎలా తీసుకోవాలంటే?

తొలిసారి తీసుకున్న ఆదాయ, కుల ధ్రువపత్రాలకు సంబంధించిన రసీదుపై అప్లికేషన్ నంబర్ ఉంటుంది. రెండో సారి అదే ధ్రువపత్రం అవసరం అయినప్పుడు మీ-సేవ కేంద్రానికి వెళ్లి అప్లికేషన్ లేదా ఆధార్ నంబర్ ఎంటర్ చేయగానే గతంలో పొందిన ధ్రువపత్రాల సమాచారం కంప్యూటర్లో కనిపిస్తాయి. అప్పుడు చిరునామా, సెల్ఫోన్ నంబర్ నమోదు చేసి రూ.35 చెల్లిస్తే సరిపోతుంది. చిటికెలో ఆదాయ, కుల ధ్రువపత్రం మన చేతికి వచ్చేస్తుంది. సమయం ఆదా అవుతుంది.

## డీజే పైనే ఆధారపడి జీవిస్తున్నాం

**-మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ కి వినతిపత్రం సమర్పించిన రామగిరి మండల డీజే యజమానులు ఆపరేటర్స్ డ్రైవర్స్ హెల్పర్స్**

రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 08:- రామగిరి మండలంలోని డీజే యజమానులంతా కలిసి శనివారం రోజున మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ కి వినతి పత్రం సమర్పించారు. గత కొద్ది సంవత్సరాలుగా మేము డీజే పైనే ఆధారపడి జీవిస్తున్నామని మాకు ఎలాంటి ఉపాధి లేకపోవడంతో బ్యాంకుల ద్వారా లోను తీసుకొని డీజేలు కొని నిర్వహిస్తూ పొట్ట పోసుకుంటున్నామని తెలియజేశారు. ఆ సమయంలో గత కొద్ది రోజులుగా రామగిరి మండలంలోని పోలీసు వారు డీజే నడపద్దని పబ్లిక్ ఆటంకం కలుగుతుందని డీజేలను బందు చేయండి అంటూ ఎమ్మార్వోల ముందు బైండ్ ఓవర్ చేశారని ఒకవేళ మళ్లీ డీజే పెట్టినట్లయితే రెండు లక్షల రూపాయలకు జరిమానా వేస్తున్నట్లు పోలీస్ వారు తెలిపారు. దీనివలన మాకు ఎలాంటి ఉపాధి లేక రోడ్డున పడే పరిస్థితి ఉందని వాపోయారు. డీజేలు నడవనిచో మాకు ఏదైనా ఉపాధి చూపించాలని లేదంటే మాకు ఆత్మహత్యలే శరణ్యమని వడ్డీలు కట్టలేక నెలవారికి కిస్తీలు కట్టలేమని తర్వాత అప్పుల్లో కూరుకు పోతామని మాకు ఆత్మహత్యలు తప్ప మరో గతి లేదని విన్నవించుకున్నారు.



# సంపాదకీయం

## పార్లమెంటులో రచ్చ కానున్న డీ లిమిటేషన్ !

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల రెండో సెషన్ సోమవారం నుంచి జరుగనున్నది. ఈ సమావేశంలోనే పలు కీలక అంశాలు చర్చకు రానున్నాయి. ఇప్పటికే పలు అంశాలపై విపక్షాలు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో వాటిని పార్లమెంట్ వేదికగా చర్చకు పట్టుబట్టే అవకాశం ఉంది. ప్రధానంగా జనగణన, అందులోనే కులగణన చేపట్టాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. జనగణన చేపట్టేందుకు ఇప్పటికే అధికార బిజెపి సానుకూల సంకేతాలు ఇచ్చింది. అయితే కులగణకు మాత్రం ససేమిరా అంటోంది. దేశంలో కులచిచ్చు రగల్చడం సరికాదని బిజెపి వాదిస్తోంది. నిజానికి ఇప్పుడున్న కాలంలో ఇంకా కులాల కుంపట్లు పట్టుకుని వేలాడుతా మంటే కుదరదు. తెలంగాణ, బీహార్‌లో కులగణన చేసినా పెద్దగా ఒరిగిందేమీ లేదు. కులాల ఓట్లను పొందేందుకు కాంగ్రెస్ ఆడుతున్న డ్రామా తప్ప మరోటి కాదు. మరో ముఖ్య విషయం నియోజకవర్గాల పునర్విభజన అంశం. దీనిపై స్పష్టత రావాల్సి ఉంది. .నాభా ఆధారంగా నియోజకవర్గాల గణన చేస్తే తాము నష్టపోతామని దక్షిణాది రాష్ట్రాలు గగ్గోలు పెడుతున్నాయి. సీట్లు తగ్గవని అంటున్న బిజెపి..ఏ సీట్లు తగ్గవో స్పష్టంగా చెప్పడం లేదు. ఇప్పటికే తమిళనాడు సిఎం స్టాలిన్ దీనిపై యుద్ధం మొదలు పెట్టారు. దక్షిణాది రాష్ట్రాల సిఎంలకు లేఖలు రాసారు. తగ్గిన జనాభా కారణంగా నియోజకవర్గాల కుదింపు కుట్రలు జరుగు తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తాజాగా దానికి కొనసాగింపుగా తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి కూడా పల్లవి అందుకున్నారు. సీట్ల తగ్గింపు జరగదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అంటున్నారు. అయితే ఉత్తరాదితో పోలిస్తే దక్షిణాదిలో కూడా సీట్లు పెరుగుతాయా లేదా అన్నది బిజెపి స్పష్టం చేయడం లేదు. ఈ క్రమంలో సోమవారం నుంచి జరిగే పార్లమెంట్ సమావేశాల్లో ఇది విపక్షాలకు ప్రధాన ఎజెండా కానుంది. జనగణన, నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ల అమలు వంటివి రానున్న ఒకటి రెండు సంవత్సరాల్లో పూర్తి చేయాలని బిజెపి పట్టుదలగా ఉంది. ఆ తరవాత జమిలి ఎన్నికలకు వెళ్లేలా ప్రణాళిక సిద్దం చేస్తున్నట్లు రాజకయీ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఈ సమావేశాల్లోనే జమిలి ఎన్నికలపై కీలక నిర్ణయం తీసుకుంటారా లేదా అన్నది తేలాల్సి ఉంది. ఇప్పటికే జమిలి ఫీవర్ పట్టుకుంది. జమిలి ఎన్నికలు జరిపి తీరుతామన్న పట్టుదలలో మోడీ ప్రభుత్వం ఉంది. ఇది ప్రజాస్వామ్యానికి విఘాతం అని విపక్షాలు ఇప్పటికే వాదిస్తున్నాయి. ఎందుకంటే వారికి నిరంతర ఎన్నికల ప్రక్రియ ఉంటేనీ జీవితం గగడవదు. అయితే జమిలి ఎన్నికలతో వచ్చే నష్టం లేదు. తరచూ ఎన్నికల వల్ల దేశ ఖజానాకు బొక్క పడుతోంది. అలాగే రాజకీయ నాయకులు నిత్యం ఎన్నికలతో ఎంజాయ్ చేస్తున్నారు. దీంతో ప్రజా సమస్యలు ఎన్నికల గాలికి కొట్టుకు పోతున్నాయి. దేశాన్ని గాడిలో పెట్టాలంటే పలు కీలక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. ఇవన్నీ మోడీ ప్రభుత్వం చేయగలుగుతుందా..అంతటి చిత్తశుద్ధి ఉందా అన్నది చూడాలి. ప్రధానంగా జమిలికి ముందే దేశ జనాభా గణన జరగాలి. దీంతోపాటే ఉమ్మడి పౌరస్మృతి అమల్లోకి తీసుకుని రావాలి. ఎవరెన్ని రకాలుగా ఒత్తిళ్లు తెచ్చినా, రాజకీయ పోరాటం చేసినా..దేశానికంతటికీ ఒకేదేశం, ఒకే చట్టం అమల్లోకి రావాలి. అలాగే ప్రధానంగా పెరుగుతున్న జనాభాను కట్టడి చేయాలి. ఇందులో కులమతాలకు తావులేకుండా చేయాలి. ఇవి ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో నియోజకవర్గాల పునర్విభజన అంశంపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్నది. సాధారణంగా లోక్‌సభ, శాసనసభల నియోజక వర్గాల సంఖ్య జనాభా ప్రాతిపదికన నిర్ణయిస్తారు. దేశంలో భిన్నత్వాన్ని, ప్రజాస్వామిక స్ఫూర్తిని చాటేలా చట్టసభల్లో అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం లభించేలా సీట్ల కేటాయింపు ఉంటుంది. దేశ, రాష్ట్ర జనాభాను పరిగణనలోకి తీసుకొని లోక్‌సభ సీట్లసంఖ్యను నిర్ణయిస్తారు. కొత్తగా లెక్కించే జనాభా ఆధారంగా శాసనసభ,లోక్‌సభ సీట్లు పెరుగుతాయని రాజకీయవర్గాలు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నాయి. సీట్లు పెరిగితే తమకు ప్రాతినిధ్యం పెరుగుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. అయితే రాజకీయ పదవులను తగ్గించే పని కూడా చేపడితే మంచిది. రాష్ట్రాల్లో గవర్నర్ వ్యవస్థతో పాటు శాసనమండలులు కేవలం రాజకీయ పునరావాస కేంద్రాలుగా ఉన్నాయి. వీటిని శాశ్వతంగా ఎత్తేస్తే మంచిది. కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కలకు మాత్రమే పరిమితం కాకుండా లోక్‌సభ, శాసనసభల సీట్ల సంఖ్యను కూడా పెంచాలని రాజకీయ పార్టీలు కోరుకుంటున్నాయి. ఎందుకంటే ఎన్ని సీట్లు పెంచితే అన్ని విధాలుగా లబ్ధి పొందేది కేవలం రాకజీయ పార్టీలు మాత్రమే. దేశంలో లోక్‌సభ సీట్లను పెంచితే మాత్రం దేశ రాజకీయ ముఖచిత్రమే మారిపోతుంది. అందుకే దేశ ప్రజల దృష్టి 2025లో జరగనున్న జనాభా లెక్కలపై పడింది. ఇకపోతే చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టాన్ని ఆమోదించారు. దీనికి జనాభగణను లింక్ చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు విషయంలో జనగణన కీలకంగా ఉంది. 2023లో ఈ బిల్లు 106వ రాజ్యాంగ సవరణ ద్వారా చట్టంగా మారింది. సార్వత్రక ఎన్నికల నేపథ్యంలో మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం జనగణన పూర్తయిన వెంటనే దాన్ని అమల్లోకి తీసుకుని వస్తామని హామీ ఇచ్చింది. ఆ మేరకు చట్టంలో కూడా పొందుపరిచింది. అందుకే, ఇప్పుడు మహిళా రిజర్వేషన్ బిల్లు అమలులోకి రావాలంటే కచ్చితంగా జనగణన జరిగితీరాలి. అప్పుడే మహిళల దశాబ్దాల కల సాకారమవుతుంది. చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు దక్కుతాయి. మహిళా రిజర్వేషన్ల ద్వారా దేశంలోని విభిన్న ప్రాంతాలకు చెందిన మహిళలు చట్టసభల్లోకి ప్రవేశించేం దుకు ఉన్న ఆటంకాలు తొలగిపోతాయి.

# ఎపి విభజన చట్టం మేరకు సీట్లు పెంచాల్సిందే



### పదేళ్లయినా నేటికీ అమలు కాని నియోజకవర్గాల పెంపు
### డీలిమిటేషన్‌తో న్యాయం జరుగుతుందా అన్న అనుమానం

న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014 ప్రకారం.. ఏపీ శాసనసభ స్థానాలను 175 నుంచి 225కు, తెలంగాణ అసెంబ్లీ స్థానాలను 119 నుంచి 153కు పెంచాల్సి ఉంది. ఈ మేరకు అప్పటి మన్మోహన్ సింగ్ ప్రభుత్వం హామీ కూడా ఇచ్చింది. అయితే విభజన హామీలన్నీ గాలికి పోయాయి. ఈ క్రమంలో ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజన కమిషన్ విభజన చట్టాన్ని పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉన్నది. నియోజకవర్గాల పునర్విభజన సమగ్రంగా జరగాలంటే జనాభాతో పాటు అభివృద్ధి సూచికలు, ప్రాంతాల సరిహద్దులను కూడా తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలి. నియోజక వర్గాల పునర్విభజన చేస్తే అన్ని ప్రాంతాలు, వర్గాల అభిప్రాయాలు తీసుకుంటే మంచిది. అయితే జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయిస్తే తమకు అన్యాయం జరుగుతుందని దక్షిణాది రాష్ట్రాలు గగ్గోలు పెడుతు న్నాయి. 1973లో వివిధ రాష్ట్రాలకు ఏ నిష్పత్తి ప్రకారం సీట్లను కేటాయించారో ఆ విధంగానే ఇప్పుడు కూడా అలాంటి నియమాలు, నిబంధనలను పాటించాలని కోరుకుంటున్నాయి. ఒకవేళ లోక్‌సభ సీట్లు పెంచాల్సివచ్చినా అదే నిష్పత్తితో అన్ని రాష్ట్రాలకు సమంగా వర్తింప చేయాలని కూడా అంటున్నాయి. జనగణన పూర్తయిన వెంటనే నియోజకవర్గాల పునర్విభజన పక్రియను చేపట్టాలి. లోక్‌సభ, శాసనసభల సీట్లకు సంబంధించి గ్రామీణ, నగర ప్రాంతాలను దృష్టిలో పెట్టుకోవాలి. నియోజకవర్గాల పునర్విభజన జరిగి, అందరికీ సమాన ప్రాతినిధ్యం కల్పించాలని సూచిస్తున్నాయి. అందుకు అనుగుణంగా ఇప్పటి నుంచే కేంద్రంలోని మోదీ సర్కార్ జాతీయ, ప్రాంతీయ పార్టీలతో సమాలోచనలు జరిపి వారి అభిప్రాయాలు కూడా తీసుకుంటే మంచిది. 1951 జనగణన లెక్కల ఆధారంగా మొదటిసారి డీలిమిటేషన్ పక్రియ జరిగింది. దేశంలో ఎన్నికల వ్యవస్థకు స్పష్టమైన రూపం తీసుకొచ్చేందుకుగాను మొదటి విడత కసరత్తు జరిగింది. ఆ తర్వాత 1961 జనగణన లెక్కల ఆధారంగా రెండోసారి డీలిమిటేషన్ పక్రియ జరిగింది. తద్వారా స్వాతంత్ర్యానంతరం మొదటి దశాబ్దంలో పెరిగిన జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాలకు మరింత కచ్చితమైన రూపం తీసుకొచ్చారు. రెండో విడత నియోజకవర్గాల పునర్విభజన ద్వారా లోక్‌సభ స్థానాలను 494 నుంచి 522కు పెంచారు. అలాగే దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల శాసనసభల స్థానాలను 3,771గా నిర్ణయించారు. ఆ తర్వాత 1971 జనగణన ఆధారంగా 1973లో మూడో విడత నియోజకవర్గాల పునర్విభజన చేపట్టారు. ఈసారి లోక్‌సభ స్థానాలను 522 నుంచి 543కి పెంచి, అసెంబ్లీల స్థానాలను 3771 నుంచి 3,997గా ఖరారు చేశారు. అంతేకాకుండా 2001 వరకు లోక్‌సభ స్థానాలను యథాతథంగా ఉంచాలని 42వ రాజ్యాంగ సవరణ ద్వారా చేశారు. మళ్లీ మూడు దశాబ్దాల తర్వాత 2001 జనాభా లెక్కల ఆధారంగా 2002 డీలిమిటేషన్ చట్టాన్ని తీసుకొచ్చారు. కానీ, లోక్‌సభ స్థానాల సరిహద్దులను మాత్రమే మార్చి, సీట్ల సంఖ్యను మాత్రం యథాతథంగా కొనసాగించారు. అంతేకాదు, 2026 వరకు డీలిమిటేషన్ పక్రియ చేపట్టకూడదని కూడా నిర్ణయించారు. కొత్త రాష్ట్రాలు ఏర్పడినందున అసెంబ్లీ స్థానాలను మాత్రం 4,123కి పెంచారు. అలాగే 1971 జనగణన ఆధారంగా చేపట్టిన పునర్విభజనతో నిర్ణయించిన లోక్‌సభ సీట్ల సంఖ్య 2026 తర్వాత మొదటిసారి జరిగే జనగణన వరకు యథాతథంగా ఉండాలని 84వ రాజ్యాంగ సవరణ ద్వారా నిర్ణయించారు. ఇప్పుడు జనాభా ఆధారంగా లోక్‌సభ సీట్లు పెంచితే దక్షిణాది రాష్ట్రాల్లో తక్కువ సంఖ్యలో, ఉత్తరాది రాష్ట్రాల్లో ఎక్కువ సంఖ్యలో సీట్లు పెరిగే అవకాశం ఉన్నది. 2026లో జరిగే నియోజకవర్గాల పునర్విభజనలో ఈ అంశం వివాదాస్పదంగా మారే సూచనలూ కన్పిస్తున్నాయి. ఇప్పటికే దక్షిణాది రాష్ట్రాలకు చెందిన అనేక మంది రాజకీయ నాయకులు ఈ అంశంపై గళమెత్తుతున్నారు. 1973లో జరిగిన పునర్విభజన తరహాలోనే రాష్ట్రాలకు లోక్‌సభ సీట్ల సంఖ్యను కేటాయించాలని వారు వాదిస్తున్నారు.

# సినీ, నిజజీవితంలో వారి పాత్ర మరువలేను

### మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన చిరు


హైదరాబాద్ : మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని చిరంజీవి తన సినీ జీవితంలో భాస్గవాములుగా ఉన్న హీరోయిన్‌లకు, నిజజీవితంలో అసలు హీరోయిన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మెగా ఉమెన్స్ పేరుతో స్పెషల్ ఇంటర్వ్యూ విడుదలైంది. అమ్మ అంజనాదేవి, సోదరీమణులు, సోదరుడు నాగబాబుతో చిరంజీవి ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. తన జీవితానికి సంబంధించి ఎన్నో విశేషాలు పంచుకున్నారు. చిన్నతనం నుంచి మా తల్లిదండ్రులు మాకు స్వేచ్ఛను ఇచ్చారు. సినిమాల్లోకి వెళ్తానంటే కాస్త భయపడినప్పటికీ కాదని మాత్రం చెప్పలేదు. వాళ్లు ఇచ్చిన స్వేచ్ఛ వల్లే మరింత బాధ్యతాయుతంగా ముందుకుసాగాను. షూటింగ్స్‌లో అలసిపోయి వచ్చినప్పుడు నాన్న నాకెంతో సపోర్ట్‌గా ఉండేవారు. అమ్మలా నన్ను చేరదీసేవారు. 'గూండా' షూటింగ్ సమయంలో ట్రైన్ సీక్వెన్స్ చేస్తున్నప్పుడు నాన్న అక్కడే ఉన్నారు. షూట్ పూర్తికాగానే నాపై కోప్పడ్డారు. 'ఎందుకు ఇలాంటివి అన్నీ చేస్తుంటావ్' అని కేకలు వేశారు. మరేం ఫర్వాలేదని నేను నచ్చజెప్పినప్పటికీ.. 'రేపు నీకొక కొడుకు పుట్టి.. వాడు ఇలాంటివి చేస్తుంటే నా భయం ఏమిటో నీకు తెలుస్తుంది' అనేవారు. 'మగధీర' షూట్‌లో గుర్రంపై నుంచి చరణ్ పడిపోయాడు అని విన్నప్పుడు.. ఆ రోజుల్లో నాన్న నా విషయంలో ఏవిధంగా ఫీలయ్యారో మొదటిసారి నాకు చరణ్ విషయంలో అలాంటి కంగారు వచ్చింది. ఆ సినిమా చిత్రీకరణ సమయంలో పీటర్ హెయిన్స్ ఒక స్టంట్ చేస్తూ కిందపడిపోతే ఏడెనిమిది నెలల పాటు ఆస్పత్రిలోనే ఉన్నాడు. చరణ్‌కు ఏమవుతుందోనని నేనెంతో భయపడ్డాను. తన సినీ జీవితంలో ఎందరో హీరోయిన్ల కారణంగా తన పాత్రలకు ప్రతిభ వచ్చిందన్నారు. వారికి తాను కృతజ్ఞుడనని, వారికి ప్రత్యేకంగా విమెన్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.



# జనగణనతో తేలనున్న అసలు జనాభా

### జనాభా ప్రాతిపదికన ప్రణాళికలు అవసరం


న్యూఢిల్లీ : మన దేశంలో చివరిసారిగా 2011లో జనగణన జరిగింది. మళ్లీ 2021లో జనగణన జరగాల్సి ఉండగా, కరోనా కారణంగా వాయిదా పడింది. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం నిర్ణయం ప్రకారం 2025 మొదటి త్రైమాసికంలో జనగణన ప్రారంభం కానున్నది. అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతికత, డిజిటల్ గవర్నెన్స్ వల్ల ఏడాదిలోగా పక్రియ సమర్థవంతంగా పూర్తవుతుందని కేంద్ర ప్రభుత్వ వర్గాలు చెప్తున్నాయి. సకాలంలో జనగణన పూర్తయితే దేశంలో జనాభా సంఖ్య తేలనుంది. అందులో స్త్రీపురుష జనాభా వివరాలు వస్తాయి. దీని ఆధారంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాల్సి ఉంటుంది. దీంతోపాటే నియోజకవర్గాల పునర్విభజనకు కూడా మార్గం సుగమం అవుతుందని రాజకీయ పార్టీల ఆశగా ఉంది. ఎలాగూ జనగణన తప్పదు కనుక అనేక కీలక అంశాలపైనా శాశ్వత నిర్ణయాలు తీసుకోవాల్సిన అసవరం ఉంది. దేశం ఎదుర్కొంటున్న సవాళ్లను దృష్టిలో పెట్టుకుని అవసరమైన మేరకు రాజ్యాంగ సవరణలను ఆమోదించుకోవాలి. ఒకేదేశం ఒకేచట్టం ఇందులో ప్రధాన మైనది. జనాభా నియంత్రణ కూడా అంతే ప్రధానమైనది. వనరులు తగ్గిపోతున్న క్రమంలో జనాభా నియంత్రణ లేకుండా సాగితే దేశంలో అరాచకం ప్రబలే ఆస్కారం ఉంది. దీనిని గమనించి కేంద్రం చర్యలు తీసుకుంటే మంచిది. అలాగే కాంగ్రెస్ పార్టీ కులగణనతో దేశంలో విభజన రాజకీయాలు చేస్తోంది. దీనిపైనా స్పష్టత రావాల్సి ఉంది. కులాలను పక్కన పెట్టేలా కఠిన రాజ్యాంగ చర్యలకు ఉపక్ర మించాలి. కులాల పేరుతో దేశాన్ని చీల్చే ప్రక్రియ సరైనది కాదు. ఆధునిక సమాజంలో ఇంకా కులాలను పట్టుకుని వేళ్లాడడం కూడా అంతమంచిది కాదు. ప్రజల్లో ఆడా,మగా, ఉన్నవారు, లేని వారు అన్న విభజన రేఖలు మాత్రమే ఉండాలి. వాటి ఆధారంగానే అన్ని రకాల ప్రయోజనాలు, కార్యక్రమాలు అమలు కావాలి. మొత్తంగా పదేళ్లుగా ఈ అంశాలపై ఊరిస్తూ వచ్చిన మోడీ ఇప్పటికైనా కఠిన నిర్ణయాలతో ముందుకు సాగితేనే దేశంలో అలజడి లేకుండా ప్రశాంతంగా సాగగలదు. జనాభ నియంత్రణ కేవలం హిందువులకే అన్న పద్దతిలో సాగడం మంచిపద్దతి కాదు. ఇకపోతే జమిలి ఎన్నికలకు ముందే జనాభా గణన చేపట్టాలి. దేశంలో ఆరోవేలుగా ఉన్న గవర్నర్ వ్యవస్థలను రద్దు చేయాలి. పంచాయితీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయాలి. ఎంపిటిసిలు, జడ్పీటీసీల వ్యవస్థలను ఎత్తేయాలి. పంచాయితీలకే గ్రామాల అభివృద్ధి బాధ్యతను చట్టబద్దంగా అప్పగించాలి. కేంద్రం నిధులు విడుదల చేస్తున్నా..అవి సక్రమంగా వినయోగించడం లేదు. దీంతో గ్రామాలు ఏమాత్రం అభివృద్ధి చెందకుండా వట్టి పోతున్నాయి. ఇకపోతే వచ్చే ఏడాది జనగణన పక్రియను చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో పలు అంశాలు తెరపైకి వస్తున్నాయి. అందు లో ఒకటి మహిళా రిజర్వేషన్ చట్టం కాగా, రెండోది లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన అంశం. వీటిపై స్పష్ట రావాల్సి ఉంది. ఈ పార్లమెంట్ సమావేశాల్లో వీటిపై చర్చకు బిజెపి సిద్దంగా ఉందా లేదా అన్నది ముఖ్యం.



# హోలీరోజే తొలి చంద్రగ్రహణం

### భారత్‌పై ప్రభావం లేదంటున్న పండితులు

తిరుమల : ఈ ఏడాది తొలి చంద్రగ్రహణం హోలీ రోజు ఏర్పడుతుంది. జ్యోతిష్యం ప్రకారం ఈ గ్రహణం ప్రభావం భారతదేశంపై ఏమాత్రం ఉండదని జ్యోతిష్యులు అంటున్నారు.. 2025లో తొలిసారి మార్చి14న హోలీ పండుగ రోజే సంపూర్ణ చంద్ర గ్రహణం ఏర్పడుతుంది. భారత కాలమానం ప్రకారం ఈ చంద్రగ్రహణం అనేది ఉదయం 9 గంటల 27 నిమిషాలకు ప్రారంభమై, ఉదయం 11 గంటల 56 నిమిషాలకు సంపూర్ణ చంద్రగ్రహణం ఏర్పడుతుంది. మధ్యాహ్నం 3:29 వరకు ఈ గ్రహణం ఉంటుంది. అయితే చాలా మందిలో హోలీ పండుగ రోజే చంద్రగ్రహణం ఏర్పడుతుండటంతో పండగ జరుపుకోవడంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కానీ, భారత దేశంపై ఈ చంద్రగ్రహణ ప్రభావం ఉండదంటున్నారు పండితులు. గ్రహణం పగటి సమయంలో ఏర్పడుతుండటంతో, దీని ప్రభావం భారతదేశంపై ఏమాత్రం ఉండదంటున్నారు. ఇది ఎక్కువగా ఉత్తర అమెరికా, పశ్చిమ ఆఫ్రికాలో కనిపిస్తుంది. కనుక ఎలాంటి ఇబ్బందులు లేకుండా మార్చి 13న హోలికా దహనం, మార్చి 14న హోలీ పండుగను జరుపుకోవచ్చని సూచిస్తున్నారు. అంతే కాకుండా గ్రహణం ప్రభావం మన దేశంపై ఉండకపోవడం వలన మేషం నుంచి మీన రాశి వరకు ఏ రాశి వారైనా సరే.. వారిపై ఎలాంటి ప్రభావం ఉండని కొందరు పండితులు చెబుతున్నారు.



ఆధ్యాత్మికం

# నిరుపేద దివ్యాంగుడికి మూడు చక్రాల బండిని అందించిన విద్యుత్ ఉద్యోగులు



**జమ్మికుంట మార్చి 8 (ది క్రైమ్ న్యూస్):** విద్యుత్ ఉద్యోగులు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి హనుమకొండ జిల్లా బీమదేవరపల్లి మండలం కొప్పుర్ గ్రామ నివాసి నిరుపేద దివ్యాంగుడు 45 సంవత్సరాల వయస్సు ఉన్న యువకుడు శరీరక బలహీనతతో నడువలేని స్థితిలో ఉన్న మైస రాజబాబు కు మూడు చక్రాల బండితో పాటు ఆర్థిక సహాయం కూడ అందించారు. సామాజిక భాద్యతతో తన వృత్తిని నిర్వహిస్తున్న జనం సాక్షి రిపోర్టర్ నల్గొండ నాగరాజు ను , విద్యుత్ ఉద్యోగుల నుండి వనరులను క్రోడికరించి మూడు చక్రాల బండిని అందించడంలో కీలక పాత్ర వహించిన లిబాకీ సతీష్ ఏ ఎల్ ఎ ను కొప్పురు గ్రామస్తులు మరియు విద్యుత్ ఉద్యోగులు అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగులు మాడుగుల ఆనందం-లైన్ ఇన్స్పెక్టర్, పుల్లూరి సంపత్ కుమార్-లైన్ మ్యాన్, బాకీ సతీష్- అసిస్టెంట్ లైన్ మ్యాన్, కర్రోళ్ల సత్యం-అకౌంట్స్ ఆఫీసర్, ఎమ్మార్పీఎస్ నాయకులు అంబాల చక్రపాణి, గ్రామస్తులు కొమ్ముల రవి, కొమ్ముల సుదర్శన్, కొమ్ముల ప్రసాద్, కొమ్ముల శీను, తూముల రణధీర్ మరియు రాజబాబు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఆదర్శలో పాఠశాలలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**భూపాలపల్లి/ కాటారం/మార్చి-8:(ది క్రైమ్ న్యూస్):** కాటారం మండలకేంద్రంలోని ఆదర్శ ప్రైవేట్ పాఠశాలలో శనివారం మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా జరిపారు. ఈకార్యక్రమానికి డిఎస్పీ దంపతులు ముఖ్య ఆతిథిగా హాజరయ్యారు. డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించి తమ ప్రత్యేకతను చాటాలని అన్నారు. మహిళలు ఆత్మస్థర్యంతో ముందుకెళ్లి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని, నేటి బాలికలు చైతన్యంతో ఆలోచించి చదువుకోని రానిస్తే మహిళ అభ్యున్నతి సాధ్యమవుతుందన్నారు. ఆదర్శ పాఠశాలలో చదివి వివిధ రంగాల్లో ఉద్యోగాలు పొందిన మహిళలను శాలువాలు, జ్ఞాపికలతో సన్మానించారు.అనంతరం మహిళలకు పలు అంశాల్లో పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. అందరితో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. మహిళా శక్తిని చాటేలా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆదర్శ హైస్కూల్ అధినేత జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**- కమాన్ పూర్ ఎస్సై రవళి**




**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 08:** మహిళలు అని రంగాల్లో రాణించాలి అని కమాన్ పూర్ ఎస్సై రవళిఅన్నారు. ఈ మేరకు శనివారం కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఆదర్శనగర్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కమాన్ పూర్ ఎస్సై రవళి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.మహిళా కానిస్టేబుల్ శ్రీలత, జాహ్నవి ,సంగీతల,ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని నేడు రాజకీయాల్లో రాణిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో ముందుండాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ ఫౌండేషర్ మోటివేటర్ భాగ్యలక్ష్మి, తోపాటు వైద్య సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది, ఐకెపి, అంగన్వాడి,వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్, సభ్యులు అనవేనా లక్ష్మీరాజం, జబ్బర్ ఖాన్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్ ):** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని శనివారం రోజున అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శంభునిపల్లి గ్రామపంచాయతీలో నిర్వహించిన గ్రామసభలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె.బాబు హాజరు అవడం జరిగింది. ఈ సందర్భముగా ఎంపీడీవో గుండె బాబు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించి, స్వయం ప్రతిపత్తి కలిగి ఉండే విధంగా చూసుకోవాలని, విద్యా, వైద్యము, ఉద్యోగం ఇలా పలు రంగాలలో మహిళలు పురుషులకంటే ఉన్నత స్థాయిలో ఉన్నారని తెలియజేశారు. ప్రభుత్వము కూడా మహిళా సంఘాలను బలోపేతం చేసి మహిళల అభివృద్ధికి పాటుపడుతుందని మహిళలందరినీ కోటీశ్వరులుగా చేయుటకు ప్రభుత్వము కంకణం కట్టుకుందని ఈ సందర్భంగా ఎంపీడీవో గుండె బాబు అన్నారు. కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి తౌటం ఝాన్సీ రాణి-రవీందర్ ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులతో, మహిళా ఉద్యోగుల సమక్షంలో కేక్ కట్ చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ ఉత్సవాలను బ్రహ్మాండంగా నిర్వహించరు. ఈకార్యక్రమంలో ప్రోగ్రాం కన్సల్టెంట్ రాజేంద్ర, పంచాయతీ కార్యదర్శి వినీల్ రెడ్డి, మహిళాఉద్యోగులు, గ్రామైక్య సంఘ సభ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**ధర్మపురి, మార్చి 8, (ది క్రైమ్ న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ధర్మపురి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణ మహిళ అధ్యక్షురాలు వేముల నాగలక్ష్మి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా రాష్ట్ర జనరల్ సెక్రెటరీ తాటిపర్తి శోభారాణి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయ లక్ష్మీ, లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధర్మపురి మండలానికి చెందిన పవర్ లిఫ్టింగ్లో అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చిన విరించి స్వప్నికను మరియు మహిళా కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త సింగం పద్మ ని, రైతు మహిళా మాడిశెట్టి అమ్మాయి ని సన్మానించి వారికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆశెట్టి మమత, ధర్మపురి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుముల లావణ్య, వెల్కటూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గోపిక, పెగడపల్లి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయలక్ష్మి, ధర్మపురి నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు మంజుల, మరియు స్థానిక మాజీ కౌన్సిలర్లు సంగనమట్ల సంతోషి, గరిగే అరుణ, జక్కు పద్మ, మరియు ఇతర కాంగ్రెస్ పార్టీ మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

**- సిపిఐ జిల్లా నాయకులు గౌతమ్ గోవర్ధన్ డిమాండ్**

**యైటింక్లయిన్ కాలని. (ది క్రైమ్ న్యూస్):** ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (సిపిఐ) జిల్లా నాయకులు గౌతం గోవర్ధన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ఏఐటియుసి కార్యాలయంలో, పార్టీ కమాన్ పూర్ మండల కన్వీనర్ కందుకూరి రాజరత్నం అధ్యక్షతన జరిగిన మండల పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. గత పదిహేను నెలల క్రితం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇచ్చిన ఆరు గ్యారెంటీ లతో పాటు, 420 వివిధ పథకాలను అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చారని, కాని నేటికీ ఇంకా పూర్తి స్థాయిలో ఇచ్చిన హామీలు అమలు కావడం లేదని ఆరోపించారు. ఇక ఆరు గ్యారెంటీ లలో మహిళలకు ఉచిత బస్ ప్రయాణం తప్ప, ఆసరా పెన్షన్ ల పెంపుదల, గ్యాస్ సిలిండర్ సబ్సిడీ, విద్యుత్ సబ్సిడీ పూర్తిస్థాయిలో ం అమలు కావడం లేదన్నారు. మహిళందరికి ప్రతి నెలా 2500 రూపాయలు ఇస్తామని, అది ఇంత వరకు అమలు కావడం లేదని, మండలం పరిధిలో సాగునీరు సరఫరా లేక రైతుల పంటలు ఎండి పోతున్నాయని ఆరోపించారు. ఇప్పటికైనా యైటింక్లయిన్ కాలనీ పట్టణ ప్రాంత ప్రజలకు, మండలం పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలకు త్రాగునీరు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలంటూ ఆయన డిమాండ్ చేశారు. కమాన్ పూర్ మండల పరిధిలో ఉన్న ప్రజలకు సంభందించిన సమస్యల పరిష్కారం కోరకు మండల కేంద్రంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇక సిపిఐ పార్టీ శత వార్షికోత్సవాల సందర్భంగా పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేస్తామని ఆయన తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో పార్టీ నాయకులు ఎల్. ప్రకాష్, బుర్ర, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.




# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

**• సింగరేణి సంస్థ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ సతీమణి కొప్పుల విజయలక్ష్మి-వెంకటేశ్వర్లు**



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 08:** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సింగరేణి సంస్థ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ సతీమణి విజయలక్ష్మి వెంకటేశ్వర్లు అన్నారు.రామగుండం-త్రీ ఏరియాలోని సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం స్థానిక కమ్యూనిటీ హాలు నందు నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన కొప్పుల విజయలక్ష్మి-వెంకటేశ్వర్లు, విశిష్ట అతిథులుగా హాజరైన సేవా అధ్యక్షురాలు నరేంద్ర అలివేణి సుధాకర రావు, వెంకటలక్ష్మి నాగేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన గావించి వేడుకలను ఘనంగా ప్రారంభించారు. అనంతరం కేక్ ను కట్ చేసి అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, వారిని ఆదర్శంగా తీసుకుని మన పిల్లలను కూడా ప్రోత్సహించాలని సూచించారు. మహిళతోనే మానవ మనుగడ అని, మహిళ సహకారం లేకపోతే ప్రగతి శూన్యం అన్నారు. భార్యగా కుటుంబ బాధ్యతలను నిర్వహిస్తూనే, ఉద్యోగినిగా సేవలందిస్తున్న మహిళలను అభినందించారు. మహిళలు అన్ని రంగాల్లో ధైర్యంతో, చాకచక్యంతో ముందుకెళ్లాలని కోరారు. సింగరేణి సంస్థ మహిళా సాధికారత కోసం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువత కోసం నిర్వహిస్తున్న టైలరింగ్, మగ్గం వర్క్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్ లాంటి నైపుణాభివృద్ధి శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవాలని అన్నారు. తదుపరి నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో సేవా సభ్యులు, సింగరేణి ఉద్యోగుల కుటుంబ మహిళలు జానపద, సినీ గీతాలతో చేసిన నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం వివిధ ఆటల పోటీలు, క్విజ్ పోటీలలో గెలుపొందిన మహిళలకు బహుమతి ప్రధానం చేశారు. అలాగే వివిధ విభాగాల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులను సన్మానించారు. ఇట్టి వేడుకలకు రామగుండం-త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు హాజరై మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డిప్యూటి పర్సనల్ మేనేజర్లు గుర్రం శ్రీహరి, వి.సునీల్ ప్రసాద్, కోఆర్డినేటింగ్ ఆఫీసర్ పి.రాజేశం, సంక్షేమాధికారి ప్రీతి, సేవా కార్యదర్శి కె.మల్లేశ్వరి, సంయుక్త కార్యదర్శి ఆర్.ఉమాదేవి, సేవా కోఆర్డినేటర్ కె.సుధాకర్, మహిళా ఉద్యోగులు, సేవా సభ్యులు, లేడీస్ క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజిమర్గమే రాజమర్గం: జడ్జి శ్యాం ప్రసాద్



**ధర్మపురి, మార్చి 8, (ది క్రైమ్ న్యూస్):** రాజిమార్గమే రాజమార్గం అని ధర్మపురి కోర్టు న్యాయమూర్తి శ్యాంప్రసాద్ అన్నారు. జాతీయ లోక్ అదాలత్ పురస్కరించుకొని ధర్మపురి కోర్టులో శనివారం కక్షిదరులు రాజిపడి 222 కేసులు పరిష్కారం అయ్యాయి. ఈ కార్యక్రమంలో సీఐ రాం నర్సింహారెడ్డి, ధర్మపురి, బగ్గారం, వెల్గటూర్, ఎస్ ఐలు, ఉదయ్ కుమార్, శ్రీధర్ రెడ్డి, ఉమ సాగర్, ధర్మపురి బార్ అసోసియేషన్ అధ్యక్షులు రౌతు రాజేష్, అధ్యక్షులు గడ్డం సత్యనారాయణ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ రామడుగు రాజేష్, కోశాధికారి జాజాల రమేష్, న్యాయవాదులు ఇమ్మడి శ్రీనివాస్, సుంకే రాజు, కలమడుగు కీర్తి, పుల్లూరి సాయి శ్రీ రమ్య, కోర్టు సిబ్బంది పోలీసులు పాల్గొన్నారు.

## పుచ్చగింజల్ని వృద్ధాగా పారేస్తున్నారా?

వేసవిలో పుచ్చకాయలు పుష్కలంగా అందుబాటులో ఉంటాయి. రుచితోపాటు వేసవి తాపాన్ని నివారించడంలో పుచ్చకాయలు ఉపయోగపడతాయి. అయితే పుచ్చ కాయ విత్తనాలు వృద్ధాగా పారేస్తున్నారా? ఇకపై అలా చేయకండి. ఎందుకంటే పుచ్చకాయ మాదిరిగానే దాని గింజల్లో కూడా ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. పుచ్చకాయ గింజలను బయటకు తీసి నీటితో బాగా శుభ్రం చేయాలి. తర్వాత వీటిని పొట్టు తీసి ఎండలో బాగా ఆరబెట్టాలి. ఒలిచిన పుచ్చకాయ గింజలు కూడా మార్కెట్లో దొరుకుతాయి. జర్నల్ ఆఫ్ ఫార్మాకోగ్నోసి అండ్ ఫైటోకెమిస్ట్రీలో ప్రచురించబడిన పరిశోధన ప్రకారం.. పుచ్చకాయ విత్తనాలను (క్షయవ్యాధి) చికిత్సలో ఉపయోగిస్తారు. ఊపిరితిత్తులలో బ్యాక్టీరియా చేరడం వల్ల దగ్గు సంభవిస్తుంది. మీకు కూడా దగ్గు ఉంటే ఈ గింజలు తీసుకోవచ్చు. మధుమేహ వ్యాధిగ్రస్తులకు కూడా పుచ్చ విత్తనాలు ఎంతో మేలు చేస్తాయి. పుచ్చకాయ గింజలు మూత్రపిండాలను ఆరోగ్యంగా ఉంచడంలోనూ సహాయపడతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. కిడ్నీలలో ఏర్పడే రాళ్లను నియంత్రిస్తుంది. మూత్రపిండాలపై ఒత్తిడిని నివారిస్తుంది. పుచ్చకాయ గింజల్లో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది నరాల, కండరాల సంకోచంలో సహాయపడుతుంది. ఈ పండు గింజలు గుండెను ఆరోగ్యంగా ఉంచడానికి కూడా సహాయపడతాయి.

## డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ నవ క్రాంతి ఉత్పత్తిదారుల సంస్థ బీసీఐ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం





**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్ ):** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శ్రీ రాముల పల్లె రైతు సంఘం దగ్గర డబ్ల్యు డబ్ల్యు ఎఫ్ ఎఫ్ నవక్రాంతి రైతు ఉత్పత్తిదారుల ఓ బి సి ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మహిళా రైతులకు కూలీలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళా రైతులకు కూరగాయల విత్తనాలు / ( పి పి కిట్టు డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బీసీఐ ప్రాజెక్టు పియు రిస్కోపింగ్ క్షేత్ర సిబ్బంది కంచం అనిల్ మాట్లాడుతూ పత్తి పంటలో మహిళలకు మరియు కూలీల జీవనోపాదులు గురించి వివరిస్తూ మహిళలలకు అన్ని రంగాల్లో భాగస్వామ్యం మరియు గుర్తింపు కల్పించాలని మహిళలకు కావలసిన ఆహారంలో తీసుకోవాల్సిన పోషక విలువల గురించి వివరించరు, మహిళ రైతులు వ్యవసాయ పనులతో పాటు ఇతర జీవనోపాదుల పై దృష్టి సాధించాలి మరియు కూలీలు అదనపు ఆదాయం కొరకు వారికి కావలసిన జీవనోపాదల గురించి వివరించరు. నాణ్యమైన ప్రతి పంటను ఎలా పండించడంమరియు బాల కార్మికుల నిర్మూలన, బలవంతపు కూలి ఉండకూడదు మరియు కూలీలందరూ స్వేచ్ఛగా పని చేసుకుకోవాలని వారి హక్కులపై అవగాహన కల్పించడం జరిగింది రసాయన ఎరువులు తగ్గించి సేంద్రియ ఎరువులను మాత్రమే వాడాలని సూచనలు ఇవ్వడం జరిగింది, రసాయన పురుగు మందులు వాడకం వల్ల కలిగే నష్టాలు వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించడం జరిగింది. ఈ సమావేశంలో బీసీఐ ప్రాజెక్టు పి యు రెస్కోప్ క్షేత్ర సిబ్బంది కంచం అనిల్, రావుల రాకేష్,సతీష్ మరియు మహిళ రైతులు రైతులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు....

# జర్నలిస్టుల హక్కులకై కలిసి కట్టుగా పోరాడుదాం

**• మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మోత్కూరి శ్రీనివాస్**




**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 08:** జర్నలిస్టుల సమస్యలపై కలిసికట్టుగా పోరాటం చేద్దామని మంథని డివిజనల్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మోత్కూరి శ్రీనివాస్ అన్నారు. శనివారం మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ సమావేశం శనివారం మంథనిలో జరిగింది. సమావేశానికి డివిజన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మోతుకూరి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు.సమావేశంలో డివిజన్ ప్రెస్ క్లబ్ కార్యవర్గ కమిటీతో పాటు కమాన్ పూర్, ముత్తారం, రామగిరి, మంథని పాత్రికేయులు హాజరయ్యారు.ఈ సందర్భంగా డివిజన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మోత్కూరి శ్రీనివాస్ నాలుగు మండలాల సభ్యుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రెస్ క్లబ్ విధి విధానాలను వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ రాజకీయాలకు,కులాలకు, మతాలకు,వర్గాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల సమస్యలను వార్తలుగా మలిచి ప్రజల కోణం నుంచి అందిస్తుందని అన్నారు. అలాగే పాత్రికేయుల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తుందని అన్నారు. పాత్రికేయులపై అక్రమ కేసులు నమోదు చేస్తే వాటిని ఎత్తి వేసే వరకు న్యాయపోరాటం చేస్తుందని అన్నారు.పాత్రికేయులు విధి నిర్వహణలో ప్రమాదాలకు గురైతే వారికి,వారి కుటుంబాలకు ప్రెస్ క్లబ్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.పాత్రికేయ మిత్రులు నాణ్యమైన ఆలోచనత్మకమైన విశ్లేషణాత్మకమైన పరిశోధనాత్మకమైన వార్తలు అభిమానాన్ని చూరగొనాలని సూచించారు. పాత్రికేయ వృత్తిని గౌరవ ప్రధమైనదని దానికి భంగం కలగకుండా ప్రతి ఒక్కరు పని చేయాలని అన్నారు. పాత్రికేయులకు ప్రభుత్వం నుంచి దక్కాల్సిన హక్కులను సాధించుకొనుటకు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ కమిటీ ఉపాధ్యక్షులు జబ్బార్ ఖాన్, బొల్లవరం విజయనంద రావు,ప్రధాన కార్యదర్శి కొడారి మల్లేష్ యాదవ్,సహాయ కార్యదర్శి లు మాదరబోయిన కిషన్,మాటేటి కుమార్, కోశాధికారి గడిపల్లి అజయ్ కార్యవర్గ సభ్యులతో పాటు నాలుగు మండలాలకు చెందిన సుమారు 40 మంది సభ్యులు సమావేశంలో పాల్గొన్నారు.

# ఘనంగా అవోపా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం...

**- అవోపా అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తా...**
**- అధ్యక్షులు ఆకినపెల్లి శ్రీనివాస్...**




**జమ్మికుంట మార్చి 8 (ది క్రైమ్ న్యూస్):** ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్(అవొపా )జమ్మికుంట మండల శాఖ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం జమ్మికుంటలోని ఆవోపా భవనంలో అధ్యక్షులు ఆకినపెల్లి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిధులు కరీంనగర్ జిల్లా అవొపా ప్రధాన కార్యదర్శి అయితు ఈశ్వర్ ప్రసాద్ జమ్మికుంట మండల అవొపా ప్రధాన కార్యదర్శి కొండ్లె నగేష్ ఆర్థిక కార్యదర్శి మంచాల రాంబాబు అదనపు ప్రధాన కార్యదర్శి రావికంటి పవన్ కుమార్, ఉపాధ్యక్షులు గందె ప్రవీణ్, కుమార్ బచ్చు శివకుమార్, ఇతర కార్యవర్గ సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది.మండల ఆవోప ఉపాధ్యక్షులుగా ఎల్గూరి కృష్ణమూర్తి ఆకినపల్లి కాశీ విశ్వనాథం,గందె ప్రవీణ్ కుమార్, బచ్చు శివకుమార్,బీరవెల్లి వేణుమాధవ్ నూతనంగా ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో సంయుక్త కార్యదర్శిగా తాడిశెట్టి సురేష్ వ్యాంసాని రమేష్, చందా శివకుమార్, యాద శ్రీనివాస్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పుల్లూరి చంద్రశేఖర్ యాద చంద్రశేఖర్, కార్యవర్గ సభ్యులుగా గోలి సాంబశివుడు మాడురి జగదీశ్వర్ తదితరులు ప్రమాణ స్వీకారం చేసినారు ఇట్టి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో కరీంనగర్ జోన్ ట్రెజరర్ బచ్చు రమేష్, కరీంనగర్ జిల్లా ఆవోప బాధ్యులు అయిత సుధాకర్, రాష్ట్ర మాజీ బాధ్యులు రావి కంటి సురేందర్,ఆవోపా తక్షణ పూర్వ అధ్యక్షులు కె ఆర్ వి నరసయ్య, సీనియర్ సభ్యులు దేవా రామనాథం,ఆవోపా జిల్లా బాధ్యులు బాదం రమేష్ బాబు, బాదం సురేష్ బాబు, దేవునూరి సాంబయ్య , మండల మహిళా విభాగం ప్రతినిధి రావికంటి పద్మ, లెంకలపెల్లి శరత్ కుమార్,లీగల్ అడ్వైజర్ రావికంటి మధుబాబు, మీడియా కన్వీనర్ భూపతి సంతోష్, నూక సురేష్ బాబు ఆవోపా సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## పదోన్నతి పొందిన ఏజిఎంకు సన్మానం



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 08:-** సింగరేణి సంస్థ సెంటినరీ కాలనీలోని ఆర్జీ-త్రీ డివిజన్ ఓసీపీ-టు ప్రాజెక్ట్ ఆఫీసర్ చిట్టా వెంకట రమణకు ఏజిఎం గా పదోన్నతి పొందగా పలువురు శనివారం సన్మానించారు. గత రెండు రోజుల క్రితం ఆయనకు డీజీఎం నుండి పదోన్నతి లభించింది. ఈ కార్యక్రమంలో అస్సిటెంట్ మేనేజర్ కోల శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వనం రామచందర్ రావు, సీనియర్ ఓవర్ మెన్ బత్తుల రమేష్, సీనియర్ జర్నలిస్ట్ పీవీరావు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుల శ్రమదానం

**- రోడ్డు గుంతలను మట్టి తో నింపుతున్న బీఆర్ఎస్ నాయకులు**



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 08:-** కమాన్ పూర్ మండలకేంద్రం లోని ఎస్.బి.ఐ బ్యాంక్ నుండి జూలపల్లి శ్రీరాం నగర్ వరకు రోడ్డు పై గుంతలు ఏర్పడి, ప్రయాణికులకు, ప్రజలకు పడుతున్న ఇబ్బందులను చూసిన బీఆర్ఎస్ నాయకులు నేడు శనివారం జూలపల్లి నుండి కమాన్ పూర్ కు మట్టితో వెళ్తున్న ట్రాక్టర్లను ఆపి రోడ్డు గుంతలలో మట్టి నింపి ప్రయాణికులకు, వాహనాలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కమాన్ పూర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రమదానం చేశారు. శ్రమదానం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులను చూసిన ప్రజలు, ప్రయాణికులు, పలువురు అభినందించారు.ఈ సందర్భంగా బొమ్మగాని అనిల్ గౌడ్ మాట్లాడుతూ ప్రేమేలక్ష్యంగా, సేవే మార్గంగా తమ నాయకుడు మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆచరించి చూపిన బాటలోనే భాగంగా ఈ శ్రదానం చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మండల బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు బొమ్మగాని అనిల్, కమాన్ పూర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మిమల్లు, జూలపల్లి, సిద్ధిపల్లి మాజీ ఉపసర్పంచ్లు పోల్దాసరి సాయి కుమార్, జాబు సతీష్, నాయకులు నీలం శ్రీనివాస్,ఎలబోయినరాంమూర్తి,తోటరాజ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 08:** కమాన్ పూర్ మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మండలంలోని గుండారం జూలపల్లి పెంచికలపేట్ రొంపిగుంట నాగారం పేరా పల్లి, గొల్లపల్లి సిద్ది పల్లె గ్రామాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు ఆయా గ్రామపంచాయతీలో నిర్వహించారు. ఇందులో పారిశుధ్య కార్మికులను, అంగన్వాడి కార్యకర్తలను, ఆశా వర్కర్లను, ఐకేపీ మహిళలను, శాఖలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులను శాలువాతో సత్కరించారు. ఆయా గ్రామాల్లోని గ్రామ కార్యదర్శిలు బచ్చుల ప్రసాద్, రాజ్ కుమార్, అంబటి శంకర్, అమీనా భాను, జంజర్ల అమల, మొల్మూరి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూ అంతర్ క్రికెట్ పోటీలు హెూరాహెూరీ



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 08:-** మంథని (సెటినరీ కాలనీ) రామగిరి మండలం పన్నూరు పరిధిలో గల మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న బి జోన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో లీగ్ పోటీలు హెూరాహెూరీగా సాగుతున్నాయి. శనివారం జరిగిన మూడు మ్యాచ్లు ఉత్కంఠభరితంగా జరిగాయి. మూడు మ్యాచ్లో రెండు మ్యాచ్లు గెలిచిన వరంగలకు చెందిన వాగ్దేవి (అటానమస్) ఇంజనీరింగ్ కళాశాల సెమి ఫైనల్కు చేరుకుంది. ఉదయం జరిగిన మొదటి మ్యాచ్లో వరంగల్కు చెందిన వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల జట్టు బిట్స్ కళాశాలను 28 పరుగుల తేడాతో ఓడించింది. మొదట బ్యాటింగ్ చేసిన వాగ్దేవి 119 పరుగులు చేసింది. బన్నీ 42. కె తరుణ్ 25 పరుగులు చేయగా ఆర్కి 3 వికెట్లు తీశారు. అనంతరం బిట్స్ జట్టు 91 పరుగులు చేసి ఓటమి పాలయింది. మణికంఠ 29 పరుగులు చేయగా అఖిల్ 5, తరుణ్ 3 వికెట్లు తీశారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్గా అఖిల్ ఎంపికయ్యారు. రెండవ మ్యాచ్లో బిట్స్ ఇంజనీరింగ్ కళాశాల కరీంనగర్కు చెందిన శ్రీచైతన్య కళాశాలను 5 వికెట్ల తేడాతో ఓడించింది. శ్రీచైతన్య 85 పరుగులు చేసింది. వంశీకృష్ణ 25 పరుగులు చేయగా మణికంఠ 3, శివ 2 వికెట్లు తీశారు. బిట్స్ 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేధించింది. ఆర్కి 35, లల్లూ పటేల్ 33 పరుగులు చేయగా సాయిరామ్ 3 వికెట్లు తీశారు. మ్యాయన్ ఆఫ్ ది మ్యాచ్గా మణికంఠ దక్కించుకున్నారు. సాయంత్రం వాగ్దేవి కళాశాల శ్రీచైతన్య కళాశాలను 5 వికెట్ల తేడాతో ఓడించింది. శ్రీచైతన్య 133 పరుగులు చేసి అలౌట్ అయింది. వసంత్ యాదవ్ 33, ప్రేమ్సాయి యాదవ్ 48 పరుగులు చేయగా కనకం తరుణ్ 4, వినయ్ 3 వికెట్లు తీశారు. వాగ్దేవి కళాశాల 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. నజీర్ అహ్మద్ 37, ఎండి మామూన్ 29, రెమో 23 పరుగులు చేయగా ప్రేమ్సాయియాదవ్ రెండు వికెట్లు తీశారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ను ఆల్రౌండర్ వినయ్కు దక్కింది. బహుమతి ప్రధానోత్సవానికి సింగరేణి సంస్థ ఏరియా వర్క్షాప్ ఎజిఎం ఎర్రన్న ముఖ్యఅతిధిగా విచ్చేసి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వర్క్షాప్ ఇంజనీర్లు ఈశ్వర్రెడ్డి, సంజీవ్, పిడి పింగిళి కృష్ణారెడ్డి, క్రీడాకారులు పాల్గోన్నారు.

## ధర్మపురి బ్రహ్మోత్సవాలకు మంత్రులను ఆహ్వానించిన ఇఓ శ్రీనివాస్





**ధర్మపురి, మార్చి 8, (ది క్రైమ్ న్యూస్):** ధర్మపురి బ్రహ్మోత్సవాలకు హైదరాబాద్ లోని వివిధ శాఖల మంత్రులను కలిసిన ఇఓ శ్రీనివాస్ శనివారం వారికి ఆహ్వానం అందించారు. జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనవలసినదిగా కోరుతూ హైదరాబాదు లోని తమ నివాసంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండ సురేఖ కి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లకి ఆహ్వానం తో పాటు స్వామి వారి శేష వస్త్ర ప్రసాదంను దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ అందజేసినారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్య నిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం..



**జమ్మికుంట మార్చి 8 (ది క్రైమ్ న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆల్ ఇండియా రైల్వే రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ జమ్మికుంట బ్రాంచ్ నందు బ్రాంచ్ చైర్మన్ డి. రాజేశ్వర్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మహిళలకు మహిళా సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి అభివృద్ధిని ఆకాంక్షిస్తూ రాబోయే కాలంలో స్త్రీలందరూ అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని జ్ఞానవంతులు కావాలని సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా కే రాధమ్మ టి లక్ష్మి జీడి కొమరమ్మ పోచమ్మ రాధమ్మ లను పూలమాలలతో సత్కరించారు. ఈ సమావేశానికి పెరగా చంద్రయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ లు విద్యాసాగర్, ఖాదర్ ఖాన్, సీనియర్ నాయకులు టి వెంకటస్వామి, మొయినుద్దీన్, బి సమ్మయ్య కాజా మొయినుద్దీన్, పరశురాములు ఎస్ రాజయ్య, ఎస్ పోశయ్య సోమయ్య మహిళా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## మంత్రి కొండ సురేఖను కలిసిన ప్రణవ్..

**- హుజురాబాద్ లోని దేవాలయాల సమస్యలపై వినతి పత్రం అందజేత..**
**- త్వరలోనే ఇళ్ళందకుంట ఆలయ కమిటీ ఏర్పాటు**
**- రాములోరి కళ్యాణానికి ఘనంగా ఏర్పాట్లు**



**హుజురాబాద్ మార్చి 8 (ది క్రైమ్ న్యూస్):** హుజురాబాద్ నియోజకవర్గంలో ఉన్న దేవాలయల అర్చకుల సమస్యలపై దేవాదాయ,ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖను శనివారం నాడు హైదరాబాద్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.ఈ సందర్భంగా అపర భద్రాద్రిగా పేరొందిన ఇళ్ళందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థాన కమిటీ త్వరలోనే ఏర్పాటు చేసి,బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అన్ని ఏర్పాట్లు చేసి ఘనంగా నిర్వహిస్తామని మంత్రికి తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తుందని,దాంట్లో భాగంగా హుజురాబాద్ నియోజకవర్గ దేవాలయాల సమస్యలు పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు ప్రణవ్ తెలిపారు.

## ఏకశిలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**హుజురాబాద్ మార్చి 8 (ది క్రైమ్ న్యూస్):** తుమ్మనపల్లి గ్రామ శివారులోని ఏకశిల సి బి ఎస్ ఇ పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏకశిలా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ప్రతి పురుషుడి విజయం వెనకాల మహిళ ఉంటుందని మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, మహిళలు సాధించలేనిది ఏదీ లేదని, రాణి రుద్రమదేవి ఝాన్సీ లక్ష్మీబాయి సమ్మక్క సారక్కల వీరత్వాన్ని కలిగి ఉండాలని, మదర్ తెరిస్సా లాగా శాంత స్వభావం కలిగి ఉండాలని పాఠశాలలోని ఉపాధ్యాయురాల్లకు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఉపాధ్యాయునిలు "మగువ " పాటకు చేసిన నృత్యం చూపరులను ఎంతో ఆకట్టుకొని ఆలోచింపచేసాయి. ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం చేశారు. విద్యార్థులు నృత్యాలను చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ చిదురాల దినేష్ రెడ్డి , వైస్ ప్రిన్సిపాల్ దూడలనరేష్,స్టాఫ్ఇంచార్జ్శరత్‌బాబుఉపాధ్యాయబృందంమరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజీమార్గమే రాజమార్గం..



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 08:-** రాజీమార్గమే రాజమార్గం అని మంథని జూనియర్ సివిల్ జడ్జ్ మూల స్వాతి గౌడ్ అన్నారు. శనివారం మంథన కోర్టులో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జీ శ్రీమతి మూల స్వాతి గౌడ్,ద్వితీయ శ్రేణి మెజిస్ట్రేట్ బి.అనురాద,బార్ అసోసియేషన్ ఉపాద్యక్షులు కె.రఘోత్తం రెడ్డి,ఎపిపి సందీప్, ఎజిపి, బి.ఆంజనేయులు, సి.ఐ.లు బి.రాజు, ప్రసాద్ రావు,ఎస్.ఐ.లు.డేగ రమేష్,పి.చంద్ర కుమార్, గోపతి నరేష్,కోట్టె ప్రసాద్, న్యాయవాదులు యు.సుబాష్, డి.విజయ్ కుమార్,శశిభూషణ్ కాచె,బాగ్య,రాచెర్ల రాజేందర్ లు పాల్గొన్నారు,ఈ సంద్బంగ రాజీ మార్గం ద్వార పలు కేసులు పరిష్కారించారు. మొత్తం కేసులు 650 జరిమానా రుసుము 17,46,060/- వసూలు చేశారు.

## వన్‌టౌన్‌లో మహిళా పోలీసులకు సన్మానం



**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీసులకు శనివారం ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గోదావరిఖని ఎసిపి మడత రమేష్ హాజరై మహిళా పోలీసులు ఎస్ఐలు సోనియా, ఓబులమ్మ, కానిస్టేబుల్స్ జ్యోతి, వెంకట లక్ష్మి, ప్రవళిక, రచన, కృష్ణవేణిలకు శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా గోదావరిఖని ఎసిపి మడత రమేష్ మాట్లాడుతూ మహిళా మాతృమూర్తులందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఒకవైపు డిపార్ట్మెంట్లో ప్రజలకు సేవ చేస్తూ, అదేవిధంగా కుటుంబాన్ని నడిపిస్తూ ఎంతో గౌరవంతో ముందుకు పోతున్న మహిళా పోలీసులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సిఐలు ఇంద్రసేనా రెడ్డి, రవీందర్, ఎస్ఐలు రమేష్, భూమేష్, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## 'స్త్రీల'ను గౌరవించడం మన అందరి బాధ్యత



**లక్షెట్టిపేట, మార్చి08, (ది క్రైమ్ న్యూస్):** 'స్త్రీల'ను గౌరవించడం మన అందరి బాధ్యత అని లక్షెట్టిపేట్ సీఐ నరేందర్ శనివారం ఒక ప్రకటనలో అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని పోలీస్ స్టేషన్లో మహిళ కానిస్టేబుళ్లను సీఐ అల్లం నరేందర్, ఎస్సై సతీష్ లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ. అన్నిరంగాల్లో మహిళలు ముదుండాలన్నారు. సృష్టికి మూలం కూడా మహిళే, మహిళ లేనిదే మగవాళ్ళు కూడా ఏది సాదించలేరన్నారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మహిళా సాధికారత సాధ్యమైనప్పుడే దేశాభివృద్ధి

**- మహిళల అభివృద్ధి అంటేనే సమాజ పురోగతి**

**- సీనియర్ సివిల్ కోర్టు గవర్నమెంట్ అసిస్టెంట్ ప్లీడరు ఉప్పు రాజు**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం సమీప కార్యాలయంలో పెద్దపెల్లి సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టు గవర్నమెంట్ అసిస్టెంట్ ప్లీడరు (ఎజిపి), తాజా మాజీ మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ చైతన్య యూత్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు, ఉప్పు రాజు పెద్దపల్లి మున్సిపల్ 22వ వార్డు మహిళా సోదరీమణులను శాలువాలతో ఘనంగా సత్కరించి, చీరలు, బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల అభివృద్ధి అంటేనే సమాజ పురోగతి అని మహిళా సాధికారత సాధ్యమైనప్పుడే దేశాభివృద్ధి పూర్తిగా సహకారం అవుతుందని అప్పుడే మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తారన్నారు. పురుషుడి జీవితంలో అడుగడుగునా మహిళలే మహారాణిగా, అమ్మగా ,అక్కగా, చెల్లగా, భార్యగా ,బిడ్డగా వివిధ పాత్రల్లో మగాడికి విలువను పెంచేది, విలువలు నేర్పేది స్త్రీయే అని,మహిళలందరినీ గౌరవించుకొని వారినీ బాధ్యతగా కాపాడుకోవడం మన అందరి పైన ఉందన్నారు. అంతేకాకుండా మహిళలు వివిధ రంగాలలో చేసే వృత్తిరీత్యాపరంగా మహిళలపై జరిగే అక్రమాలు, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహిళలు ప్రతి రంగంలో ముందుండి విజయం సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాగుల ఓదెలు, ఉప్పు రాంచందర్, గట్టయ్య, వనజ, బూత్కూరి నర్సింగం, కుమార్, శ్రీపతి ప్రభాకర్, కొంతం సురేష్, నక్క సుధాకర్,ఆసిఫ్, సలీం, అశోక్, తాళ్ల కళ్యాణ్, మహమ్మద్ అరిఫ్ అలీ, మహిళా సోదరీమణులు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## మహిళలకు ఆటల పోటీలు ప్రారంభం






**యైటింక్లయిన్ కాలని. (ది క్రైమ్ న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం స్థానిక సింగరేణి సిఇఆర్ క్లబ్ మహిళలకు ఆటల పోటీలు ప్రారంభమయ్యాయి. ఉదయం క్లబ్ ఆవరణలో సింగరేణి రామగుండం రెండవ ఏరియా సేవా సమితి నిర్వాహకులు క్లబ్ మహిళా సభ్యులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ ఆటల పోటిలు అధ్యంతం ఆసక్తికరంగా సాగాయి. ఇక ఈ కార్యక్రమంలో పాల్గొన్న డీజీఎం (పర్సనల్) ఎస్.అనిల్ కుమార్ మాట్లాడుతూ.. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఈనెల 12న ఇదే క్లబ్ లో ఉదయం 10 గంటలకు నిర్వహించే అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని తెలిపారు. ఇంకా ఈ పోటీలె కార్యక్రమంలో క్రీడల సూపర్వైజర్ నరేందర్ రెడ్డి, సేవా సమితి కో ఆడినేటర్ బి.దేవారెడ్డి, 8 ఇంక్లైన్ కాలనీ, పోతన కాలనీ, పరిసర ప్రాంతల మహిళలు పాల్గొన్నారు.

# పోత్కపల్లి పోలీస్ స్టేషన్ నందు మహిళా దినోత్సవ వేడుకలు



**ఓదెల మార్చి 8 :(ది క్రైమ్ న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం ను పురస్కరించుకొని ఈ రోజు పోత్కపల్లి పోలీస్ స్టేషన్ లో యస్ ఐ దీకొండ రమేష్ అద్వర్య%శీ%లో మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. మొదటగా మహిళ పోలీస్ సిబ్బందికి మహిళా దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యస్ ఐ దీకొండ రమేష్ మాట్లాడుతూ... ప్రస్తుత రోజుల్లో మహిళలు ఏదో ఒక్క రంగంలో అని కాకుండా, విద్య, వైద్య ,పారిశ్రామిక, అంతరిక్ష ఇలా అన్ని రంగాల్లో రాణించడం హర్షనీయమని అన్నారు. అన్ని రంగాల్లోనూ మహిళలదే పై చేయిఅని, వారికి ఎవరు సాటి రారని కీర్తించారు. మహిళలకు ఓర్పు, సహనం ఎక్కువ, ప్రపంచానికి వెలుగు చూపేది మహిళ అని అన్నారు. పురుషులతో పోటీపడుతూ ఉద్యోగ అవకాశాల్లో, విధుల్లో వారితో సమానంగా మహిళలు పని చేయడం గొప్ప విషయం అని తెలిపారు. పురుషుల కన్నా మహిళకే పట్టుదల ఎక్కువ అని, కృషితో ఉద్యోగాలలో మరియు ఇతర రంగాల్లో పురుషులతో పోటీ పడుతున్నారని పేర్కొన్నారు. ఉన్నతంగా ఆలోచించిన మహిళ తన కుటుంబాన్ని ఉన్నత స్థాయికి చేర్చే సత్తా ఉందని పేర్కొన్నారు. ప్రత్యేకంగా పోలీస్ శాఖలో తమ విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. మహిళా సాధికారత తోటే అభివృద్ధి సాధ్యం అని, ప్రతి ఒక్క మహిళ కూడా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని తెలియజేశారు. అనంతరం మహిళా పోలీస్ సిబ్బంది ప్రవల్లిక, రజిత, భారతమ్మ ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏయస్ఐలు సుధాకర్, వీరస్వామి, రత్నాకర్, లక్ష్మి రాజం, హెచ్ సి కిషన్, శ్రీనివాస్, రాము, రాజేందర్, శివ శంకర్, రాజు, హరీష్, సతీష్ పాల్గొనారు.

# రాష్ట్ర అభివృద్ధికి వెన్నెముక రైతన్న

**• రైతులకు యుద్ధప్రాతిపదికన వ్యవసాయ సర్వీస్ కనెక్షన్లను మంజూరు • పెద్దపల్లి సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ కె.మాధవరావు**

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి వెన్నెముకైన రైతులకు ప్రత్యేక కార్యాచరణ అవలంభిస్తూ యుద్ధప్రాతిపదికన వ్యవసాయ సర్వీస్ కనెక్షన్లను మంజూరు చేస్తున్నామని పెద్దపల్లి సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ కె.మాధవరావు తెలిపారు. సర్కిల్ పరిధిలో 2024 వరకు 72800 వ్యవసాయ సర్వీస్ కనెక్షన్లను ఉన్నాయని, కొత్తగా 2024 సంవత్సరనికి, 2025 ఫిబ్రవరి వరకు 1048 సర్వీసులను మంజూరు చేశామని మొత్తంగా 73800 సర్వీసులు ఉన్నాయని వివరించారు. 2023 సంవత్సరం తో పోల్చుకుంటే దాదాపు 6% శాతం పెరిగిందని అన్నారు. వ్యవసాయ సర్వీసుల మంజూరుకు తీసుకోవాల్సిన అన్ని సత్వర చర్యలు తీసుకుంటూ త్వరితగతిన రిలీజ్ చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా సరిపడా మెటీరియల్ ( పోల్ లు , కండక్టర్లు , ట్రాన్స్ఫార్మర్లు) అంత సిద్ధంచేసు కున్నామని, పంట కోతలు కాగానే ఏప్రిల్, మే, జూన్ నెలలో వ్యవసాయ సర్వీసుల మంజూరు వేగవంతం చేస్తామని తెలిపారు. రైతుల పట్ల నిబ్బద్ధత వారి శ్రేయస్సు కోరుకుంటూ వారికి అనుగుణంగా ఎప్పటికప్పుడు అధిక ప్రాధాన్యత ఇస్తూ మంజూరు విషయంలో పెద్ద పీట వేస్తున్నామని ఈ సందర్భంగా వివరించారు. వ్యవసాయ సర్వీసుల మంజూరు ప్రక్రియ మొత్తం ఆన్ లైన్ ద్వారా చేపట్టడం జరిగిందని, డిపార్ట్మెంట్ పరంగా దరఖాస్తు ఎక్కడ పెండింగ్ ఉన్నది తెలుసుకునే వెసులు బాటు ఎవరి దగ్గర పెండింగ్ ఉన్నది దానికి గల కారణాలను అధికారులు సవివరంగా అగ్రికల్చర్ పోర్టల్ (ఆన్ లైన్) లో చూసుకునే వెసులు బాటు కల్పించామన్నారు. తద్వారా మంజూరులో ఆలస్యం లేకుండా వేగంగా పారదర్శకంగా మంజూరు చేస్తున్నామని అన్నారు. అలాగే ఈ – స్టోర్ విధానం ప్రవేశపెట్టడం ద్వారా కావాల్సిన మెటీరియల్ ను ఆన్ లైన్ ద్వారా రిజర్వ్ చేసుకొని మెటీరియల్ ను కావాల్సిన సమయంలో తీసుకొని పనులు ప్రారంభించడం వలన వెంటనే మంజూరుకు ఎంతగానో దోహద పడుతుందని తెలిపారు. పేపర్ పని లేకుండా ఆన్ లైన్ ద్వారా మెటీరియల్ తీసుకునే సౌలభ్యం విద్యుత్ శాఖకు , రైతులకు ఎంతో మేలు చేకురుతుందని పేర్కొన్నారు. ఈ పద్ధతి వలన క్షేత్ర స్థాయిలో పనిచేసే విద్యుత్ అధికారులకు ఎంతగానో సమయం ఆదా అవుతుందని వివరించారు. రైతులకు వ్యవసాయ సర్వీసుల మంజూరుకు అన్ని ఏర్పాట్లు చేసుకొని వెనువెంటనే మంజూరు చేసేందుకు ఆహర్నిశలు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. వ్యవసాయ బోరులకు,బావులకు కరెంట్ కావలసిన వారు మీ పొలం తాలూకా రిజిస్టర్ నకలు కాఫీ, విలేజ్ అసిస్టెంట్ సర్టిఫికెట్ లను తీసుకొని మీ దగ్గరలో ఉన్న మీ సేవా కేంద్రానికి వెళ్ళి 5 హెచ్ పి మోటార్స్ కు అప్లై చెయ్యడం ద్వారా అందరికి సాధ్యమైనంత తొందరగా కరెంట్ ఇస్తామని తెలిపారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు





**హుజరాబాద్ మార్చి 8 (ది క్రైమ్ న్యూస్):** హుజురాబాద్ ఏసిపి కార్యాలయంలో శనివారం ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళ పోలీసులు కేక్ కట్ చేశారు. హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి సబ్ డివిజన్ పరిధిలోని మహిళా పోలీసులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలు పురుషులతో సమానంగా ప్రతి రంగంలో ప్రతిభ కనబరుస్తున్నారని అన్నారు. స్త్రీలు ఎక్కడ గౌరవించబడతారో అక్కడ దేవతలు కొలువుంటారనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. ప్రతి మనిషి జీవితం ఒక తల్లి గర్భం నుంచే మొదలవుతుందని , స్త్రీలలో తల్లిని చూడాలన్నారు. కఠినమైన పోలీస్ ఉద్యోగంలో కూడా మహిళలు చాలా బాగా రాణిస్తున్నారని అన్నారు. మహిళ రక్షణ కోసం ప్రభుత్వం అనేక చట్టాలు చేసిందని, వారికి అన్యాయం జరిగితే మహిళా చట్టాలను ఉపయోగించుకోవాలని అన్నారు. అంతర్జాతీయ పోటీలలో కూడా మహిళలు తమ సత్తా చాటుతూ భారతదేశానికి ఎన్నో పథకాలు తీసుకువచ్చి దేశ గౌరవాన్ని మరింత పెంచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ సిఐ తిరుమల్ గౌడ్, జమ్మికుంట సిఐ లు వరగంటి రవి, కిషోర్లతోపాటు సబ్ డివిజన్ పరిధిలోని మహిళా పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి మైనింగ్ అభ్యర్థులకు ముగిసిన శిక్షణా తరగతులు





**యైటింక్లయిన్ కాలని. (ది క్రైమ్ న్యూస్):** స్థానిక సింగరేణి "నిమ్" శిక్షణా కేంద్రంలో కొద్ది రోజులుగా కొనసాగుతున్న మైనింగ్ ఉద్యోగులుగా ఎంపికైన అభ్యర్థులను శిక్షణా తరగతులు శనివారంతో ముగిసాయి. మైనింగ్ విభాగంలో ఫస్ట్ క్లాస్ ఉత్తీర్ణత సాధించిన 190 మంది అభ్యర్థులకు, 6 బ్యాచ్ లుగా విభజించిన యాజమాన్యం కొద్ది రోజులుగా శిక్షణా తరగతులు నిర్వహించింది. ఉదయం ఆవరణలో ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమానికి కార్పొరేట్ స్థాయి (హెచ్ఆర్డీ) జనరల్ మేనేజర్ హబీబ్ హుస్సేన్, రామగుండం రెండవ ఏరియా జనరల్ మేనేజర్ బి. వెంకటయ్య ముఖ్య అతిథిలు హాజరై అభ్యర్థులను మాట్లాడుతూ.. చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, చక్కటి పని సామర్థ్యాన్ని పెంపొందించు కోవా లని అన్నారు. అలాగే ఈ శిక్షణా తరగతుల ద్వారా నేర్చుకున్న విషయాలను విధినిర్వహణలో వినియోగించు కోవాలన్నారు. అన్ని విధాలుగా అనుభవాన్ని, పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ అవగాహనతో పని చేస్తూ.. భవిష్యత్తులో సింగరేణి సంస్థను ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఓసిపి.3 ప్రాజెక్ట్ అధికారి ఎస్.మధుసూదన్, నిమ్ డీజీఎం ఎస్.డి.ఎం. హుస్పైనీ, ఐఎస్ఓ ఎస్ఏంటిసి ఏరియా డీజీఎం జీ.వి.ఎన్. విజయ్ కుమార్, శిక్షణ పొందిన అభ్యర్థులు పాల్గొన్నారు.

## వైరా గురుకుల ఉపాధ్యాయులకు.. విద్యార్థుల తల్లిదండ్రులు సన్మానం..!

**- కేక్ కట్ చేసి ఆనందోత్సాహాల నడుమ.. ఘనంగా మహిళా దినోత్సవ వేడుక**

**- గురుకుల నిర్వహణ అభినందనీయం....!**

**ఖమ్మం ఉమ్మడి జిల్లా, ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** వైరాలోని తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాల కళాశాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని, విద్యార్థినిలకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్నారని ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న పాఠశాల ప్రిన్సిపాల్ రమాను విద్యార్థినీలు తల్లిదండ్రులు అభినందించారు.. అంతర్జాతీయ మహిళా దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు.తల్లిదండ్రులందరూ ప్రిన్సిపాల్ రమా తో పాటు 11 మంది ఉపాధ్యాయులను, అక్కడ పని చేసే 6 సిబ్బందిని ఘనంగా శాలువాలతో సన్మానించారు. ముందుగా కేకును కట్ చేసి ఒకరికొకరు ఎంతో ఆనందంతో మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రమా మాట్లాడుతూ మహిళా దినోత్సవాన్ని పాఠశాలలో ఘనంగా జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.. విద్యతోనే ఉన్నత భవిష్యత్తు లభిస్తుందని,విద్యార్థులందరూ కూడా ఉత్తమ మహిళలుగా గొప్ప పేరు ప్రఖ్యాతలు సాధించాలన్నారు.. తమను గుర్తించి సన్మానించినందుకు గాను తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు ఆమె తెలిపారు.. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు నందిగామ మనోహర్, , డి శ్రీనివాస్, బానోతు నరసింహారావు, కుదురుపాక దర్గయ్య,, కారుమంచి వెంకన్న, నందిగామ దయామణి, డి యశోద, కే. సంధ్యారాణి,కారుమంచి భవాని, తదితరులు పాల్గొన్నారు..





# మహిళా సాధికారికతోనే సమాజ అభివృద్ధి..

- జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు
- తెలంగాణ పోలీస్ శాఖలో మహిళా సిబ్బందికి ప్రత్యేక స్థానం
- పోలీస్ శాఖలో మహిళా అధికారులు అందిస్తున్న సేవలు అభినందనీయం
- జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్ కేకన్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 8(ది క్రైమ్ న్యూస్):** మహిళ సాధికారికతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో మరియు అన్ని పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న మహిళా సిబ్బందితో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి,విధి నిర్వహణలో రాణించిన మహిళా పోలీస్ సిబ్బందికి అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సంధర్భంగా ఎస్పి మాట్లాడుతూ మహిళల్లో సంకల్ప శక్తి ఎక్కువగా ఉందని, వారు ఏదైనా సాధించగలరని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లోనూ ఉన్నత స్థాయికి చేరుకుంటున్నారని దేశంలో అన్ని రంగాల్లో పురుషుల కంటే మహిళలు వివిధ రంగాల్లో మెరుగ్గా రాణిస్తున్నారని పేర్కొన్నారు. మహిళలకు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లోనూ సమాన హక్కులు ఉన్నాయని, మహిళా అధికారులందరూ తమ పూర్తి శక్తితో పని చేయాలని, తమ కలల సాకారం కోసం అహర్నిశలూ పాటుపడాలని సూచించారు. పురుషుల కంటే స్త్రీలకు నిబద్ధత ఎక్కువ అని, జిల్లా పోలీసు శాఖలో పలు విభాగాల్లో మహిళ పోలీసు అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా పనిచేస్తున్నారని, పోలీసు స్టేషన్ లో రిసెప్షన్ విధులు, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్, రైటర్ వంటి బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని, గృహ హింస మరియు వైవాహి వివాదాలలో బాధితులైన మహిళలకు కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు అనేక రకాల విధులను మహిళా పోలీసు అధికారులు నిర్వహిస్తున్నారని అభినందించారు. మహిళా అధికారులందరూ పోలీసు శాఖలో భాగమై సమాజానికి చేస్తున్న సేవను పేర్కొంటూ, మహిళలు పలు రంగాలలో సాధిస్తున్న విజయాలు రానున్న తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని, మహిళా అధికారులందరూ ధైర్యంగా ఉండాలని, తమ వృత్తిపరమైన బాధ్యతలను గౌరవంగా నిర్వహించాలని సూచించారు. జిల్లా మహిళా సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని మహిళా సిబ్బంది కీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు.



# కమిషనరేట్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

- దేశంలో అన్ని రంగాల్లో పురుషుల కంటే మహిళలు మెరుగ్గా రాణిస్తున్నారు
- పోలీస్ శాఖలో మహిళా అధికారులు అందిస్తున్న సేవలు అభినందనీయం: డిసిపి అడ్మిన్ సి.రాజు



**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** మహిళల్లో సంకల్ప శక్తి ఎక్కువగా ఉంటుందని, వారు ఏద్కెనా సాధించగలరని, మహిళలు అన్ని రంగాల్లోనూ ఉన్నత స్థాయికి చేరుకుంటున్నారని, దేశంలో అన్ని రంగాల్లో పురుషుల కంటే మహిళలు మెరుగ్గా రాణిస్తున్నారని డిసిపి అడ్మిన్ సి.రాజు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం కమీషనరేట్ పోలీసు కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి, మహిళా అధికారులు, సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి, అనంతరం మహిళా సిబ్బందికి శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా డిసిపి అడ్మిన్ సి.రాజు మాట్లాడుతూ స్త్రీ లేకపోతే సృష్టి లేదని, ప్రతి స్త్రీని గౌరవించాలని అన్నారు. మహిళలకు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లోనూ సమాన హక్కులు ఉన్నాయని, మహిళా అధికారులందరూ తమ పూర్తి శక్తితో పని చేయాలని, తమ కలల సాకారం కోసం అహర్నిశలు పాటుపడాలని సూచించారు. పురుషుల కంటే స్త్రీలకు నిబద్ధత ఎక్కువ అని, కమీషనరేట్ పోలీసు శాఖలో పలు విభాగాల్లో మహిళ పోలీసు అధికారులు, సిబ్బంది సమర్ధవంతంగా పనిచేస్తున్నారని, పోలీసు స్టేషన్‌లో రిసెప్షన్ విధులు, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్, రైటర్ వంటి బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని అన్నారు. గృహ హింస, వైవాహిక వివాదాలలో బాధితుల్కెన మహిళలకు కౌన్సెలింగ్ ఇవ్వడంతోపాటు అనేక రకాల విధులను మహిళా పోలీసు అధికారులు నిర్వహిస్తున్నారని అభినందించారు. మహిళా అధికారులందరూ పోలీసు శాఖలో భాగమై సమాజానికి చేస్తున్న సేవను పేర్కొంటూ, మహిళలు పలు రంగాలలో సాధిస్తున్న విజయాలు రానున్న తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని, మహిళా అధికారులందరూ ధ్కెర్యంగా ఉండాలని, తమ వృత్తిపరమైన బాధ్యతలను గౌరవంగా నిర్వహించాలని సూచించారు. జిల్లా మహిళా సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ ఎసిపి ప్రతాప్, ఆర్ఐలు దామోదర్, సంపత్, ఆర్ఎస్ఐలు ప్రవీణ్, వెంకట్, వివిధ విభాగాల మహిళ కానిస్టేబుళు ,, హెూంగార్డ్స్ పాల్గొన్నారు.



# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంకూరి అవినాష్ ఆధ్వర్యంలో పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు ఆదేశాల మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెద్దపల్లి మున్సిపాలిటీలో పనిచేసే సానిటేషన్ సిబ్బందితో కేక్ కట్ చేయించి కార్మికులను శాలువాలతో సన్మానించారు. ఈసందర్భంగా అవినాష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిర మహిళా శక్తి ద్వారా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే గొప్ప సంకల్పంతో ఆర్టీసి బస్సులు అద్దెకు, మహిళా పెట్రోల్ బ్యాంకులు ఏర్పాటు, 1000 యూనిట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్లు, మహిళా క్యాంటీన్లు ఇవ్వడం జరిగిందని అన్నారు. మహిళలకు ఆర్టీసి ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్న ఘనత కాంగ్రెస్ సర్కార్ కు దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ బూతగడ్డ సంపత్, శ్రీమాన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్, భీమోజు సురేందర్, బొంకురి నర్సయ్య, కాల్వ శ్రీరాంపూర్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సొన్నాయిటెంకం శివరామకృష్ణ, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు శ్రావణ్, సురేందర్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్‌తో సత్వర న్యాయం

## - న్యాయమూర్తి అసదుల్ల షరీఫ్

**లక్షెట్టిపేట, మార్చి08, (ది క్రైమ్ న్యూస్):** లోక్ అదాలత్ తో కేసులు తక్షణమే పరిష్కరించబడతాయని జూనియర్ సివిల్ జడ్జి అసదుల్ల షరీఫ్ అన్నారు. శనివారం పట్టణంలోని న్యాయస్థానం ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీకి ఆమోదయోగ్యమైన 1082 కేసులను పరిష్కరించారు. అనంతరం జడ్జి అసదుల్ల షరీఫ్ మాట్లాడుతూ లోక్ అదాలత్ లో కేసుల్లో కక్షిదారులు రాజీ పడితే వెంటనే పరిష్కరించి ఇరుపక్షాలకు న్యాయం జరుగుతుందన్నారు. ఒకసారి లోక్ అదాలత్‌లో పరిష్కారం అయిన కేసులు తిరిగి అప్పీళ్ళు చేయరాదన్నారు. కోర్ట్ ల వెంట తిరిగి విలువైన సమయం, ధనం వెచ్చించడం కంటే రాజీ మార్గమే రాజా మార్గమని సూచించారు. అనంతరం పలువురు కక్షిదారులకు కేసులపై అవగాహన కల్పించి కేసులను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గడికొప్పుల కిరణ్ కుమార్, ఏ జీ పీ సత్యం, న్యాయవాదులు భూంరెడ్డి, కోమిరెడ్డి సత్తన్న, పద్మ, రాజేశ్వర్, ప్రదీప్, రెడ్డిమల్ల ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.



# స్కిల్ డెవలప్మెంట్ కేంద్రంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు...

## - కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేసిన సౌత్ జోన్ బిజెపి అధ్యక్షురాలు బండారి గాయత్రీ దేవి



**కరీంనగర్ టౌన,మార్చ్ 8(ది క్రైమ్ న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ లోని డాటా ప్రో కంప్యూటర్స్ ప్రైవేట్ లిమిటెడ్ పి ఎం కె కె స్కిల్ డెవలప్మెంట్ కేంద్రంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన బీజేపీ సౌత్ జోన్ అధ్యక్షురాలు బండారి గాయత్రీ దేవి మాట్లాడుతూ పురుషులతో సమానంగా నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. మహిళల హక్కుల కోసం, చట్టసభల్లో మహిళలకు అవకాశాలు కల్పించడానికి కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అనంతరం పీఎం విశ్వకర్మ యోజన ట్రైనింగు పూర్తిచేసిన అభ్యర్థులకు, ఇతర కంప్యూటర్ కోర్సులు పూర్తి చేసి చేసిన వారికి బండారి గాయత్రి సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. ఇట్టి కార్యక్రమంలో డాటా ప్రో కరీంనగర్ సెంటర్ నిర్వాహకులు నిరంజన్, హౌసింగ్ బోర్డ్ కాలనీ బిజెపి నాయకులు తోట సాగర్ తదితరులు పాల్గొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ సౌత్ జోన్ అధ్యక్షురాలు బండారి గాయత్రి దేవి ఆధ్వర్యంలో కరీంనగర్ నగర పాలక సంస్థ మహిళాఉద్యోగులనుసత్కరించి,వారితోమహిళాదినోత్సవవేడుకలనుఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్, బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ, బీజేపీ మహిళా నాయకురాలు కాసర్ల లక్ష్మి, కన్నాంబ తదితరులు పాల్గొన్నారు.

# నరసింహుని బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీలోని నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నల్లగొండ లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్ ను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం విష్కరించారు. కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ బండారిపల్లి లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, గొట్టిముక్కుల సంపత్ రెడ్డి, మార్క నర్సయ్య, నేదునూరి ఎల్లయ్య, కాసర్ల సమ్మయ్య, రొడ్డ సాగర్, డైరెక్టర్లు గాజుల అంజయ్య, బి.శ్రీనివాస్, కె.లక్ష్మిరాజం, ఆలయ కార్యనిర్వాహక అధికారి నాగుల అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇస్లావత్ బిచ్చ నాయక్ వర్ధంతి వేడుక

## - చేతి కర్రలు, వాకర్స్ బహుకరించిన రోజా కోటి నాయక్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చ్ 08 (ది క్రైమ్ న్యూస్ ):** మహబూబాబాద్ రూరల్ మండలం బలరాం తండా గ్రామ పంచాయతీ పరిధిలో ఇస్లావత్ బిచ్చనాయక్ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బలరాం తండా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న వయో వృద్ధులకు, వికలాంగులకు బిచ్చ నాయక్ జ్ఞాపకార్థంగా, తన కుమారుడు ఇస్లావత్ రోజా కోటి నాయక్ చేతి కర్రలు, వాకర్స్ బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నరేష్, ఆశా వర్కర్ శారద, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ మాజీ సర్పంచ్‌కెలోతుచంద్రు,వీరన్న,హరిలాల్,రామ్‌చంద్,బలరాం,చంద్రుతదితరులు పాల్గొన్నారు.

# టిడిపి కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం..



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 8(ది క్రైమ్ న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శనివారం మహబూబాబాద్ పార్లమెంట్ కేంద్రంలోని టిడిపి ఆఫీస్ లో భూక్య సునిత మంగీలాల్ టిడిపి మాజీ పార్లమెంట్ మహిళ అద్యక్షురాలు అద్యక్షతన కేక్ కట్ చెసి ఘనంగా వెడుకలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి కోండపల్లి రామచంద్రమ్మ మాజీ ,టిడిపి మాజీ రాష్ట్ర మహిళ అధికార ప్రతినిధి, కోండపల్లి రామచందర్ రావు టిడిపి పార్లమెంట్ కన్వీనర్ ముఖ్య అతిథులు గా హాజరైయ్యారు. ఈ సందర్భంగా భూక్య సునిత మంగీలాల్ మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ హయంలో మహిళలు ఆర్ధికంగా,రాజకీయంగా ఎదిగారని ,మహిళకుహస్తిలో సమానహక్కు కల్పించారని తెలిపారు.కోండపల్లి రామచంద్రమ్మ మాట్లాడుతూ చంద్రబాబు గారి పాలనలో మహిళలకు డ్వాక్రా గ్రూపులు ఎర్పాటు చెసి ఆర్థికంగా బలోపేతం చెసారని అన్నారు. రామచందర్ రావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు గారు మహిళలను అన్ని రంగాల్లో ఆర్థికంగా ఎదిగేవిదంగా వారినిప్రోత్సహించారని అన్నారు. అనంతరం టిడిపిలో 1983నుండిపనిచేస్తూ వివిద సేవా కారిక్రమాల్లో పాల్గోన్న మల్లం విజయలక్ష్మి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ పార్లమెంట్ అధికార ప్రతినిధి ప్రెమ్ చంద్ వ్యాస్, కల్పన, విజయ, శిరీష, దీపిక, లోహిత, అనూష, ఉష, కన్నయ్య లు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ శరణ్య యాదవ్‌కు సన్మానం

రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 08:- లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటీనరీ కాలనీ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల కార్యక్రమంలో ప్రకృతి వైద్య నిపుణురాలు, క్లబ్ డైరెక్టర్ డాక్టర్ శరణ్య యాదవ్ శాలువా తో సన్మానించారు . అనంతరం క్లబ్ అధ్యక్షులు మొలుమురి శ్రీనివాస్,మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ లో తక్కువ కాలంలోనే అతి ముఖ్య పాత్ర పోషిస్తూ ,ప్రతి కార్యక్రమంలో పాల్గొంటూ విజయవంతం చేయడం జరుగుతుంది. మంచి సేవ భావం కలిగిన డాక్టర్ శరణ్య యాదవ్ మా లయన్స్ క్లబ్ లో డైరెక్టర్ గా ఉంటూ విధులు నిర్వహించడం చాలా గొప్ప విషయమని తెలిపారు.అలాగే ఆధునిక మహిళలు ఇకపై పురుషులపై ఆధారపడే అవసరం లేకుండా ముందుకు సాగుతున్నారు. మహిళలు ప్రతి అంశంలోనూ స్వతంత్రంగా,ఆత్మవిశ్వాసంతో



ముందడుగు వేస్తున్నారని పురుషులతో సమానంగా ప్రతిదీ చేయగలుగుతున్నారు. స్త్రీ శక్తి

అసాధారణమైనది. ఆమె తన చుట్టూ ఉన్న ప్రపంచంలో మార్పు తెచ్చేందుకు ఎంతో కృషి చేస్తారు. పిల్లల్ని పెంచడం, కుటుంబాన్ని నిర్మించడం, పెద్దవారి బాగోగులు చూసుకోవడం వంటి వాటిలో కీలక పాత్ర పోషిస్తారు. మహిళల విజయాలను తలచుకొవడానికి జరుపుకునే రోజే మహిళా దినోత్సవం రోజు ప్రత్యేకంగా ఉండడం చాలా ఆనందంగా ఉంది. ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు మన జీవితంలో, సమాజంలో మహిళల ప్రాముఖ్యతను గుర్తించి వారికి తగిన అవకాశాలను కల్పించాలని, మహిళను ఎక్కడైతే గౌరవించబడతారో ఇక్కడ సమాజం ఆనందాలతో విరాజిల్లుతుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కళాధర్ రెడ్డి, సభ్యులు మేకల మారుతి యాదవ్,తీగల శ్రీధర్,పారాంకుశం శ్రీనివాస చారి,ఓలపు రాజన్న, గాండ్ల మోహన్,నజీం,సతీష్ లు పాల్గొన్నారు.

## కాలిఫోర్నియా గవర్నర్ రేసులో కమలాహారిస్

కాలిఫోర్నియా : అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఓటమిపాలయిన ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ జాగా ఆమె కాలిఫోర్నియా గవర్నర్‌గా పోటీ చేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు పలు వార్తా పత్రికల్లో కథనాలు వెల్లడిస్తున్నాయి. ఇటీవల జరిగిన పలు కార్యక్రమాల్లో కాలిఫోర్నియా గవర్నర్‌గా పోటీకి సిద్ధమైనట్లు సూచనప్రాయంగా తెలిపారు. మరికొన్ని రోజుల్లో దీనిపై తుది నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం గావిన్ న్యూసమ్ కాలిఫోర్నియా గవర్నర్‌గా వ్యవహరిస్తున్నారు. ఇక, ఆమె 2028 అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండాలని యోచిస్తున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. దశాబ్దాలుగా కాలిఫోర్నియా వాసులు డెమోక్రట్లకే మొగ్గుచూపుతున్నారు. దీంతో ఆమె ఈ ఎన్నికల్లో పోటీకి దిగితే.. తప్పక విజయం సాధిస్తారని పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేశారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ (ఆనీనిజీటె ఃసబీపూ)పై డెమోక్రటిక్ అభ్యర్థి కమలాహారిస్ పోటీ చేసి ఓడిపోయారు. అధికారం చేజిక్కించుకోవడానికి కీలకమైన స్వింగ్ రాష్ట్రాలను సొంతం చేసుకుంటూ ట్రంప్ 312 ఎలక్టోరల్ ఓట్లతో విజయం సాధించగా, హారిస్ 226 ఎలక్టోరల్ ఓట్లను కైవసం చేసుకున్నారు. ఓటమి అనంతరం హారిస్ మాట్లాడుతూ.. కొన్నిసార్లు సానుకూల ఫలితాలకు సమయం పడుతుందని.. అంతేకాని గెలవలేమని కాదని పేర్కొన్నారు. స్వేచ్ఛ, న్యాయం, భవిష్యత్తు కోసం మళ్లీ నిలబడాల్సిన, నిమగ్నం కావాల్సిన సమయం ఇదేనని తన మద్దతుదారులకు పిలుపునిచ్చారు.

## పలు కుటుంబాలకు సహాయం చేసిన మాజీ ఎంపీటీసీ



రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 08 : - కమాన్ పూర్ మండలంలోని పలు కుటుంబాలను పరామర్శించి సుందరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యంతో పాటు ఆర్థిక సాయం శనివారం అందజేశారు. స్థానిక కమాన్పూర్ గ్రామపంచాయతిలోని దాసరిపల్లెకు చెందిన బోగే శేఖర్, వయసు ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న సుందరం ఫౌండేషన్ ఫౌండర్, మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ఫౌండేషన్ ద్వారా 50కిలోల బియ్యంను సాయంగా అందజేశారు. అలాగే నాగారం గ్రామపంచాయతి పరిధిలోని పొనగంటి రాజమ్మ ఇటీవల మరణించిగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 2000/- (రెండు వేల రూపాయలు) ఆర్థిక సాయం అందజేశారు. సుందరం ఫౌండేషన్ ద్వారా ప్రతీ భాధితుడికి నిస్వార్థంగా మా ఫౌండేషన్ ద్వారా సేవ చేయడమే లక్ష్యమని ఈ సందర్భంగా వెంకటస్వామి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కన్నూరి నగేష్, చిప్పకుర్తి అరవింద్, చెన్నోజు చంద్రశేఖర్, దండే తిరుపతి, గుంజపడుగు నవీన్, కుక్క వర ప్రసాద్తో పాటు మాజీ జడ్పిటిసి మేకల సంపత్ యాదవ్, భూంపెల్లి జ్యోతి, నడిగొట్టు సంపత్, పంతకాని రవి, పోట్ల సతీష్, శంకర్, బొడ్డుపల్లి సది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వివక్షత పోవాలంటే ఐక్య పోరాటాల శరణ్యం.

**ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు ఐ. కృష్ణ.**

యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్): సామాజిక, ఆర్థిక, రాజకీయ, సమానత్వానికై పోరాడేందుకు సిద్ధం కావాలని ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ పార్టీ మహిళా కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం స్థానిక ఐ ఎఫ్ టి యు కార్యాలయంలో జరిగిన ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు) సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ..మహిళలపై జరుగుతున్న హింసాత్మక దాడులను వ్యతిరేకించాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా నేడు మహిళా దినోత్సవం జరుపుకుంటున్నామని, కానీ ఇంటా, బయట తమ శక్తికి మించి శ్రమిస్తున్న మహిళల పట్ల అంతులేని వివక్ష కొనసాగుతుందని, అర్ధ భూస్వామ్య వ్యవస్థ అవశేషాలతో సమాజంలోనూ, కుటుంబంలోనూ నిరంతరం హింస, అణచివేత కొనసాగుతోందన్నారు. ముఖ్యంగా దళితులు, మైనార్టీ వర్గాలకు చెందిన మహిళలు దాడులకు గురవుతున్నారని, కులాంతర, మతాంతర వివాహాలు చేసుకున్న జంటలపై హింసాత్మక దాడులు, హత్యలు, అమానుషమైన పరువు హత్యలు సర్వసాధారణమై పోయాయని ఆరోపించారు. దళిత మహిళలపై లైంగిక హింస పెరుగుతొందని, మహిళల హక్కులపై పితృస్వామ్య దాడి కూడా పెరుగుతోందని, ఇలాంటి వాతావరణంలో మహిళా శక్తి విజయవంతంగా ఉద్యమాలు కొనసాగించాలన్నారు. ఈ వివక్షత పోవాలంటే ఐక్య పోరాటాలే శరణ్యమన్నారు. ఇంకా ఈ సదస్సులో ప్రగతిశీల మహిళా సంఘం నాయకులు డి.బుచ్చమ్మ, ఈ.మేరీ, కే.శారద, బి.పద్మ, సమ్మక్క కె. రాజేశ్వరి, ఆర్. మదునమ్మ, లక్ష్మి, పద్మ, విజయలక్ష్మి, వసంత, ఐ ఎఫ్ టి యు నాయకులు బి. అశోక్ తదితరులు పాల్గొన్నారు.




## పదాలు తెలియని పెదవులకు అమృత వ్యాఖ్యం అమ్మ

**-సృష్టికి మూలం మహిళ మూర్తులు**

**-రామగిరి లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం.**



రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 08:- రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక శ్రీపాద భవన్(ఐఎన్టీయూసి) ఆఫీస్ లో ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది.రామగిరి మండలంలోని మహిళా సోదరీమణులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేస్తూ మహిళా సోదరీమణులకు అనంతరం శాలువాతో సన్మానం చేసి కేక్ కట్ చేసిపూల బొకేతో శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించినాయకులు మాట్లాడుతూ నాయకులు బర్ల శ్రీనివాస్, ఆరెల్లి కొమురయ్య, ముత్యాల శ్రీనివాస్ తీగల సమ్మయ్య, దాసరి శివ, మోత్కూరి అవినాష్, ఎరుకల బాబురావు, కండెపోషం, రామగిరి నాగరాజు, పీవీ గౌడ్, సిద్ధం రామనారాయణ ,బంకు మల్లేష్ ,సాదాచక్రి, బత్తుల శంకర్,గౌ రెడ్డి తదితరులు మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, మహిళల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, మహిళా సాధికారతే లక్ష్యంగా ముందుకు వెళ్తన్న ఈ ప్రజా ప్రభుత్వంలో ప్రతీ మహిళ సామాజిక, ఆర్థిక పురోగతిని సాధించి తెలంగాణ రాష్ట్ర ఖ్యాతిని విశ్వవ్యాపితం చేయాలని ఆకాంక్షిస్తూ సృష్టికి మూలం మహిళ మూర్తులని వారిని గౌరవించడం అందరి బాధ్యత అని స్త్రీ లేకపోతే జననం లేదు స్త్రీ లేకపోతే గమనం లేదు స్త్రీ లేకపోతే జీవం లేదు స్త్రీ లేకపోతే అసలు సృష్టి లేదు కంటికి కాపలాగా కాపాడే స్త్రీ మూర్తికి శుభాకాంక్షలు తెలియజేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం లో స్త్రీలకు గౌరవం కల్పిస్తుందని దానికి నిదర్శనం క్యాబినెట్లో మహిళా మంత్రులు కేటాయించడమే అలాగే కార్పొరేషన్ చైర్మన్ రేసుల్లో మహిళలకు కేటాయించడం దానికినిదర్శనమని పేర్కొన్నారు.మహిళలకు ఉపయోగపడే ఆరు గ్యారెంటీలో భాగంగా మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్ సౌకర్యం కల్పించడం అలాగే మహిళల కోసం ఉచిత 200 యూనిట్లు విద్యుత్తును కేటాయించడం అలాగే 500 రూపాయలకే గ్యాస్ ఇప్పించడం మహిళలను కోటీశ్వరులను చేయడంలో భాగంగా డ్వాక్రా గ్రూపుల ద్వారా ఎంతోమంది గ్రూప్ మహిళలను పెట్రోల్ బంకులు కేటాయిస్తూ ఆర్టీసీ బస్సులను కొన్ని నడిపేయడానికి స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తూ మహిళలకు పెద్దపీట వేస్తుందని మహిళలను గౌరవించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా నాయకురాలు పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో రామగిరిమండల మహిళా అధ్యక్షురాలు రాధారెడ్డి, మాజీ ఎంపీపీ కోరుకొప్పుల నీరజ-తులసిరామ్ గౌడ్, తాజా మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క-కొమురయ్య గౌడ్, మాజీ సర్పంచ్ రామగిరి నాగరాజు-లావణ్య, మండల మహిళా నాయకురాలు జాగిరి రజిత, కెక్కర్ల స్వరూప, ఆరేల్లి విజయ, మొగిలి రేణుక, సదాలక్ష్మి, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## యూట్యూబ్ వారి ఆధ్వర్యంలో డాక్టర్ శరణ్య యాదవ్ కు సన్మానం

రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 08:- అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ యూట్యూబ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వైద్య వృత్తి తో పాటు, యూట్యూబ్ లో జానపద పాటలు, లఘు



చిత్రాలలో నటిస్తూ, సేవ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటున్న రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన ప్రకృతి వైద్య నిపుణురాలు, క్లబ్ డైరెక్టర్ డాక్టర్ శరణ్య యాదవ్ ని రాష్ట్ర అధ్యక్షుడు మంద భాస్కర్ యాదవ్ మరియు జిల్లా కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ వైద్య వృత్తిని, జానపదకళల పట్ల ఆసక్తి కనబరుస్తూనే, అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ మహిళామణులకు స్ఫూర్తిని నింపుతుందన్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రామూర్తి,కార్యదర్శి నీలి శ్రీకాంత్,కోశాధికారి సదానందం,బీజేపీ పట్టణ అధ్యక్షులు రాజగోపాల్, యూట్యూబ్ అసోసియేషన్ సభ్యులు,కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరిగే పద్మశాలి మహాసభకు భారీగా కదిలి రండి

**- జిల్లా అధ్యక్షులు: గోనే భాస్కర్ పిలుపు.**



భూపాలపల్లి, మార్చి - 8:(ది క్రైమ్ న్యూస్) : హైదరాబాదులోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో నేడు జరిగే 17 వ అఖిలభారత పద్మశాలి సంఘం మహాసభ మరియు ఎనిమిదవ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహాసభకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి అధిక సంఖ్యలో పద్మశాలీలు హాజరై పద్మశాలి మహాసభను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు గోనె భాస్కర్ కోరారు. శుక్రవారం భూపాలపల్లి రెడ్డి కాలనీ మంజునాథ టెక్స్టైల్స్ వద్ద లిహలో పద్మశాలి చలో హైదరాబాద్‌లి అనే పోస్టర్ని జిల్లా అధ్యక్షులు గోనె భాస్కర్ ఆధ్వర్యంలో పద్మశాలి జిల్లా నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తమ హక్కుల సాధనకు పద్మశాలీలంతా ఏకతాటిపైకి రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలుపుతూ, రాష్ట్రంలో చేనేత కార్మికులు ఎదుర్కొనే సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకురావడం జరుగుతుందని అన్నారు. ఈ సభకి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవ శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు హాజరు కావడం జరుగుతుందని తెలిపారు. కావున ఈ బహిరంగ సభకి జిల్లాలోని అన్ని మండలాల నుండి పద్మశాలీలు స్వచ్ఛందంగా అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా నాయకులు షేర్ కుమార్, భీమనాథుని సత్యనారాయణ, క్యాతం సతీష్ కుమార్ పాసిగంటి శ్రీనివాస్, కొండబత్తుని మార్కండేయ, పల్నాటి రవీందర్, రాచర్ల చంద్రమౌళి, గుండేటి శ్రీనివాస్, పెనుమల్ల రమేష్, కుసుమ చంద్రశేఖర్, కోడలు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ దాడుల వ్యతిరేక కమిటీ చైర్మన్‌గా పెండ్యాల రామ్ కుమార్



రామగిరి(ది క్రైమ్ న్యూస్) మార్చి 08:- మంథని ప్రెస్ క్లబ్ దాడుల వ్యతిరేక కమిటీ చైర్మన్ గా సీనియర్ పాత్రికేయులు పెండ్యాల రామ్ కుమార్ , డైరెక్టర్లు గా కంది కృష్ణారెడ్డి, బాసాని సాగర్, కేసారపు రవి, లను నియమించడం జరిగింది. శనివారం మంథని పట్టణంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో ప్రెస్ క్లబ్ దాడుల వ్యతిరేక కమిటీని ఎంపిక చేశారు. ఈ సమావేశంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంకరి కుమార్ అధ్యక్షత వహించగా ఉపాధ్యక్షులు బర్ల సంపత్, ప్రధాన కార్యదర్శి పోతరాజు సమ్మయ్య, సహాయ కార్యదర్శి గంధం ఆంజనేయులు, కోశాధికారి తగరం రాజు లు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి.



రామగిరి(ది క్రైమ్ న్యూస్) మార్చి 08:- మహిళలు అని రంగాల్లో రాణించాలి అని కమాన్ పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఆదర్శనగర్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కమాన్ పూర్ ఎస్సై రవళి, మహిళా కానిస్టేబుల్ శ్రీలత, జాహ్నవి ,సంగీతల,ను ఘనంగా సన్మానించారు. సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని నేడు రాజకీయాల్లో రాణిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో ముందుండాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ ఫౌండేషర్ మోటివేటర్ భాగ్యలక్ష్మి, తోపాటు వైద్య సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది, ఐకెపి, అంగన్వాడి,వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్, సభ్యులు అనవేనా లక్ష్మీరాజం, జబ్బర్ ఖాన్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## కేసుల్లో ఇరుక్కుంటే నష్టమే తప్ప లాభం ఉండదు...

**కేసుల్లో ఇరువర్గాలు రాజి మార్గాన్ని ఎంచుకుంటే మంచిది...**

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ నారాయణ బాబు.**



భూపాలపల్లి, మార్చి -8:(ది క్రైమ్ న్యూస్) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని కోర్టు ప్రాంగణాల్లో శనివారం రోజున జాతీయ లోక్ అదాలత్ జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ శ్రీ పి. నారాయణ బాబు ప్రసంగించారు. ప్రజలు ద్వేష భావాలను తగ్గించుకొని రాజి మార్గాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. రాజి మార్గమే రాజా మార్గం అని మనసులో నాటుకోవాలని తెలిపారు, దాంతో విలువైన సమయం, డబ్బు దుర్వినియోగం కాదని అన్నారు. చిన్న చిన్న సమస్యలను పెద్దవి చేసుకొని పంతాలకు పోయి కేసుల్లో ఇరికితే పొలిసు స్టేషన్లు, కోర్టులకు ఎక్కితే నష్టమే తప్ప లాభం ఉండదని జడ్జి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ కే. జయరాం రెడ్డి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి గౌరవనీయులు శ్రీ ఎన్. రామచంద్ర రావు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి జి. అఖిల, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కే. సురేష్ కుమార్, ఉపాధ్యక్షులు ఎన్. విషువర్దన్ రావు, ప్రధాన కార్యదర్శి శ్రీ బల్ల మహేందర్, బెంచ్ మెంబర్లు లతీఫ్, ఎస్.నాగరాజు, జి.రాజేందర్, ఎం. సంధ్య, డిప్యూటీ మరియు అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్ శ్రీమతి కే.అక్షయ, జి. ప్రియాంక, న్యాయవాదులు ఆనంద రావు, సుధారాణి, కే.కవిత, వసంత తదితరులు పాల్గొన్నారు.

# విశ్వజి

# వృద్ధాప్యం త్వరగా రాకుండా ఈ ఆహారాలు తినండి!





మన పూర్వీకులతో పోల్చుకుంటే మనం చాలా త్వరగా వృద్ధాప్యం బారిన పడుతున్నాం. శారీరకంగా కూడా బలహీనులుగా ఉంటున్నాం. చిన్న వయసులోనే వృద్ధాప్య ఛాయలతో ఇబ్బంది పడుతున్నాం. మనం వృద్ధాప్యం త్వరగా రాకుండా ఉండాలంటే ఆహారం విషయంలో కూడా జాగ్రత్తలు పాటించాలని, వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదించేలా చేయడానికి కొన్ని రకాల ఆహారాలు ఉపయోగపడతాయని చెబుతున్నారు వైద్య నిపుణులు. వాటి గురించి ప్రస్తుతం మనం తెలుసుకుందాం. వృద్ధాప్యాన్ని నివారించే గ్రీన్ టీ శారీరకంగా ఆరోగ్యంగా ఉండడంలో ఆహారం పాత్ర ఎంతో ఉంటుంది. రోజు మనం తీసుకోవలసిన యాంటీ ఏజింగ్ ఆహారాలను తీసుకుంటే అకాల వృద్ధాప్యాన్ని నివారించవచ్చు. అలాంటి వాటిల్లో మనం తీసుకోవలసినది గ్రీన్ టీ ఒకటి. గ్రీన్ టీ లో పాలీ ఫినాల్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి అకాల వృద్ధాప్యాన్ని నివారించడంలోనూ, దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలోనూ ఎంతగానో సహాయపడతాయి. కాబట్టి గ్రీన్ టీ ని తాగడం మంచిది. కొల్లాజిన్ ఉత్పత్తిని పెంచి ఆరోగ్యకరంగా చర్మం సాల్మన్ వంటి కొవ్వు చేపలు ఒమేగా త్రీ ఫ్యాటీ యాసిడ్స్, ప్రోటీన్, సెలీనియం తదితర అనేక పోషకాలతో సమృద్ధిగా ఉంటాయి. ఇవి మన శరీరంలో కొల్లాజిన్ ఉత్పత్తిని పెంచి ఆరోగ్యకరంగా చర్మం ఉండేలా చేస్తాయి. ఫలితంగా చర్మం వృద్ధాప్యం బారిన పడకుండా ఎక్కువ కాలం ఉంటుంది. ఇక ఫ్లేవనాయిడ్స్ ఎక్కువగా ఉండే డార్క్ చాక్లెట్లు కూడా చర్మాన్ని సూర్య కాంతి హాని నుండి కాపాడడంలో ముందుంటాయి. నిదానంగా చర్మ వృద్ధాప్య ప్రక్రియ చర్మ వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదించేలా చేస్తాయి. ఇక అవిసె గింజలలోనూ, ఒమేగా త్రీ ఫ్యాటీ ఆసిడ్స్, ఆల్ఫా లినోలెనిక్ ఆమ్లంతో సమృద్ధిగా ఉంటాయి. ఇవి మన చర్మాన్ని కాపాడడానికి ఎంతగానో సహాయపడతాయి. వీటిని యూజ్ చేయడం వల్ల చర్మం తేమగా ఉంటుంది. ఇక దాని వల్ల కూడా యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. చర్మాన్ని కాపాడి వృద్ధాప్యం తగ్గించే ఆహారం ఇవి మన చర్మం మరమత్తు చేయడానికి ఎంతగానో సహాయపడతాయి. మన చర్మాన్ని సూర్యకాంతి హాని నుండి కాపాడుతాయి. ఇక పాలకూరలో బోలెడు పోషకాలు ఉంటాయి. ఈ పోషకాలు చర్మ ఆరోగ్యాన్ని కాపాడతాయి. వారానికి రెండు మూడుసార్లు పాలకూర తింటే చర్మం అందంగా మెరిసిపోతుంది.



## ఈ వేసవిలో కీరాదోస తినండి .. ఆరోగ్యంగా, అందంగా ఉండండి!

మార్చి నెల రానే వచ్చింది. ఇప్పటికే ఎండలు మండుతున్నాయి. ఈ ఎండాకాలంలో ఆహారం విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఎండాకాలంలో శరీరానికి చలువ చేసే ఆహారాన్ని తినడం ఎంతో మంచిది. ముఖ్యంగా సమ్మర్ సీజన్లో మనకు వాటర్ కంటెంట్ ఉన్న కూరగాయలను ఎక్కువగా తినడం వల్ల మంచి ఆరోగ్య ప్రయోజనాలు అటువంటి వాటిలో కీరా దోస ఒకటి. కీరా దోసతో బోలెడు లాభాలు వేసవి కాలంలో కీరా దోసకాయలు తీసుకోవడం వల్ల బోలెడు లాభాలు కలుగుతాయి. కీరా దోసలో 95% నీరు ఉంటుంది. ఇది వేసవిలో శరీరాన్ని చల్ల పరచడానికి డీ హైడ్రేషన్ సమస్య నుంచి కాపాడడానికి ఎంతగానో దోహదం చేస్తుంది. కీరా దోసలో ఎక్కువగా నీరు ఉండడం వల్ల ఇది మనకు ఎంతో ఆరోగ్య ప్రయోజనాలను చేకూరుస్తుంది. వేసవికాలంలో కీరాదోసను తీసుకోవడం వల్ల వడదెబ్బ బారిన పడకుండా కాపాడుకోవచ్చు. %ూశ్రీంశీ =ఖుం% శనీశ్వరుడి ప్రభంజనం... ఈ రాశు లకు అద్భుత ధనయోగం కీరాదోస ఇచ్చే ఆరోగ్యం అంతా ఇంతా కాదు తీవ్రమైన ఎండ పరిస్థితిలోనూ కీర దోస శరీరానికి చల్లదనాన్ని అందిస్తుంది. వేసవి కాలంలో కళ్ళు మండడం లేదా అలసిపోయినట్లుగా అనిపిస్తే కీరా దోసకాయ ముక్కను 10 నుంచి 15 నిమిషాల పాటు కళ్ళపై ఉంచడం వల్ల ఒత్తిడి నుంచి ఉపశమనం లభిస్తుంది. కీరా దోసను ప్రతినిత్యం తీసుకోవడం వల్ల జీర్ణక్రియ సాఫీగా సాగుతుంది. ఇది మలబద్ధకం సమస్యను నివారిస్తుంది. డయాబెటిస్, హైబీపీకి కీరా దోస బెస్ట్ కీరా దోస రసాన్ని వాడడం వల్ల చర్మం యవ్వనంగా, మృదువుగా ఉంటుంది. కీరా దోస రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను సమతుల్యం చేస్తుంది. ఇందులో ఉండే పొటాషియం, మెగ్నీషియం రక్తపోటును తగ్గించడానికి ఎంతగానో దోహదం చేస్తాయి. కీరా దోస కిడ్నీని శు భ్రపరచడంలోనూ, టాక్సిన్ లను బయటకు పంపించడంలోనూ బాగా ఉపయోగపడుతుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తుంది. మన కంటి ఆరోగ్యానికి దోహదం చేస్తుంది. పునరుత్పత్తికి సహాయపడుతుంది. బరువు తగ్గేందుకు కీరా దోస కీరా దోసను ప్రతినిత్యం తినడం వల్ల బరువు కూడా తగ్గుతారు. కీరా దోసకాయలో ఉండే విటమిన్ కే రక్తం గడ్డ కట్టడానికి సహాయపడుతుంది. కీరా దోసకాయను గుజ్జుగా గ్రైండ్ చేసి దాని రసాన్ని తీసి నిమ్మరసం, తేనే కలిపి తీసుకుంటే మూత్రం సాఫీగా వస్తుంది. ఇలా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను చేకూర్చే కీరదోసను ఈ సమర్ సీజన్లో అసలే మర్చిపోవద్దు.

## రోజూ గుప్పెడు ఇవి తింటే చాలు..
# మీ గుండెకు డోకా లేదు!



పిస్తా పప్పులు.. చూడటానికి చిన్నగా, ముట్టుకుంటే గట్టిగా ఉన్నా, వీటిలో బోలెడన్ని పోషకాలు దాగున్నాయి. ఇవి రుచిగా ఉండటమే కాదు, మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. శరీరానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలు, ప్రోటీన్లు, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు పిస్తాలో ఉన్నాయి రోజూ గుప్పెడు పిస్తాపప్పులు తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. అవేంటో ఇప్పుడు చూద్దాం.. పోషకాల గని: పిస్తా పప్పుల్లో మన శరీరానికి అవసరమైన అనేక పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. కండరాల నిర్మాణానికి, శరీర ఎదుగుదలకు ప్రోటీన్ చాలా అవసరం. పిస్తా పప్పుల్లో ప్రోటీన్ అధికంగా ఉంటుంది. జీర్ణక్రియను మెరుగుపరచడానికి, మలబద్ధకాన్ని నివారించడానికి ఫైబర్ సహాయపడుతుంది. ఈ పప్పులో ఇవి దండిగా ఉంటుంది. గుండె ఆరోగ్యాన్ని కాపాడే మోనోఅన్‌శాచురేటెడ్, పాలీఅన్‌శాచురేటెడ్ కొవ్వులు పిస్తాలో ఉంటాయి. విటమిన్ బి6, థయామిన్, విటమిన్ ఇ వంటి విటమిన్లు పిస్తాలో లభిస్తాయి. ఇవి శరీరంలోని వివిధ అవయవాల పనితీరును మెరుగుపరుస్తాయి. పొటాషియం, మెగ్నీషియం, ఫాస్పరస్, కాపర్ వంటి ఖనిజాలు పిస్తాలో ఉంటాయి. ఇవి ఎముకల ఆరోగ్యాన్ని, రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. శరీరంలోని ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే హానిని తగ్గించే యాంటీఆక్సిడెంట్లు పిస్తాలో పుష్కలంగా ఉంటాయి. గుండెకు మేలు: పిస్తా పప్పులు గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయి. వీటిలోని ఆరోగ్యకరమైన కొవ్వులు చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతాయి. తద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. పిస్తా పప్పుల్లో ఫైబర్ అధికంగా ఉండటం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు చాలా ఉపయోగకరం. పిస్తాలోని యాంటీఆక్సిడెంట్లు కూడా మధుమేహం వల్ల కలిగే సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి. బరువు తగ్గడానికి సహాయం: పిస్తా పప్పుల్లో ప్రోటీన్, ఫైబర్ అధికంగా ఉండటం వల్ల కడుపు నిండిన భావన కలిగి, ఎక్కువసేపు ఆకలి వేయకుండా చేస్తాయి. తద్వారా తక్కువ కేలరీలు తీసుకోవడానికి, బరువు తగ్గడానికి సహాయపడతాయి. పిస్తా పప్పుల్లో ల్యూటిన్, జియాక్సంతిన్ అనే యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి కంటిశుక్లం, వయసు సంబంధిత మచ్చల క్షీణత వంటి కంటి సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తాయి . పిస్తాలోని విటమిన్ ఇ, ఫోలేట్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు మెదడు పనితీరును మెరుగుపరచడానికి, జ్ఞాపకశక్తిని పెంచడానికి సహాయపడతాయి. "వృద్ధాప్యం త్వరగా రాకుండా ఈ ఆహారాలు తినండి!" చర్మ సౌందర్యం: పిస్తా పప్పుల్లోని విటమిన్ ఇ, యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని ఆరోగ్యంగా, కాంతివంతంగా ఉంచడానికి సహాయపడతాయి. ఇవి చర్మంపై ముడతలు, మచ్చలను తగ్గించి, యవ్వనంగా కనిపించేలా చేస్తాయి. పిస్తా పప్పుల్లోని యాంటీఆక్సిడెంట్లు క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించి, క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి. పిస్తా పప్పులు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అయితే, వీటిని మితంగా తీసుకోవడం మంచిది. ఎందుకంటే వీటిలో కేలరీలు కూడా ఎక్కువే ఉంటాయి. రోజుకు గుప్పెడు (సుమారు 30 గ్రాములు) పిస్తా పప్పులు తింటే సరిపోతుంది.

# మార్కెట్

## పసిడి రుణాలకు కళ్లెం.. నిబంధనలను కఠినతరం చేయనున్న రిజర్వుబ్యాంక్!

పసిడి రుణాలకు కళ్లెం వేయడానికి రిజర్వుబ్యాంక్ సిద్ధమవుతున్నది. ఇబ్బడిముబ్బడిగా తీసుకుంటున్న గోల్డ్ లోన్లకు చెక్ పెట్టడానికి త్వరలో కఠిన నిబంధనలను అమలులేకి తేవాలని చూస్తున్నది. ఇందుకు సంబంధించి బ్యాంకులు, నాన్-బ్యాంకింగ్ ఆర్థిక సేవల సంస్థలు జారీ చేస్తున్న గోల్డ్ లోన్లపై నిఘా పెట్టాలని సూచించింది. గోల్డ్ లోన్ తీసుకున్నవారు ఈ నిధులను దేనికి వినియోగిస్తున్నారు.. అసలు బంగారం వారిదేనన్న దానిపై పూర్తి వివరాలు సేకరించాలని బ్యాంకులకు సూచించింది. గడిచిన ఆరు నెలల్లో దేశవ్యాప్తంగా బంగారం తాకట్టుపై రుణాలు 50 శాతానికి పైగా పెరగడంపై ఆందోళన వ్యక్తం చేసిన సెంట్రల్ బ్యాంక్.. దీనిపై ప్రత్యేక దృష్టి సారించింది. ధరలు రికార్డు స్థాయికి చేరుకోవడం వల్లనే రుణాలు అత్యధికంగా తీసుకుంటున్నారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తీసుకున్న రుణాలు వారు దేనికి వినియోగిస్తున్నారన్న విషయంపై మానిటర్ చేయాలని సూచించింది. రుణాలు తీసుకున్నవారి కుటుంబ వివరాలు, పసిడి వారిదేనా లేకపోతే ఇతరవారు వీరిపై తీసుకుంటున్నారా అనేదానిపై సమాచారం సేకరించాలని పేర్కొంది. ఇటీవలకాలంలో తమవద్ద ఉన్న బంగారాన్ని వేరేవారి పేరుమీద తీసుకొని ఇతర పెట్టుబడులు పెడుతున్నారనే సమాచారం ఆధారంగా ఆర్బీఐ ఈ నిర్ణయం తీసుకున్నది. ఒకవేళ తీసుకున్న రుణాలు తిరిగి చెల్లించనియెడల ఈ బంగారాన్ని వేలం వేసే అవకాశం ఉంటుంది.

### ఆరు నెలల్లో 50 శాతం వృద్ధి

పసిడి తాకట్టుపై రుణాలు తీసుకునేవారి సంఖ్య గణనీయంగా పెరగడంతో సెంట్రల్ బ్యాంక్ ఆందోళన వ్యక్తంచేసింది. గతేడాది సెప్టెంబర్ నుంచి ఇప్పటి వరకు పసిడి రుణాలు 50 శాతం పెరిగాయి. పసిడి వినిమయంలో రెండో అతిపెద్ద దేశమైన భారత్‌లో గోల్డ్ లోన్లకు అత్యధిక మంది ఆకర్షితులవుతున్నారు. గతేడాది సెప్టెంబర్‌లో ఎన్‌బీఎఫ్‌సీల గోల్డ్ లోన్లపై పరిమితులు విధించిన విషయం తెలిసిందే. గడిచిన 12 నుంచి 16 నెలల మధ్యకాలంలో నాన్-బ్యాంకింగ్ సంస్థలు జారీ చేసిన గోల్డ్ లోన్లపై ఆర్బీఐ ఆడిటింగ్ నిర్వహించగా, దీంట్లో ఎన్నో అనుమానాలు తలెత్తాయని, తీసుకున్నవారిలో సగానికి పైగా మంది వేరే అవసరాలకు వినియోగించారనే అనుమానం వ్యక్తంచేసింది.

# కొలువుల కుంపటి.. ఉద్యోగుల ఉసురు తీసేలా అమెరికా అధ్యక్షుడి పోకడ

### అన్ని రంగాలకూ ట్రంప్ సుంకాల సెగ ఆందోళనలో ఉద్యోగుల భవిష్యత్తు



అమెరికా అధ్యక్షుడి పోకడ.. ఆయా దేశాల్లో పెద్ద ఎత్తునే ఉద్యోగుల ఉసురు తీసేలా ఉన్నది. ఆ జాబితాలో భారత్ కూడా కనిపిస్తుండటం ఆందోళన కలిగిస్తున్న అంశం. అవును.. ఇప్పటికే ద్రవ్యోల్బణం, తయారీసహా కీలక రంగాల్లో నిస్తేజం, జీడీపీ వృద్ధిరేటు మందగమనం, అధిక వడ్డీరేట్ల వంటి సమస్యలతో సతమతమవుతున్న దేశీయ వ్యాపార, పారిశ్రామిక రంగాన్ని ఇప్పుడు అగ్రరాజ్యాధినేత డొనాల్డ్ ట్రంప్ సుంకాల హెచ్చరికలు భయపెడుతున్నాయి. ఏప్రిల్ 2 నుంచి భారత్‌పై సుంకాలుంటాయంటున్న ట్రంప్ ప్రకటనలు నిజమైతే.. ఇండస్ట్రీ కుదేలవడం ఖాయమేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతుండటం గమనార్హం. ముఖ్యంగా భారతీయ తయారీ, ఎగుమతుల రంగాలకు గట్టి ఎదురుదెబ్బేనంటున్నారు. 'ఈ ఇంటికి ఆ ఇల్లు ఎంత దూరమో.. ఆ ఇంటికి ఈ ఇల్లూ అంతే దూరం' అంటున్నారు యూఎస్ బాస్ ట్రంప్. దీంతో ఆయా రంగాల్లో ఇప్పుడు అమెరికా వస్తూత్పత్తులపై భారత్ విధిస్తున్న సుంకాలకు తగ్గట్టుగా భారతీయ వస్తూత్పత్తులపై అమెరికా సుంకాలను వేయనున్నది. భారతీయ రత్నాలు, ఆభరణాల పరిశ్రమ విషయానికే వస్తే.. ట్రంప్ సుంకాల ప్రభావం దీనిపై భారీగానే ఉండే వీలున్నది. ప్రస్తుతం భారతీయ నగలకు అమెరికాలో మంచి డిమాండ్ ఉన్నది. దీంతో అక్కడికి మన ఎగుమతులు భారీగానే జరుగుతున్నాయి. అయితే సుంకాలు పెంచితే వీటి ధరలు అమాంతం పెరిగిపోతాయి. దాంతో వ్యాపారాలకు దెబ్బే. అమెరికా నుంచి భారత్‌కు వస్తున్న జ్యుయెల్లరీపై వాటి విలువలో కేంద్ర ప్రభుత్వం 20 శాతాన్ని సుంకాలుగా వసూలు చేస్తున్నది. కానీ భారత్ నుంచి అమెరికాకు చేరుతున్న నగలపై అక్కడ పడుతున్నది గరిష్ఠంగా 5.5-7 శాతమే. ఇక సానబెట్టిన వజ్రాలపై ఇక్కడ 5 శాతం సుంకం పడితే.. అమెరికాలో ఏమీ లేదు. ఈ లెక్కన ట్రంప్ హెచ్చరించినట్టుగా సుంకాలు పడితే జెమ్స్ అండ్ జ్యుయెల్లరీ ఇండస్ట్రీ కుదేలైనట్టే. దేశంలో 2 లక్షలకుపైగా జనాభా ఈ రంగం ద్వారా ఉపాధి పొందుతున్నది. వీరిలో మహిళలే ఎక్కువ. ఇప్పుడు టారిఫ్‌ల సెగ వీరందరికీ తగులుతున్నట్టే. ఇలాగే అనేక రంగాల పరిస్థితి నెలకొన్నది. ఐటీ రంగానికీ తిప్పలే.. భారతీయ ఐటీ రంగానికున్న ప్రధాన మార్కెట్లలో అమెరికా ఒకటి. అయితే తొలిసారి అగ్రరాజ్య అధ్యక్షుడైనప్పుడే దేశీయ ఐటీ రంగాన్ని ట్రంప్ తీవ్రంగా దెబ్బతీశారు. వీసా నిబంధనలు కఠినతరం, ప్రాజెక్టుల్ని దూరం చేయడం, అమెరికాలో అమెరికన్లతోనే పనిచేయించాలనడం వంటివి ఇండియన్ ఐటీ ఇండస్ట్రీకి ఇబ్బందుల్ని తెచ్చిపెట్టాయి. ఇక్కడి ఐటీ ఉద్యోగ నియామకాలనూ ప్రభావితం చేశాయి. అమెరికాలోనూ భారతీయులకు ఉద్యోగాలు తగ్గిపోయాయి. మళ్లీ ఇప్పుడు ట్రంప్ రావడంతో ఐటీ రంగంలోనూ ప్రకంపనలు మొదలవుతున్నాయి. ఇప్పటికే ఏఐ దెబ్బకు రిక్రూట్‌మెంట్లు మందగించిన విషయం తెలిసిందే. మొత్తానికి ట్రంప్.. ప్రధాని మోదీకి మధ్య సత్సంబంధాలే ఉన్నప్పటికీ.. దేశ ప్రయోజనాలే ముందు అంటున్నారు ట్రంప్. నిజానికి అమెరికా మోటర్‌సైకిళ్లు, విస్కీలపై 20 నుంచి 50 శాతం మేర సుంకాలను కేంద్రం తగ్గించింది. మరికొన్నింటిపైనా సమీక్ష జరుపుతున్నది. మరోవైపు వాణిజ్య మంత్రి గోయల్ అమెరికాలో చర్చల కోసం వెళ్లారు. ఇవన్నీ ఏ మేరకు ఫలిస్తాయో చూడాల్సిందే. ఇటీవలికాలంలో జాబ్‌మార్కెట్ అల్లకల్లోలంగానే తయారైంది. కృత్రిమ మేధస్సు (ఏఐ) దెబ్బకు ఉద్యోగావకాశాలు భారీగానే కోల్పోవాల్సి వస్తున్నది. దీనికితోడు దేశ, విదేశీ ప్రతికూల పరిస్థితులతో కంపెనీల ఆదాయాలు, లాభాలు తగ్గుముఖం పట్టాయి. ఫలితంగా కొత్త నియామకాలు అంతంతమాత్రంగానే తయారయ్యాయి. ఈ నేపథ్యంలో అమెరికా సుంకాలను పెంచితే.. ఆ ప్రభావం అక్కడి మార్కెట్‌లో మన వస్తువులకున్న డిమాండ్‌ను తప్పక ప్రభావితం చేయగలదు. ఇదే జరిగితే ఇక్కడి నుంచి అక్కడికి ఎగుమతులు పడిపోయి.. ఉత్పత్తి మందగిస్తుంది. దాంతో అంతిమంగా నష్టపోయేది ఉద్యోగులేనన్నది మార్కెట్ నిపుణుల విశ్లేషణ. నిజానికి కరోనా ప్రభావం నుంచి ఇప్పుడిప్పుడే మార్కెట్ కోలుకుంటున్నది. ఈ సమయంలో ట్రంప్ సుంకాల పిడుగు అంగట్లో గట్టిగానే అలజడులను సృష్టిస్తున్నదని చెప్పవచ్చు.

## బండి సంజయ్‌ని కలిసిన గుంపుల మాజీ సర్పంచ్

- గుంపుల కలిగి శ్రీరామ భద్ర ఆలయ చిత్రం అందజేత
- ఆలయ సందర్శనకు రావలసిందిగా విజ్ఞప్తి
- సానుకూలంగా స్పందించి ఆలయ అభివృద్ధికి హామీ ఇచ్చిన కేంద్రమంత్రి



**పెద్దపల్లి బ్యూరో,(ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం గుంపుల గ్రామ మాజీ సర్పంచ్ ఉప్పుల సంపత్ కుమార్ నిన్న పార్లమెంటు సభ్యుడు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ గారిని మర్యాదపూర్వకంగా ఆయన నివాసంలో కలవడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి గారిని శాలువాతో సత్కరించి, గుంపుల కలికి శ్రీరామ భద్ర ఆలయ చిత్రపటాన్ని బహుకరించారు. ఆలయ అభివృద్ధి గురించి కూలంకషంగా చర్చించిన మంత్రి గారిని సందర్శనకు రావాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ విషయం మీద సానుకూలంగా స్పందించిన బండి సంజయ్ గారు మే నెలలో తప్పకుండా దేవాలయ సందర్శనకు వస్తానని, ఆలయంలో ఇంకా జరగాల్సిన అభివృద్ధి పనుల కోసం తనవంతుగా కేంద్ర ప్రభుత్వ నిధుల నుండి సహాయం అందిస్తానని హామీ ఇచ్చారని మాజీ సర్పంచ్ సంపత్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా బిజెపి అధ్యక్షుడు కర్రే సంజీవరెడ్డి గారితో పాటు, గుంపుల మాజీ సర్పంచ్ ఉప్పుల సంపత్ కుమార్,పెండ్లి గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మానవ జాతి వెలుగు రేఖలు మహిళలే

- మహిళలను గౌరవించడమనేది ఇంటి నుండే మొదలు కావాలి..
- విశ్వ సమాజం వ్యవస్థాపకులు విశ్వ జంపాల



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 8(ది క్రైమ్ న్యూస్):** మానవ జాతి వెలుగు రేఖలు మహిళలేనని విశ్వ సమాజం వ్యవస్థాపకులు విశ్వ జంపాల అన్నారు. అంతర్జాతీయ శ్రామిక మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం నాడు విశ్వ సమాజం వ్యవస్థాపకులు ప్రముఖ న్యాయవాది విశ్వ జంపాల తన భార్య నిమ్మకంటి లతను తన చిన్న కుమారుడు సౌదన్ జంపాలతో కలసి తన గృహంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విశ్వ మాట్లాడుతూ ప్రతి ఇంట్లో ప్రతి మహిళ చేస్తున్న శ్రమను గుర్తించి ఆమెను గౌరవించడమనేది ఇంటి నుండే మొదలు కావాలని, అది సమాజం అంతటికీ వర్తింప చేస్తూ, విశ్వ వ్యాప్తం చేయాలన్నారు. ఇంటింటా మహిళా దినోత్సవాన్ని జరుపుకొని ఇంట్లో వున్న పిల్లలకు గృహం నుండే మహిళల పట్ల గౌరవ భావాన్ని ఏర్పరిచి బాధ్యతాయుత పౌర సమాజాన్ని నిర్మించడానికి కృషి చేయాలన్నారు. మహిళలు ఆకాశంలో సగం అవనిలో సగం అని విశ్వ అన్నారు. అన్నింట్లో సగం ఆయన మహిళలకు విద్య ఉద్యోగ ఉపాధి రాజకీయ రంగాలతో పాటు చట్టసభల్లో కూడా 50శాతం అవకాశాలు కల్పించినప్పుడే మహిళలకు సరైన న్యాయం జరుగుతుందన్నారు. మహిళలకు చట్టసభల్లో సగం వాటా కల్పించ కుండా పాలకులు భయపడుతూ కుట్రలు, కుతంత్రాలతో మహిళలను అణచివేస్తూ, మహిళల స్వేచ్ఛ స్వాతంత్రాలు, అభివృద్ధి, సాధికారిత అంటూ మహిళలను అన్ని విధాలుగా మోసం చేస్తూ మాయమాటలతో పాలన చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని అన్నారు.

## కాలువ మరమ్మత్తులు చేయించి నీటిని విడుదల చేయండి మహాప్రభో....

- ఇట్లు గుండారం బాధిత రైతులు



**బెజ్జంకి (ది క్రైమ్ న్యూస్):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం గుండారంలో గ్రామానికి ఇరువైపులా రెండు నీటి ప్రాజెక్టులు ఉన్నా నీరందక పంటపొలాలు ఎండిపోతున్నాయంటూ గ్రామానికి చెందిన బాదిత రైతులు ఆవేదన వ్యక్తంచేశారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.....గుండారంలో బావులు, బోర్లలో నీరు లేక పంట పొలాలు ఎండిపోతున్నాయని అన్నపూర్ణ రిజర్వాయర్, రంగనాయక సాగర్ ప్రాజెక్టులు ఊరికి చెరో పక్క ఉన్నా పంట పొలాలకు నీరందడంలేదని రైతులు ఆవేదన చెందారు. అన్నపూర్ణ రిజర్వాయర్ ద్వారా సిద్దిపేట నియోజకవర్గంలోని రైతులకు ఎమ్మెల్యే హరీష్ రావు నీరందిస్తుంటే ఎంఎల్ఏ కవ్వంపల్లి సత్యనారాయణ మీ పరిధిలోని రైతులకు న్యాయం చేయరా...? ఎన్నికల్లో ఓట్ల కోసం తిరగడం తప్పు రైతుల పంటలకు నీరు అందించాలని గుర్తుకు రావడం లేదా అంటూ ప్రశ్నించారు. రంగనాయక సాగర్ ప్రాజెక్టు నుండి ఎల్ఎస్ఎం 5కాలువ ద్వారా చౌడారంలో రైతుల పంటలకు నీరు చేరుతుండగా అక్కడి నుండి గుండారానికి రావడానికి ఉన్న అడ్డంకులు తొలగిస్తే చిన్న చిన్న చెక్ డ్యామ్ లోకి నీరు చేరి భూగర్భ జలాలు అడుగంటిపోకుండా పంటలు ఎండిపోకుండా ఉంటాయని ఈ విషయాన్ని అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా సాకులు చెబుతూ సమస్యను పట్టించు కోవడంలేదని నీళ్లు వస్తాయో రావో అన్న సంసిద్ధంలోఉన్నామంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. గుండారానికి ఒక పైప్ లైన్ మాత్రమే ఉందని ఇంకో పైప్ లైన్ ఏర్పాటు చేస్తే చెక్ డ్యామ్ లోకి నీళ్ళు ఎక్కవగా వస్తాయి కాబట్టి సంభందిత అధికారులతో మాట్లాడి కాలువకు పైప్ లైన్ మరమ్మత్తులు చేయించి పంటలకు నీరందే విధంగా న్యాయం చేయాలని లేదంటే బాదిత రైతులందరం నిరసనలు అందోళనలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతులు ఎల్కంటి శ్రీనివాస్ రెడ్డి, సూరం తిరుపతి, మరుపాక రమేష్,ఎలుక శ్రీశైలం, గాండ్ల బాలయ్య, గైనీ నర్సయ్య, వాసంపల్లి బాల్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థుల విజ్ఞానశాస్త్ర ప్రదర్శనలో పాల్గొన్న ఎమ్మెల్యే

- మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలోని వేద ఉన్నత పాఠశాలలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఏర్పాటు చేసిన విజ్ఞానశాస్త్ర ప్రదర్శనను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ...... శాస్త్ర, వైజ్ఞానిక ప్రదర్శనలతో శాస్త్రీయ నైపుణ్యాలను పెంచడంతో పాటు విద్యార్థుల్లో దాగి ఉన్న శాస్త్ర సాంకేతిక నైపుణ్యాలను వెలికితీసేందుకు సైన్స్ ఫెయిర్ లు దోహదపడతాయన్నారు. విద్యార్థుల్లో విజ్ఞానం, నూతన ఆలోచనలు రేకెత్తించేందుకు అన్ని విద్యాసంస్థల్లో విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉపాద్యాయులకు ఉందని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. పాఠశాల దశ నుండే సామాన్య, గణిత శాస్త్రాల్లో పట్టు సాధించేలా ఈ ప్రదర్శనలు విద్యార్థులకు ఎంతో దోహదం చేస్తాయని ముఖ్యంగా విజ్ఞాన సాంకేతిక అభివృద్ధిపై ప్రాజెక్టు మోడల్స్‌కు ప్రాధాన్యం కల్పించేలా అన్ని పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులను సిద్ధం చేయాలని ఆయన కోరారు. అన్ని పాఠశాలల్లో ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు తమ విద్యార్థులను వైజ్ఞానిక ప్రదర్శనలోని ఉప అంశాల వారీగా ప్రాజెక్టులను తయారు చేసేలా చూడాలని సూచించారు. చదువును నిర్లక్ష్యం చేయకుండా సాధించాలనుకునే లక్ష్యాలపై చిన్నప్పుడే బీజం వేసి ఆశయాలతో ముందుకు సాగుతూ, భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఎమ్మెల్యే ఆకాక్షించారు. రైతు కోసం సైన్స్ అండ్ టెక్నాలజీ' పేరుతో రూపొందించిన పలు ప్రాజెక్టులను ప్రదర్శించిన విద్యార్థులను ఎమ్మెల్యే కవ్వంపల్లి అభినందించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం



సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న మహిళ ఉపాధ్యాయు రాల్లను ఎమ్మెల్యే కవ్వంపల్లి శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో వేద పాఠశాల ప్రిన్సిపాల్ శ్యాంసుందర్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్ కాంగ్రెస్ నాయకులు ఒగ్గె దామోదర్, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, కొండ్ర సురేష్, ప్రేమ్ కుమార్, తాళ్లపల్లి నరేష్, నాగిశెట్టి నాగయ్య, వాల అంజిత్ రావు, ఇర్ఫాన్, చలిగంటి సంపత్, ఏగోళపు శ్రీనివాస్, సాయిరి దేవయ్య, తోట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలి

- డాక్టర్ కవ్వంపల్లి అనురాధ

**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం పచ్చునూర్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం గ్రామ మహిళలతో నిర్వహించిన సమావేశానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఆయన సతీమణి డాక్టర్ అనూరాధ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ..... మహిళలు, ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తూ అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా సమర్థవంతంగా తమ శక్తిని చాటు తున్నారని, రోదసిలో అంతరిక్ష పరిశోధనలు చేస్తున్న సునీతా విలియమ్స్ ఇందుకు నిదర్శనమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వర్తమాన సమాజంలో మహిళలు ఎన్నో అవకాశాలతో ఆర్థికంగా శక్తివంతులౌతూ స్వాలంబన సాధిస్తున్నారన్నారు. ఆడజన్మ ఎంతో అపురూపమైనదని, ఇల్లాలిగా ఆ జన్మకు పరిపూర్ణత చేకూరుస్తున్నారంటూ మగవాని బతుకులో సగపాలు తనదిగా జీవితాన్ని అంకితం చేస్తున్న త్యాగమూర్తి ఇల్లాలేనని ఓ సినిమా పాటను ప్రస్తావిస్తూ తన విషయంలో సహచరి డాక్టర్ అనూరాధ అందించిన తోడ్పాటు అనిర్వచనీయమైనని శ్లాఘించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యుదయానికి పాటుపడుతోందని, ప్రభుత్వ పథకాల ద్వారా మహిళలు లబ్ధిపొందాలని ఆయన కోరారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటిని ప్రభుత్వం నెరవేరుస్తూ అభివృద్ధి పనులను వేగవంతం చేసిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్ ల సహకారంతో నియోజకవర్గం పలు అభివృద్ధి పనులు చేపట్టినట్టు, భవిష్యత్తులో కూడా సదరు మంత్రుల సహకారంతో ముందుకు సాగుతానని వెల్లడించారు. ఇప్పటికే 90 శాతం వరకు రుణమాఫీ జరుగగా సాంకేతిక కారణాలతో పది శాతం మంది రైతులకు రుణమాఫీలో జాప్యం జరుగుతోందన్నారు. తనకు జన్మనిచ్చిన పచ్చునూరు గ్రామప్రజల రుణం తీర్చుకుంటానని, ఎమ్మెల్యేగా గెలవడంలోనూ కీలకపాత్ర పోషించిన ఊరి ప్రజలకు మరింత సేవ చేస్తానని, అందులో భాగంగానే తాజాగా కోటి 38 లక్షలతో వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నట్టు ఎమ్మెల్యే కవ్వంపల్లి వెల్లడించారు.సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ...... నియోజకవర్గ అభివృద్ధికై ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ నిరంతరం తపిస్తుంటారని, పని చేసే ఎమ్మెల్యే ఉండటం నియోజకవర్గ ప్రజల అదృష్టమని సేవా గుణం సత్యనారాయణలోనే కాకుండా వారి సతీమణిలో కూడా ఉండటం సుగుణమని కొనియాడారు. సుడా పరిధి గతంలో కంటే



మరింత విస్తరించగా సుడా ద్వారా ఎక్కువ గ్రామాలకు సేవలందించే అవకాశం కలిగిందన్నారు. సుడా పరిధిలోకి వచ్చే మానకొండూర్ నియోజకవర్గ గ్రామాల్లో అభివృద్ధి పనులకు తోడ్పాటునందిస్తామన్నారు. ఇప్పటికే పలు గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టామని, తాజా పచ్చునూరు గ్రామంలో కూడా హైమాస్ లైట్ల ఏర్పాటు చేసి అభివృద్ధి పనులు కూడా చేపడతామని హామీ ఇచ్చారు. డాక్టర్ కవ్వంపల్లి అనూరాధ మాట్లాడుతూ..... తమ శక్తి,యుక్తులతో అవకాశాలను అందిపుచ్చుకుంటూ మహాశక్తిగా ఎదుగుతున్న మహిళా శక్తిని అంచనా వేయడం కష్టమని మహిళలతోనే మానవాళి మనుగడ సాగిస్తోందన్నారు. తన కుమారుడిని విద్యావంతుడిగా తీర్చిదిద్దిన థామస్ అల్వా ఎడిసన్ తల్లి శక్తి అంచనాకు కొలమానం లేదని ఆమె కృషి వల్లే థామస్ ఆల్వా ఎడిసన్ విద్యుత్ బల్బును కనుగొని ప్రపంచానికే వెలుగునిచ్చారని కొనియాడారు. ప్రతి మనిషిలోనూ ఓ ప్రతిభ ఉంటుందని దాన్ని గుర్తించి సానబెడితే రాణిస్తామన్నారు. స్వయం ఉపాధి కోసం పచ్చునూరు గ్రామ మహిళలు బృందాలుగా ముందుకు వస్తే ఆసక్తిగల వృత్తుల్లో శిక్షణ ఇప్పిస్తానని స్వయం కృషితో ఆర్థికంగా ఎదగుతూ మరో పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి మహిళలు ఎదగాలని డాక్టర్ అనూరాధ ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముద్దసాని సులోచనా రెడ్డి, తహశీల్దార్ బండి రాజేశ్వరి, ఎంపీడీవో వి. వరలక్ష్మి, మాజీ ఎంపీటీసీ రొంటాల జమునారెడ్డి, మహిళా కాంగ్రెస్ మండలాధ్యక్షురాలు దూలం దేవేంద్ర, కాంగ్రెస్ నాయకులు, నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, కనుకం అశోక్, సీత నాగరాజు, నెలవేణి కుమార్, కనకం రాకేష్, దాసారపు స్వామి. ఎన్ రామస్వామి, సీత కనుకయ్య, ఎస్ మల్లయ్య,కొండ్ర సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ దినోత్సవ స్ఫూర్తితో మహిళా హక్కుల కోసం పోరాటాల్లోకి రావాలి..

- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 8(ది క్రైమ్ న్యూస్):** సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవ సభ పెరుమాండ్ల జగన్నాథం భవన్లో సిపిఎం పట్టణ కార్యదర్శి భానోత్ సీతారాం నాయక్ అధ్యక్షతన శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ మహిళా దినోత్సవం స్ఫూర్తితో మహిళలు పెద్ద ఎత్తున పోరాటంలోకి రావాలని పిలుపునిచ్చారు. స్త్రీ లేనిదే జననము లేదు. స్త్రీ లేనిదే గమనం లేదు. స్త్రీ లేనిదే సృష్టిలో జీవం లేదు. అసలే సృష్టి లేదు. అలాంటి స్త్రీ నేటికీ సమానత్వాన్ని అందుకోలేక పోతుంది అని అన్నారు. ఆమె పట్ల ఆధునిక యుగంలోను అడుగడుగున అవమానము వివక్ష కొనసాగుతున్నది. గృహిణి లేకుండా ఇల్లు నడవడం అసాధ్యం అయినప్పటికీ మహిళా తన ప్రాముఖ్యతను నిరూపించుకోవాల్సి వస్తుంది. చాలామంది మహిళలు ఇప్పటికీ పురుషుల నిర్ణయాలపైనే ఆధార పడవలసి ఉంది. 1910 నుండి అంటే 115 సంవత్సరాల నుండిమొదలైన అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా మహిళలు ప్రతి సంవత్సరం మార్చి 8న నిర్వహిస్తూ మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై జరుగుతున్న పోరాటాల్లో పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం సనాతన ధర్మం పేరా మళ్లీ మూడాచారాలను. మూఢ నమ్మకాలను. సతిసాగమనం. మనుధర్మ శాస్త్రం. వితంతు విధానం. బాల్య వ్యాహాల లాంటి శిరోగమన విధానాలను తీసుకురావాలని చూస్తుందని తీవ్రంగా విమర్శించారు. కేంద్రంలో బిజెపి



అధికారంలోకి వచ్చిన నాటి నుండి మహిళల మీద పెద్ద ఎత్తున దాడులు జరుగు తున్నాయని ముఖ్యంగా దళిత గిరిజన మహిళలపై డాక్టర్లు మేధావులు రచయితలపై అత్యాచారాలు దాడులు దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయని వీటిని అరికట్టంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా విఫలం అయ్యాయని విమర్శించారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర్ణపు సోమయ్య జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి వన్ టౌన్ కార్యదర్శి రావుల రాజు పట్టణ కమిటీ సభ్యులు చాగంటి భాగ్యమ్మ కుమ్మరి కుంట్ల నాగన్న బానోతు వెంకన్న బేతమల్ల విజయ పంజాల ఉపేంద్ర యమ గాని వెంకన్న సభ అధిక సంఖ్యలో 300 మంది మహిళలు పాల్గొన్నారు.

## మహిళా పోలీసుల సేవలు అభినందనీయం : సిఐ స్వామి

**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండిలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ వివేక్ అద్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ స్వామి మహిళా పోలీసులు శ్రీవాణి, అనూష, మమత శర్వాణి , శ్వేత లను శాలువాలతో ఘనంగా సన్మానించి విది నిర్వాహణలో మగవారితో సమానంగా పాల్గొంటున్న మహిళా పోలీసుల సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## సిసి రోడ్డు పనులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి భూమి పూజ



**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం పచ్చునూరులో నూతనంగా కోటి 38లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు పనులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆయన సతీమణి డాక్టర్ అనురాధ,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తో కలిసి శనివారం శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులతోపాటు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డికి గ్రామస్తులు డప్పు చప్పుళ్లతో, మహిళలు బతుకమ్మలతో ఘన స్వాగతం పలికి హారతులిచ్చారు. తొలుత యాదవ్ నగర్ లో నిర్మించిన సీసీ రోడ్డు పనులకు శిలాఫలాకాన్ని ఆవిష్కరించి అనంతరం ఎస్సీ కాలనీ, బీసీ కాలనీల్లో నిర్మించతలపెట్టిన సీసీ రోడ్డు పనులకు, సెంట్రల్ లైటింగ్ పనులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి భూమిపూజ చేశారు.కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రొంటాల జమునా లక్ష్మారెడ్డి, మహిళా కాంగ్రెస్ మండలాధ్యక్షురాలు దూలం దేవేంద్ర మహిళా సంఘ కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఆ విషయంలో ఆలియాభట్ చాలా బెటర్

సినిమా ఎలా ఉన్నా.. సక్సెస్ అని చెప్పుకునే రోజులు లేవిప్పుడు. సినిమా ఫలితాన్ని నటీనటులు ఓపెన్‌గానే చెప్పేస్తున్నారు. రిలీజ్ అయిన వెంటనే వాళ్లకి రిజల్ట్ తెలిసినా బిజినెస్ పరంగా ఏవో లావాదేవీలు ఉంటాయి కాబట్టి అప్పటికైతే సైలెంట్‌గా ఉంటున్నారు. కానీ తర్వాత తర్వాత మాత్రం ఓపెన్ అయిపోతున్నారు... జిగ్రాలో ఆలియా అద్భుతంగా నటించారు. తను ఆల్ఫా లేడీ అంటూ ఈ మధ్య ఆలియా భట్‌ని తెగ పొగిడేశారు సమంత. నటన పరంగా సమంత మాత్రమే కాదు.. చాలా మంది కాంప్లిమెంట్లు ఇచ్చేశారు ఆలియాకు. కానీ, సినిమా రిజల్ట్ అనుకున్నట్టే వచ్చిందా అంటే నో.. దీని గురించి రీసెంట్‌గా మాట్లాడారు ఆలియా. జిగ్రా తన డ్రీమ్ ప్రాజెక్ట్ అని చెప్పారు ఆలియా. దర్శకుడు వాసన్ బాలా ఎంతో కష్టపడి తీసినా, ఫలితం వేరేగా వచ్చింది.. అలాగని నిరాశపడిపోయి కూర్చోలేం కదా.. అన్నది ఆలియా చెబుతున్న మాట. అంతే కాదు.. తనకు నటనంటే ఇష్టమని, సినిమా అంటే ప్రాణమని.. అందుకే జయాపజయాలకు అతీతంగా సినిమాలు నిర్మిస్తున్నాననీ అంటున్నారు ఆల్ఫా లేడీ. ప్రస్తుతం ఆల్ఫాలో నటిస్తున్నారు ఆలియా. జయాపజయాలు ఆమెను ఏమాత్రం ప్రభావితం చేయవట. హిట్ వచ్చిందని ఖుషీ అవ్వడం, ఫ్లాప్ వచ్చిందని కుంగిపోవడం తనకు తెలియదంటారు ఈ లేడీ. ఓటమి ఎదురైనప్పుడు బాధ కచ్చితంగా ఉంటుందని, అయితే దాన్నుంచి చాలా త్వరగా బయటపడతాననీ, ఎవరైనా సరే దీన్ని ప్రాక్టీస్ చేయాలని సలహా ఇస్తున్నారు మిసెస్ రణ్‌బీర్ కపూర్ గతంతో పోలిస్తే ఇప్పుడు కాస్త స్పీడు తగ్గించారు ఆలియా. వేగంగా వెళ్లి ఫ్లాప్‌లు తెచ్చుకోవడం కన్నా, ఆచి తూచి అడుగులు వేసి మంచి సినిమాలు చేయాలని ఇలా ప్లాన్ చేసుకున్నారా? అనే టాక్ బాలీవుడ్‌లో బాగానే వినిపిస్తోంది.




## మీ అంచనాలను అందుకోలేనుకుంటే నా సినిమా చూడొద్దు : నాని

నా 16ఏళ్ల సినీ కెరీర్‌లో 'దయ చేసి ఈ సినిమా చూడండి' అని నేనెప్పుడూ అడిగింది లేదు. కానీ, ఈ చిత్ర విషయంలో ఆ మాట అడుగుతున్నా. ఎందుకంటే ఇలాంటి మంచి సినిమాని ప్రేక్షకులెవరూ మిస్సవ్వకూడదని నా కోరిక. ఇది మీ అంచనాలను అందుకోలేదు అనిపిస్తే రెండు నెలల్లో విడుద కానున్న నా 'హిట్ 3'ని ఎవరూ చూడొద్దు అని నాని అన్నారు. ఆయన సమర్పణలో ప్రియదర్శి ప్రధాన పాత్ర నటించిన చిత్రం 'కోర్ట్: స్టేట్ వర్సెస్ ఎ నోబడీ'. రామ్ జగదీశ్ తెరకెక్కించారు. ప్రశాంతి తిపిర్నేని నిర్మాత. హర్ష్ రోషన్, శ్రీదేవి జంటగా నటించారు. ఈ నెల 14న థియేటర్లలో విడుదల కానుంది. శుక్రవారం రాత్రి హైదరాబాద్‌లో జరిగిన ప్రీరిలీజ్ వేడుకలో ఈ చిత్ర ట్రైలర్‌ను నాని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో దర్శకులు మోహనకృష్ణ ఇంద్రగంటి, నాగ్ అశ్విన్, ప్రశాంత్ వర్మ, శ్రీకాంత్ ఓదెల, శైలేశ్ కొలను, శౌర్యువ్ తదితరులు పాల్గొన్నారు. నాని మాట్లాడుతూ.. ఈ రోజుల్లో సినిమాల్లోకి దూరిపోయి.. అందులోని పాత్రలకు ఎమోషన్‌తో కనెక్ట్ అయిపోయి.. వాటితోపాటు నవ్వి, ఏడ్చి.. ఆ చిత్ర ప్రపంచం లోకి తీసుకెళ్లే కథలు బాగా తగ్గిపోయాయి. కానీ, అలాంటి అనుభూతిని 'కోర్ట్'తో నేను పొందగలిగా. ఇప్పుడా అనుభూతిని ప్రేక్షకులని పొందాలన్నది నా తాపత్రయం. ఎందుకంటే ఇలాంటి మంచి సినిమాని తెలుగు ప్రేక్షకులెవరూ మిస్సవ్వకూడదని నా కోరిక. అందుకే ఇంతగా బతిమలాడుతున్నా. సినిమా చూశాక ప్రతి ఒక్కరూ మంచి సినిమా చూశామనే గర్వంతో బయటకు వస్తారు. ఇది మీ అంచనాల్ని అందుకోలేదు అనిపిస్తే మరో రెండు నెలల్లో విడుదల కానున్న 'హిట్ 3'ని ఎవరూ చూడొద్దు. ఇంతకంటే బలంగా నేనేమీ చెప్పలేను. ఎందుకంటే దీనికన్నా 10రెట్లు ఎక్కువగా 'హిట్ 3'పై ఖర్చు పెట్టా. ఈ నెల 14 వరకే 'ఈ సినిమా చూడమని అందరికీ చెప్తా. ఆ తర్వాత నుంచి మీరే ఆ మాట ప్రతి ఒక్కరికీ చెప్తారు" అన్నారు.

## ఫుల్‌టైమ్ టాలీవుడ్‌కి కేటాయిస్తున్న జాన్వీకపూర్

రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవా ఫ్యాన్స్ తలచుకుంటే ట్రెండింగ్‌కి కొదవా అన్నట్టుంది పరిస్థితి. నిన్నటి నుంచి ఏక్‌థమ్ ట్రెండ్ అవుతూనే ఉన్నారు జాన్వీ కపూర్. ఇంతగా ట్రెండ్ కావడానికి బర్త్ డే సెలబ్రేషన్స్ మాత్రమే రీజనా.. అంటే.. అదేంటి గురూ అలా అంటున్నారు.. నెక్స్ట్ టాలీవుడ్‌ని ఏలేది ఆ అమ్మాయే అని అంటున్నారు ఫ్యాన్స్. చుట్టమల్లే చుట్టేసింది మన జాన్వీ కపూర్. మొన్న మొన్నటిదాకా బాలీవుడ్‌కే పరిమితమైనా.. ఏనాడూ ఆమెని పొరుగమ్మాయిలా చూడలేదు మనవాళ్లు. తెలుగు సినిమాలు చేసేయ్ అమ్మా అని బుజ్జగిస్తూనే ఉన్నారు. ఆ మాటలు విన్న శ్రీదేవి తనయ దేవరతో ఎంట్రీ ఇస్తే సినిమా బ్లాక్‌బస్టర్ టాక్ తెచ్చుకుంది. దేవరలో జాన్వీని చూసి మా తంగం అనుకున్నారంతా. దేవర సెకండ్ పార్టు కోసం ఆల్రెడీ 2026లో కాల్షీట్ కేటాయించేశారు ఈ బ్యూటీ. ఇప్పుడు మాత్రం రామ్‌చరణ్ సినిమా షూటింగ్‌తో యమా బిజీగా ఉన్నారు. ఈ సినిమా నుంచి వచ్చిన జాన్వీ లుక్ అదిరిందంటున్నారు అభిమానులు. ఆర్సీ 16 షూట్ కంప్లీట్ కాగానే అల్లు అర్జున్ – అట్లీ సినిమా యూనిట్‌తో జాయిన్ అవుతారట శ్రీదేవి తనయ. ఐకాన్ స్టార్ పక్కన అద్భుతమైన రోల్ కుదిరిందంటూ హ్యాపీగా ఉన్నారట జాన్వీ. డ్యాన్సుల్లో బన్నీని ఈక్వెల్ చేయడానికి ఇప్పటి నుంచే కాసింత స్పెషల్‌గా శ్రద్ధ పెడుతున్నారట. తెలుగులో ఒకటికి మూడు సినిమాలు చేతిలో ఉన్నాయి జాన్వీకి. ముగ్గురు లీడింగ్ హీరోల మూవీస్‌లో చేస్తున్నారు. సో, అడపాదడపా బాలీవుడ్ మూవీస్ చేసినా, ఫుల్ టైమ్ తెలుగుకే అలాట్ చేసేయాలని ఫిక్స్ అయిపోయినట్టున్నారు సిల్వర్‌స్క్రీన్ తంగం.





## పరిస్థితుల ప్రభావం అలా తప్పదు

### విడాకులపై స్పందించిన నిహారిక

మెగా బ్రదర్ నాగబాబు ముద్దుల కూతురు నిహారిక గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. ఈ అమ్మడు యాంకర్‌గా ఇండస్ట్రీకి వచ్చి ఆ తర్వాత హీరోయిన్‌గా పలు సినిమాలు చేసింది.అయితే నిహారికకి ఒక్క సినిమా కూడా మంచి హిట్ అందించలేకపోయింది. ఇక నటిగా మంచి గుర్తింపు రావడం లేదని భావించిన నిహారిక నిర్మాతగా సినిమాలు చేయడం ప్రారంభించింది. ఈ మధ్య కమిటీ కుర్రాళ్లు అనే సినిమా చేయగా, ఈ మూవీ సూపర్ హిట్ అయింది. దీంతో ఒకవైపు సినిమాలు చేస్తూనే మరోవైపు నిర్మాతగా మరి సినిమాలను కూడా నిర్మించాలని నిహారిక భావిస్తుంది. అయితే నిహారిక సినీ బ్యాక్‌గ్రౌండ్ లేని వ్యక్తి అయిన జొన్నలగడ్డ వెంకట చైతన్య అనే కుర్రాడిని వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. వీరి పెళ్లి డెస్టినేషన్ వెడ్డింగ్ పద్ధతిలో చాలా అట్టహాసంగా జరిగింది. అయితే వీరి వైవాహిక జీవితం రెండేళ్లకే ముగిసిపోయిందని చెప్పాలి. పెళ్లైన రెండు సంవత్సరాలకి విడాకులు తీసుకుని ఎవరి దారులు వారు చూసుకున్నారు. విడాకుల ప్రకటన తర్వాత వీరి విడాకులకి కారణం ఏమై ఉంటుందా అని పలువురు పలు రకాల చర్చలు జరిపారు. అయితే విడాకులు తీసుకున్న అనంతరం నిహారిక తిరిగి సినిమా ఇండస్ట్రీలో బిజీగా గడుపుతుంది. హీరోయిన్‌గా మంచి హిట్ కొట్టాలనే కసితో ఉంది. తాజాగా నిహారిక తన విడాకులపై ఆసక్తికర కామెంట్స్ చేసింది. సెలబ్రిటీ హోదాతో సంబంధం లేకుండా, విడాకులు ఏ అమ్మాయికైన బాధాకరమైన అనుభవం అంటూ నిహారిక స్పష్టం చేసింది. పెళ్లి బంధంలోకి అడుగుపెట్టేటప్పుడు ఎవరు కూడా విడాకుల గురించి ఆలోచించరు. కొన్ని సార్లు కొన్ని పరిమాణాలు వేరుగా ఉండడం, పరిస్థితులు అదుపు తప్పడం వలన కష్టమైన నిర్ణయాలు తీసుకోవల్సి ఉంటుంది. జీవితంలో సవాళ్ల నుంచి చాలా నేర్చుకునేందుకు ఆస్కారం ఉందని నిహారిక పేర్కొంది. గతంలో చాలా సందర్భాల్లో విడాకుల గురించి స్పందించడానికి ఇష్టపడని నిహారిక ఇప్పుడు మాత్రం భిన్నంగా కామెంట్స్ చేసింది. ఇక నిహారిక వయస్సు 31 ఏళ్లు అని తెలుస్తుండగా, ఆమె త్వరలో రెండో పెళ్లి చేసుకునే అవకాశం ఉంది.


## జటాధరలో సోనాక్షి సిన్హా

తెలుగు సినిమాల్లో నటించేందుకు బాలీవుడ్ తారలు ఆసక్తి చూపిస్తున్నారు. ప్రియాంకా చోప్రా, అలియాభట్, దీపికా పదుకొణె, జాన్వీకపూర్, అనన్యపాండే వంటి భామలు ఇప్పటికే తెలుగు సినిమాల్లో నటించి అలరించారు. ఇప్పుడు వీరి జాబితాలో సోనాక్షి సిన్హా చేరారు. డిఫరెంట్ కాన్సెప్ట్‌లతో బీటౌన్‌లో హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు సోనాక్షి. ఇటీవల 'హీరామండి'తో అల రించిన ఆమె టాలీవుడ్ ఎంట్రీకి సిద్ధమయ్యారు. సుధీర్‌బాబు హీరోగా నటిస్తోన్న 'జటాధర'తో ఆమె తెలుగులోకి అడుగుపెడుతున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్రబృందం శనివారం పోస్టర్ విడుదల చేసింది. ప్రస్తుతం ఇది ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది. పాన్ ఇండియా సినిమాగా ఈ చిత్రం తెరకెక్కుతోంది. వెంకట్ కల్యాణ్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రేరణ అరోరా సమర్పణలో సుధీర్‌బాబు ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మితమవుతోంది. 'శాస్త్రీయ, పౌరాణిక అంశాల మేళవిం పుతో ఈ కథను రాశారు. ఈ రెండు జానర్స్‌కు చెందిన ప్రపంచాల్ని వెండితెరపై చూస్తున్నప్పుడు ప్రేక్షకులు ఓ సరికొత్త అనుభూతి పొందుతారని సుధీర్‌బాబు తెలిపారు.



## సినిమాలకు రాకపోయి ఉంటే.. రాజకీయాల్లోకి వచ్చేవాడిని : కిరణ్ అబ్బవరం

తాను నటుడిని కాకపోయి ఉంటే పాలిటిక్స్‌లోకి వెళ్లేవాడినని తెలిపాడు యువ నటుడు కిరణ్ అబ్బవరం. 'క' సినిమాతో సూపర్ హిట్ అందుకున్న కిరణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'దిల్ రుబా'. ఈ సినిమాకి విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తుండగా.. రవి, జోజో, జోస్, రాకేష్ రెడ్డి నిర్మిస్తున్నారు. రుక్సర్ థిల్లాన్ కథానాయికగా నటిస్తుండగా.. మార్చి 14న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ప్రమోషన్స్‌కి సంబంధించి వరుస ఇంటర్వ్యూలలో పాల్గొంటున్నాడు కిరణ్. అయితే ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా తన జీవితంలోని ఆసక్తికర విషయాలను కూడా కిరణ్ తాజాగా పంచుకున్నాడు. సినిమాలకు రాకముందు జీవితంలో ఏదోకటి పెద్దగా సాధించాలనే కోరిక ఎప్పుడు ఉండేది. అందులో భాగంగానే హీరో అవ్వాలి అనుకున్నాను. అయితే నాకు రాజకీయాలు అంటే చాలా ఇష్టం. రాయాలసీమకి చెందిన వ్యక్తిగా రాజకీయాలను చిన్ననాటి నుంచి దగ్గరిగా చూశాను. ఒకవేళ నేను సినిమా హీరో కాకపోయి ఉంటే ఖచ్చితంగా రాజకీయాల్లోకి వెళ్లేవాడిని. మంచి చెడుని పక్కనపెట్టి ప్రజలతో కలవడం నాకు ఇష్టం. దాని వల్లనే నాకు రాజకీయాలపై ఆసక్తి పెరిగింది. అలాగే భవిష్యత్తులో నేను వ్యాపార రంగంలో కూడా అడుగు పెట్టాలని ప్లాన్ చేస్తున్నాను. ప్రత్యేకంగా, రాయలసీమ స్టైల్‌లోని ఆహారాన్ని అందరికీ అందించాలని కోరుకుంటున్నా. దానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు ఇప్పుడు చేస్తున్నాను, త్వరలోనే దాన్ని ప్రకటించనున్నాను అని కిరణ్ అబ్బవరం తెలిపారు.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com